PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 291 | విజయవాడ, బుధవారం 24 మే 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 24 May 2023 | Rs

‘వ్యర్థాలే’ వారికి ‘ఉపాధి’

- జాబ్‌కార్డులకు నోచుకోని యానాదులు

• లోపలి పేజీలో.. •

లెక్చరర్ల బదిలీలకు పచ్చజెండా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంటర్మీడియట్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లకు బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాశ్ మంగళవారం నాడు జిఓ నెంబరు 82తో ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీల ప్రక్రియను పూర్తిస్థాయిలో వెబ్ కౌన్సిలింగ్ ద్వారా చేపట్టనున్నారు. బదిలీలకు సంబంధించిన పూర్తి నిబంధనావళి, మార్గదర్శకాలతో ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ వచ్చే జూన్ 2 - 15వ తేదీ మధ్య షెడ్యూలు విడుదల చేస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2023 మే 31 నాటికి కేడర్‌తో సంబంధం లేకుండా ఒకే చోట ఐదేళ్ల పాటు సర్వీసు కలిగియున్నవారు బదిలీ కోరుకునేందుకు అర్హులని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల్లో పోస్టింగ్ కోరుకునేవారి వయస్సు 50 ఏళ్లకు లోబడి ఉండాలని పేర్కొన్నారు. క్షుణ్ణంగా పరిశీలన చేసిన అనంతరం సంబంధిత అధికృత అధికారులు బదిలీల ప్రక్రియను పూర్తి చేసి నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఇషితా కిశోర్ ఆలిండియా 1వ ర్యాంకు

గరిమా లోహియా ఆలిండియా 2వ ర్యాంకు

ఉమా హారతి ఆలిండియా 3వ ర్యాంకు

అమ్మాయిలే టాప్

సివిల్స్ తొలి అయిదు ర్యాంకుల్లో ఒక్కరే అబ్బాయి

యుపికి చెందిన ఇషితా కిశోర్‌కి మొదటి ర్యాంకు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

యుపిఎస్‌సి నిర్వహించిన సివిల్స్-2022 పరీక్షల తుది ఫలితాల్లో అమ్మాయిలే టాప్‌లో నిలిచారు. మొదటి అయిదు ర్యాంకుల్లో నాలుగు ర్యాంకులు అమ్మాయిలే సాధించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇషితా కిశోర్ ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంకుతో అగ్రస్థానంలో నిలిచింది. గరిమ లోహియా (బీహార్), ఉమా హారతి నూకల (తెలంగాణ), స్మృతి మిశ్రా (యుపి) వరుసగా రెండు, మూడు, నాల్గవ ర్యాంకుల్లో నిలిచారు. మొదటి అయిదు ర్యాంకుల్లో ఒకే ఒక అబ్బాయి ఉన్నాడు. అస్సాంకు చెందిన వైద్యుడు మయూర్ హజారికా అయిదవ ర్యాంకు దక్కించుకున్నాడు.. మొదటి 25 ర్యాంకుల్లో 14 మంది అమ్మాయిలు ఉన్నారు. వీరి విద్యార్హతలు, చదివిన విద్యా సంస్థలను పరిశీలిస్తే మిగతా 7లో

కార్పొరేట్ కెరీర్‌ను వదులుకున్న ఇషితా కిషోర్

సివిల్ పరీక్షల ఫలితాల్లో టాప్ ర్యాంక్‌తో మెరిసిన ఇషితా కిషోర్ ఈ పరీక్షలకు సన్నద్ధమవ్వడం కోసం కార్పొరేట్ కెరీర్‌నే వదులుకున్నారు. ఈ పరీక్ష రాయడం ఆమెకు ఇది మూడోసారి. మొదటి, రెండు సార్లు విఫలం చెందినా మూడో ప్రయత్నంలో అగ్రస్థానంలో నిలిచి సత్తా చాటారు. ‘మొదటి ర్యాంక్ సాధించడం చాలా సంతోషంగా ఉంది. నా కల నిజమయింది’ అని ఫలితాల అనంతరం ఇషితా కిషోర్ తెలిపారు. ఐఎఎస్‌ను ఎంచుకుంటానని, ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రస్తుతం 26 ఏళ్ల ఇషితా తండ్రి ఎయిర్ ఫోర్స్‌లో అధికారిగా పనిచేస్తున్నారు. తల్లి ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలు. సోదరుడు లాయర్. ఇషితా విద్యాభ్యాసం అంతా న్యూఢిల్లీలోనే గడించింది. ఎయిర్ ఫోర్స్ బాల భారతి స్కూల్‌లో 10వ తరగతి వరకూ చదువుకున్న ఇషితా, కామర్స్‌లో ఇంటర్ పూర్తి చేశారు. ఢిల్లీలోని ఎస్ఆర్‌సిసిలో 2017లో ఎకనామిక్స్‌లో ఆమె డిగ్రీ పూర్తి చేశారు.

‘సివిల్స్’లో తెలుగు సత్తా

- తెలంగాణకు చెందిన ఉమాహారతికి 3వ ర్యాంక్
- తిరుపతికి చెందిన పవన్ దత్తాకు 22వ ర్యాంక్

• లోపలి పేజీలో.. •

నేడు 6 జిల్లాల్లో

పిడుగులతో కూడిన వర్షాలు

- విపత్తుల నిర్వహణ సంస్థ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 24న అనకాపల్లి, వైఎస్ఆర్, సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఆ సంస్థ ఎమ్‌డి బిఆర్ అంబేద్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. దక్షిణ తమిళనాడు నుంచి మరట్వాడా, కర్ణాటక మీదుగా ద్రోణి విస్తరించి ఉందని, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, పిడుగులు పడనున్నట్లు పేర్కొన్నారు. బుధవారం 9 మండలాల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశముందని తెలిపారు. మంగళగిరి, తాడేపల్లి, తాడికొండ, తుళ్లూరు మండలాల్లో 43.4 డిగ్రీలు, అమరావతిలో 43.5, జామిలో 42.7లో కొత్తవలసలో 41.9, వీరపునాయునిపల్లిలో 41.1, ఎర్రగుంట్లలో 41.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపారు.

98.5 శాతం హామీల అమలు

- అవినాష్‌రెడ్డికి గడువిస్తే తప్పేంటి?
- సజ్జల రామకృష్ణారెడ్డి

• లోపలి పేజీలో.. •

దోపిడీదారులపై పోరాడాలి

- వ్యవసాయ రంగంపై సుందరయ్యకు లోతైన అవగాహన
- పుచ్చలపల్లి సుందరయ్య స్మారకోపన్యాసంలో ప్రకాష్ కరత్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

గ్రామాల్లో దోపిడీదారులకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడిక్కడ హరికిషన్ సింగ్ సుర్జీత్ (హెచ్‌కెఎస్) భవన్‌లో పి.సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్మారకోపన్యాస కార్యక్రమం ట్రస్ట్ డైరెక్టర్ బోర్డు సభ్యులు, ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ దావలే అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ సమస్యలకు పి. సుందరయ్య రచనలు, దాని సమకాలీన ఔచిత్యంపై సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బడా భూ యజమానులతోపాటు ధనిక దోపిడీదారులకు వ్యతిరేకంగా చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మికవర్గం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంత కార్మికులతో కూడిన సంఘాన్ని ఏర్పాటు చేసి ఉపాధి, వేతనాలు, జీవనోపాధి, లింగ వివక్ష, కుల వివక్ష తదితర గ్రామీణ రంగం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. సుందరయ్యకు దేశ వ్యవసాయ సంబంధాలపై లోతైన అవగాహన ఉంది. 1964లో పార్టీ కార్యక్రమంలో వ్యవసాయ భాగం రూపొందించబడిందని, 1967లో కేంద్ర కమిటీ రైతు రంగంలో విధులను ఆమోదించిందని అన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని రెండు తీరప్రాంత గ్రామాల రైతుల స్థితిగతులను అధ్యయనం చేసే కరపత్రాన్ని సిద్ధం చేశారని అన్నారు. మార్క్సిస్టు దృక్పథంతో వ్యవసాయ సంబంధాలపై ఆయనకు లోతైన అవగాహన ఉందని అన్నారు. వ్యవసాయ రంగంలో చాలా ముఖ్యమైన నీటిపారుదల ప్రాజెక్టులపై ఆయన అనేక నివేదికలు అందించారని తెలిపారు. ప్రతి ప్రాంత భౌగోళిక లక్షణాలను అర్థం చేసుకోవడానికి సుందరయ్య అనేక మ్యాప్‌లను కూడా సేకరించారని అన్నారు.

ఢిల్లీలో జరిగిన సుందరయ్య స్మారక సభలో ప్రసంగిస్తున్న ప్రకాశ్ కరత్, వేదికపై అశోక్ దావలే, హన్నన్‌మొల్ల తదితరులు

నయా ఉదారవాద సంస్కరణలు, గుత్తాధిపత్యం ఫలితంగా సుందరయ్య కాలం నుండి గ్రామీణ పరిస్థితులు, వ్యవసాయ సంబంధాలు పెద్ద మార్పుకు గురయ్యాయని అన్నారు. ప్రస్తుతం పెద్ద రైతులకు, భూ యజమానులకు భూమిపై వచ్చే ఆదాయం ఒక్కటే కాదని, అనేక ఇతర ఆదాయ వనరులు ఉన్నాయని అన్నారు. చిన్న రైతులు, రైతు కూలీల్లో మార్పు వచ్చిందని, వ్యవసాయ కూలీల్లో అధిక శాతం వలస కార్మికులుగా మారారని పేర్కొన్నారు. నగరాల నిర్మాణ రంగంలో వారు విస్తృతంగా ఉపాధి పొందుతున్నారని, కానీ వారు గ్రామీణ బంధాలను పూర్తిగా వదులుకోలేదని అన్నారు. మారిన ఈ పరిస్థితులకు అనుగుణంగా గ్రామాల్లో ధనిక వర్గానికి వ్యతిరేకంగా కొత్త ఉద్యమాలు చేపట్టాలని కరత్ అన్నారు. ఎఐకెఎస్ అధ్యక్షుడు అశోక్ దావలే మాట్లాడుతూ ప్రస్తుత రైతు ఉద్యమానికి పి.సుందరయ్య దిక్సూచి అని అన్నారు. భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో సుందరయ్య కీలక పాత్ర పోషించారని అన్నారు. పశ్చిమ బెంగాల్లో తెభాగ, కేరళలో పున్నప్రావాయలార్, నార్త్ మలబార్ ఉద్యమం, మహారాష్ట్రలో వర్లీ ఆదివాసీ పోరాటం, త్రిపుర గణ ముక్తి పరిషత్ పోరాటం, అస్సాంలో సుర్మా వ్యాలీ ఉద్యమం జరిగాయన్నారు. ఈ పోరాటాలకు క్లైమాక్స్‌గా తెలంగాణ సాయుధ పోరాటం నిలిచిందన్నారు. స్వాతంత్ర్య భారతదేశంలో రైతులు ఎదుర్కొంటున్న అనేక అంశాలపై ఆయన రచనలే గొప్ప వారసత్వమని అన్నారు. అందరూ వాటిని స్టడీ చేయాలని సూచించారు. నయా ఉదారవాద విధానాల అమలు జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రచనలు చదవాల్సిన అవసరముందన్నారు. రైతు ఉద్యమం, వ్యవసాయ పరిస్థితులు అర్థం చేసుకోవడం, ప్రభుత్వ విధానాలు వంటి పరిశోధనలకు సహకరించే విధంగా 2014లో ఈ ట్రస్ట్ ను ప్రారంభించామని ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పి.సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్ బోర్డు సభ్యులు హన్నన్ మొల్లా, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్యాండిల్ లైట్ మార్చ్

ఇండియా గేట్ సాక్షిగా నినాదాలు హోరెత్తాయి. కీచకుడిలా వ్యవహరిస్తున్న డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని వేలాదిమంది ముక్తకంఠంతో నినదించారు. విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, పౌరసమాజం... ఇలా అన్ని వర్గాల ప్రజలు మేముసైతం అంటూ... జాతీయ జెండాలతో ప్రదర్శనలో భాగస్వాములయ్యారు.

• లోపలి పేజీలో.. •

ఎల్ఐసి ఎఒఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సురాజిత్, దిలీప్

సురాజిత్ కుమార్ బోస్

పిజి.దిలీప్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖపట్నంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఎఒఐ) ఆరో జాతీయ మహాసభ 21 మందితో జాతీయ ఆఫీస్ బేరర్లను ఎన్నుకుంది. నూతన అధ్యక్షునిగా సురాజిత్ కుమార్ బోస్, ప్రధాన కార్యదర్శిగా పిజి.దిలీప్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎల్.మంజునాథ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎవి.బెల్లార్‌మిన్ (మాజీ ఎంపి), సోమనాథ్ భట్టాచార్య, ఎ.సంపత్ (మాజీ ఎంపి), సావిత్రిని ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా పిఎన్.సుధాకరన్, పిఎల్.నరసింహారావు, మనోరంజన్ సర్కారు, ఎం.సెల్వరాజ్, సి.కృష్ణన్ కుట్టీ, ప్రణవ్ శర్మన్, గౌరి నంది ఎన్నికయ్యారు. కోశాధికారిగా టి.జాన్ విలియమ్, సెక్రటేరియట్ సభ్యులుగా బిబేకాశిష్ మిశ్రా, ఎంకె.మోహనన్, శాకలామ్, పికె.సదానందన్, రామ్ ప్రసాద్‌డే ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

సమాచారం.. సమ్మిళితం

- శాఖల మధ్య సమన్వయానికి డేటా ముఖ్యమన్న సిఎం
- నీతి ఆయోగ్ కౌన్సిల్‌లో కేంద్ర సాయం రాబట్టేలా కృషి
- ఉన్నతాధికారులకు నిర్దేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం అవసరమని, ఇందుకోసం డేటా ఎంతో కీలకమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్యారోగ్యశాఖ, విద్యాశాఖ విభాగాలకు సంబంధించిన డేటాను సమ్మిళితం చేయాలని ఆయన సూచించారు. ఈ నెల 27న ఢిల్లీలో జరగనున్న నీతి అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరుకానున్న నేపథ్యంలో ఆ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. నీతి అయోగ్ సమావేశంలో వివిధ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ప్రగతిని వివరించడంతో పాటు కేంద్రం నుంచి రాష్ట్రం సహాయాన్ని కోరనుంది. కీలక రంగాలకు సంబంధించి కొన్ని సూచనలు కూడా రాష్ట్రం చేయనుంది. ఎంఎస్‌ఎంఇలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయాన్ని, మద్దతును నీతి అయోగ్ సమావేశంలో వివరించనుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్వెస్టిమెంట్ రంగంలో సాధించిన ప్రగతిని వివరించడంతోపాటు రామాయపట్నం, మూలపేట పోర్టుల్లో కొనసాగుతున్న పనులను సమావేశంలో అధికారులు వివరించనున్నారు. ఈ సందర్భంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పరిశ్రమల నుంచి క్రమం తప్పకుండా మిగతా 7లో

ఇమ్రాన్‌కు ఊరట !

- 8 కేసుల్లో బెయిల్

ఇస్లామాబాద్ : మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు న్యాయ స్థానంలో పెద్ద ఊరట లభించింది. మార్చిలో జ్యుడీషియల్ కాంప్లెక్స్‌లో చెలరేగిన హింసకు సంబంధించిన 8 కేసుల్లో ఆయనకు యాంటీ టెర్రరిజం కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఖాన్‌పై ఇస్లామాబాద్‌లోని వివిధ పోలీసు స్టేషన్లలో ఈ కేసులన్నీ నమోదయ్యాయి. మార్చి 18న జ్యుడీషియల్ కాంప్లెక్స్‌లోని కోర్టులో ఇమ్రాన్ హాజరైనపుడు పోలీసులకు, పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ మద్దతుదారులకు మధ్య ఘర్షణలు చెలరేగాయి. అప్పుడు ఈ కేసులను నమోదు చేశారు. ఈ ఘర్షణల్లో 25మందికి పైగా భద్రతా సిబ్బంది గాయపడ్డారు. యాంటీ టెర్రరిజం కోర్టుకు హాజరు కావడం కోసం మంగళవారం ఇమ్రాన్ లాహోర్ నుండి ఇస్లామాబాద్ వచ్చారు. న్యాయవాదుల వాదనలు విన్న అనంతరం కోర్టు 8 కేసుల్లో జూన్ 8 వరకు ఇమ్రాన్‌కు బెయిల్ మంజూరు చేసినట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, ఇమ్రాన్ భార్య తరపున న్యాయవాది ఖ్వాజా హారిస్ కూడా కోర్టుకు హాజరై తాత్కాలిక బెయిల్ కోసం అర్థించారు. అవినీతి నిరోధక సంస్థ నుండి ఆమెకు ఎలాంటి నోటీసు కూడా అందుకోలేదని విచారణ సందర్భంగా హారిస్ తెలిపారు. ఆ వాదన విన్న అనంతరం కోర్టు మే 31 వరకు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. సమాధానం కోరుతూ ఎన్ఎబికి లేఖ రాసింది. 5లక్షల డాలర్ల పూచీకత్తును కూడా సమర్పించాల్సిందిగా ఆదేశించింది.

అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై

25న విచారించాలి

- తెలంగాణ హైకోర్టుకు సుప్రీం ఆదేశం
- ఎలాంటి మధ్యంతర రక్షణ కల్పించడం లేదు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో, కర్నూలు ప్రతినిధి

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై ఈనెల 25న హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ జరపాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, అంతవరకూ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేయకుండా సిబిఐకి ఆదేశాలు ఇవ్వాలన్న అవినాష్‌రెడ్డి అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. వివేకానందరెడ్డి హత్య కేసులో తాను దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను వెకేషన్ బెంచ్ విచారించేలా తెలంగాణ హైకోర్టును ఆదేశించాలని కోరుతూ అవినాష్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌కు హత్య కేసు దర్యాప్తును ట్రయల్ కోర్టు పర్యవేక్షించవచ్చా.. లేదా? అన్న అంశంపై స్పష్టత ఇవ్వాలని వివేకా కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి దాఖలు చేసిన అప్లికేషన్‌ను జత చేసింది. ఈ రెండింటినీ కలిపి మంగళవారం జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ పిఎస్ నరసింహాతో కూడిన సుప్రీంకోర్టు వెకేషన్ ధర్మాసనం విచారించింది. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న వైసిపి ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏప్రిల్ 24న సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన తరువాత కూడా తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకోకపోవడం పట్ల సుప్రీంకోర్టు ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన తరువాత, హైకోర్టులో విచారణ జరిగిందా? జస్టిస్ నరసింహ ప్రశ్నించారు. వైఎస్ అవినాష్ రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది వివి గిరి స్పందిస్తూ రెండు సార్లు విచారణ జరిగిందని, కాని ఎలాంటి ఉత్తర్వులు జారీ కాలేదని అన్నారు. జస్టిస్ పిఎస్ నరసింహ జోక్యం చేసుకొని ‘ఆదేశాలు ఇచ్చిన తరువాత హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాం. ముందస్తు బెయిల్‌పై ఆర్డర్ ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది?’ అని ప్రశ్నించారు. మరోవైపు సిబిఐ నోటీసులు జారీ చేసిందని అన్నారు. జస్టిస్ జెకె మహేశ్వరి సిబిఐ తరపున మిగతా 7లో

భారతీయులకు అధికారాలివ్వండి

- సిడ్నీ ఒలింపిక్ పార్కులో ఏర్పాటైన సభలో ప్రధాని మోడీ
- మోడీ ఓ బాస్ : ఆసీస్ ప్రధాని అల్బనీస్

సిడ్నీ : పరస్పర విశ్వాసం, గౌరవం అనేవి దౌత్య సంబంధాల ద్వారానే పెంపొందవని, ఆస్ట్రేలియాలోని భారతీయులకు నిజమైన అధికారాలు ఇవ్వడం ద్వారానే అది సాధ్యమని ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం పేర్కొన్నారు. సిడ్నీలోని ఒలింపిక్ పార్కులో వేలాది మందితో జరిగిన కమ్యూనిటీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, గత దశాబ్దంలో భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు బాగా మెరుగయ్యాయని అన్నారు. గత ఏడాది ఆస్ట్రేలియన్ క్రికెటర్ షేన్ వార్నే చనిపోయినప్పుడు భారత్‌లో చాలా మంది ఒక ఆత్మీయుడిని పోగొట్టుకున్నట్లు బాధపడ్డారని మోడీ చెప్పారు. సిడ్నీ నగర శివార్లలోని హారిస్ పార్కు ఏరియాను ఒక ‘లిటిల్ ఇండియా’గా ఆయన అభివర్ణించారు. అంతకుముందు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్ ఆయనకు స్వాగతం చెబుతూ, మోడీ ఒక బాస్ అని వ్యాఖ్యానించారు.

రెండు దేశాల మధ్య సంబంధాలను నిర్వచించాలంటే మూడు సి లు ఉపయోగించాలని, అవి ‘కామన్‌వెల్త్, క్రికెట్, కర్రీ’ అని అన్నారు. ఆ తర్వాత మూడు డి ల గురించి మాట్లాడుకోవాలన్నారు. అవి డెమోక్రసీ (ప్రజాస్వామ్యం), డయాస్పోరా (ప్రవాసులు), దోస్తీ (స్నేహం) అని చెప్పారు. ఆ తర్వాత మూడు ఇ ల గురించి చెప్పుకోవాలన్నారు. అవి, ఎనర్జీ (ఇంధనం), ఎకానమీ (ఆర్థిక వ్యవస్థ), ఎడ్యుకేషన్ (విద్య) అన్నారు. అయితే వాస్తవానికి ఈ రెండు దేశాల మధ్య నెలకొన్న ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు ఈ సి, డి, ఇలన్నింటినీ అధిగమించాయని మోడీ పేర్కొన్నారు.. రెండు దేశాల మధ్య భౌగోళికంగా దూరాలు వున్నా హిందూ మహా సముద్రం కలుపుతోందని అన్నారు. రెండు దేశాల్లోని జీవనవిధానం ఎంత భిన్నంగా వున్నా, యోగా మనల్ని కలుపుతోంది, క్రికెట్ కూడా కొంత మేరకు కలిపి వుంచుతోంది. ఇక టెన్నిస్, చిత్రాలు ఇవన్నీ మనలను కలిపివుంచే కొన్ని వంతెనలని మోడీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో భారత్ స్థానం మెరుగ్గా వుందని ఐఎంఎఫ్ పరిగణిస్తోందని అన్నారు. ఇక్కడి ప్రవాస భారతీయుల సుదీర్ఘ కాల డిమాండ్ అయిన బ్రిస్బేన్‌లో కాన్సులేట్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సిడ్నీ శివార్లలో లిటిల్ ఇండియాకు శంకు స్థాపన చేయడంలో ఆస్ట్రేలియా మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

ప్రవాస భారతీయుల సదస్సులో అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ, అల్బనీస్

'ఉపాధి' కార్మికుడు మృతి

ప్రజాశక్తి-ఉయ్యూరు (కృష్ణా జిల్లా)

కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామానికి చెందిన ఉపాధి హామీ కార్మికుడు జొన్న సాంబశివరావు (63) మంగళవారం ఆకస్మికంగా మృతిచెందారు. ఉదయం ఉపాధి పని చేసిన అనంతరం పక్కనే ఉన్న చెట్టు కింద కూర్చుని సేద తీరుతూ కుప్పకూలిపోయారు. తోటి కార్మికులు ఆయనను సమీపంలో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సాంబశివరావు మృతదేహాన్ని ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఎపిడి నాంచారయ్య, ఎంపిడిఒ విమాదేవి, తహశీల్దార్ మస్తాన్ సందర్శించారు. ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

సిబిఐకి అనుకూలంగా చంద్రబాబు మాట్లాడటం హాస్యాస్పదం : పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోకి రాకూడదని సిబిఐని కట్టడి చేస్తూ జిఓలు ఇచ్చిన చంద్రబాబు.. అవినాష్‌రెడ్డి కేసులో సిబిఐకి అనుకూలంగా మాట్లాడటం హాస్యాస్పదమని ఎమ్మెల్యే పేర్ని నాని విమర్శించారు. అధికారంలో వున్నపుడు సిబిఐ రాష్ట్రంలోకి రాకుండా ఏకంగా 176 జిఓను తెచ్చిన చంద్రబాబుకు సిబిఐ పేరు ఎత్తే అర్హత కూడా లేదని పేర్కొన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గుండెజబ్బు వచ్చిన తల్లి కోసం ఎంపి అవినాష్‌రెడ్డి విచారణను వాయిదా కోరుతూ వెసులుబాటు అడగటం కూడా తప్పు అనేలా వ్యవహరించడం తగదన్నారు. చంద్రబాబు ఎన్నిసార్లయినా బెయిల్ తెచుకోవచ్చు గానీ అవినాష్‌రెడ్డి బెయిల్ అడిగితే మాత్రం తప్పా? అని ప్రశ్నించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

అవినాష్‌రెడ్డి వ్యవహారంపై గవర్నరుకు టిడిపి ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎంపి అవినాష్‌రెడ్డి వ్యవహారంపై పలువురు టిడిపి నేతలు గవర్నరు జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రాజ్‌భవన్‌లో గవర్నరును టిడిపి నేతలు బోండా ఉమామహేశ్వరరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మంగళవారం కలిసి రాష్ట్రంలోని పరిణామాలను ఆధారాలతో సమర్పించారు. అనంతరం టిడిపి నేతలు మీడియాతో మాట్లాడుతూ.. ఆకు రౌడీలు బెదిరిస్తే పోలీసులు వెనుదిరుగుతారా? టిడిపి నేతలు, ఉపాధ్యాయులు, ప్రతిపక్షాలను నిరోధించిన పోలీసులు అల్లరి మూకలను కట్టడి చేయలేకపోవడమేమిటి? అని ప్రశ్నించారు. తన బాగోతం బయటపడటంతో అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం కోర్టులకు వెళ్తున్నారని, నిధులు ఎక్కడ నుంచి వచ్చాయని ప్రశ్నించారు. వైసిపి గూండాలు మీడియాపై దాడులు చేస్తున్నా.. పోలీసులు ఎందుకు అడ్డుకోలేకపోతున్నారని అన్నారు. మీడియాలో వచ్చిన కథనాలను పరిగణనలోకి తీసుకోవాలని గవర్నరును కోరినట్లు వారు పేర్కొన్నారు.

ఎన్నికల ఏడాదిలో.. పోస్టుల భర్తీకి కసరత్తు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికలకు కేవలం కొన్ని నెలలు మాత్రమే ఉన్న తరుణంలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం హడావుడి చేస్తోంది. దీనిపై సమీక్షలు నిర్వహించింది. శాఖలవారీ ఖాళీ పోస్టుల వివరాలను తెలపాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఈ నాలుగేళ్లలో వార్డు, గ్రామ సచివాలయాల్లో నియామకాలు తప్ప ఖాళీ పోస్టులేవీ భర్తీ చేయలేదు. ప్రతియేటా డిఎస్‌సి నిర్వహిస్తామన్న హామీ తుంగలో తొక్కింది. దీంతో నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. అన్ని శాఖలకు ఖాళీలపై వివరాలు కోరినప్పటికీ పశు సంవర్ధకశాఖ, ఆహార పౌర సరఫరాలు, నైపుణ్యాభివృద్ధి శాఖ, విద్యుత్‌శాఖ, అటవీ, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ, వైద్యారోగ్యశాఖ, పరిశ్రమలు, పెట్టుబడులు మౌలికాభివృద్ధి, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖల నుంచి పూర్తి స్థాయిలో ఖాళీల వివరాలు ఇప్పటికీ రాలేదు. చాలా శాఖలు తమ వద్ద ఉన్న ఖాళీలను తగ్గించి చూపించే ప్రయత్నం చేస్తున్నాయని ఆర్థికశాఖ నుంచి వచ్చిన ఆదేశాలే ఇందుకు కారణమని తెలిసింది. పోస్టుల భర్తీ అన్నది పెద్ద ప్రహసనంతో కూడుకున్నదని, ఇది పూర్తవ్వాలంటే ఇప్పుడున్న సమయం చాలదని అధికారులు అంటున్నారు. ఎన్నికల ముందు పరీక్షలను నిర్వహించి చేతులు దులుపేసుకోవాలన్న యోచనలో ప్రభుత్వం ఉందని, అందుకే పోస్టుల భర్తీ నోటిఫికేషన్ ఇవ్వకుండా జాప్యం చేస్తోందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. ముందుగా నోటిఫికేషన్‌లు ఇచ్చి రాతపరీక్షలను నిర్వహించడంపైనే దృష్టి సారిస్తున్నామని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

'వ్యర్థాలే' వారికి 'ఉపాధి'

- జాబ్‌కార్డులకు నోచుకోని యానాదులు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

రెక్కాడితే డొక్కాడని నిరుపేద కుటుంబాలు. గుడారాలే వారికి ఆవాసాలు. కటిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు ఆ యానాదులు. తిరుపతికి కూతవేటు దూరాన రామాపురంలో ఉన్న డంపింగ్ యార్డులో ఏరుకున్న ప్లాస్టిక్ డబ్బాలు, ఇనుప రేకులు, కాగితాలు, అట్టపెట్టెలే వీరికి జీవనాధారం. కుటుంబాలకు కుటుంబాలు ఇదే పనిలో ఉంటున్నాయి. చెత్త లారీ రాగానే పొలోమని వచ్చి ఆ చెత్తను కలబెట్టేస్తారు. వారికి కావాల్సినవి దొరుకుతాయేమోనని వెతుక్కుంటారు. దొరికిన ప్లాస్టిక్, ఇనుప సామాన్లు, అట్టపెట్టెలు అన్నీ సాయంత్రం 'గుజురీ' సామాన్ల అంగడిలో అమ్ముతారు. కుటుంబమంతా కష్టపడితే ఆ రోజుకు రూ.200 నుంచి రూ.300 ఆదాయం వస్తోంది. 'ఉపాధి హామీ చట్టం' అమలు తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్రస్థాయి పరిశీలన నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన 'యానాదుల' కథనం ఇది.

రామచంద్రాపురం మండలానికి సమీపంలో రామాపురం డంపింగ్ యార్డు ఉంది. తిరుపతిలో నగరంలో పోగేసిన వ్యర్థాలను కార్పొరేషన్ ఆధ్వర్యాన పారిశుధ్య కార్మికులు రోజుకు 30 లారీల్లో డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారు. చుట్టుపక్కలవారి నుంచి అభ్యంతరాలు ఎదురైనా 2006లో ఇక్కడ డంపింగ్ యార్డును అధికారులు ఏర్పాటు చేశారు. ఈ యార్డుకు సమీపంలో ఉన్న యానాదులు పనులు లేక 15 ఏళ్ల క్రితం నుంచీ డంపింగ్ యార్డును నమ్ముకుని బతుకుతున్నారు. చెత్తలో వ్యర్థాలను వెతుక్కుని అమ్మి జీవనం సాగిస్తున్నారు. 50 యానాది కుటుంబాలు గుడారాలు వేసుకుని అక్కడికి సమీపంలోనే ఉంటున్నాయి. ఒక్కో గుడారంలో దాదాపు ఆరేడుమంది జీవనం సాగిస్తున్నారు. వీరికి కనీసం వీధి దీపాలు కూడా లేవు. అంధకారంలోనే 'చెత్త'ను నమ్ముకుని బతుకులీడుస్తున్నారు. వీరికి ఆధార్, రేషన్ కార్డులు ఉన్నాయి. తమకు ఉపాధి హామీ చట్టం కింద పని కల్పించాలని రామచంద్రాపురం అధికారుల చుట్టూ తిరిగితిరిగి అలిసిపోయారు. ఈ యార్డు పక్కనే ఉపాధి హామీ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. రామాపురం, పిల్లపాళ్యం, జగనన్న కాలనీ, గొల్లపల్లి, రామచంద్రాపురం గ్రామాల వారికి 2100 జాబ్‌కార్డులు ఉన్నాయి. ప్రతిరోజూ వెయ్యి మంది ఉపాధి పనులు చేస్తున్నారు. యానాదులకు జాబ్‌కార్డులు ఇవ్వకపోవడంతో ఉపాధి పనులకు అధికారులు పిలవడం లేదు. ఈ యార్డుకు సమీపంలో జగనన్న కాలనీ మూడు వేల మందితో ఉంది. ఆ కాలనీలో వీరికి చోటు కల్పించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

కాళ్లరిగేలా జాబ్ కార్డుల కోసం తిరిగాం

పదో తరగతి వరకూ చదువుకున్నాను. పనులు దొరక్కపోవడంతో తిరుపతి రూరల్ మండలం పాడిపేటలోని గోవిందవరం నుంచి పదేళ్ల క్రితం డంపింగ్ యార్డు వద్దకు వలసొచ్చాం. చెత్తలో మాకు అవసరమైన వ్యర్థాలను సేకరించి వాటిని అమ్ముకుని బతుకుతున్నాం. జాబ్‌కార్డు కావాలని కాళ్లరిగేలా అధికారుల చుట్టూ తిరిగాం. ఎవరూ మా మొర ఆలకించలేదు. మాకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉన్నాయి. కుటుంబమంతా కష్టపడితే రోజుకు రూ.250 మాత్రమే వస్తోంది.

-రాజా, నిరుద్యోగి

చీకట్లోనే మా బతుకులు

ఇక్కడే ఆవాసం ఏర్పరచుకున్నాం. ఎండొచ్చినా వానొచ్చినా ఈ గుడారాలే మా భవనాలు. ఒక గుడారంలో ఐదారుగురం చంటిబిడ్డలతో సహ ఉంటున్నాం. మాకు చదువు లేదు. మా పిల్లలు మాతోపాటే గోతాంతో డంపింగ్ యార్డుకు వస్తారు. వాళ్లకు అందినవి చెత్తలో ఏరిపెట్టి మాకు సాయపడతారు. మా మగోళ్లు వాటిని అమ్ముకుని వచ్చి సరుకులు తెస్తారు. ఇదే వీరి జీవనాధారం.

-శాంతమ్మ, యానాది కూలి

త్వరలోనే ఆ ప్రాంతానికి వెళతాం

గతంలో ఓసారి వెళ్లి ఉపాధి పనులకు పిలిచాం. ఎవరూ స్పందించలేదు. ముగ్గురు మాత్రం దరఖాస్తు చేసుకున్నారు. మళ్లీ ఏమయ్యిందో తెలియదు. ఉపాధి హామీ ఫీల్డ్ స్టాఫ్‌ని త్వరలోనే ఆ ప్రాంతానికి పంపి యానాదులకు జాబ్‌కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటాం.

-హంసవేణి, ఎపిఒ, రామచంద్రాపురం

ఆళ్లగడ్డ పాతబస్టాండ్ బహిరంగసభలో మాట్లాడుతున్న లోకేష్

సెంటు స్థలాల పేరుతో ప్రజాధనం లూటీ

- యువగళంలో నారా లోకేష్
- కర్నూలు జిల్లాలో ముగిసిన పాదయాత్ర

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జగన్ పేదవాడు కాదని, పేదల రక్తం తాగే వ్యక్తని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో సాగింది. ఆళ్లగడ్డ శివారు నుంచి ప్రారంభమైన పాదయాత్ర ఆళ్లగడ్డ మీదుగా సాగుతూ సుద్దపల్లె వద్ద కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఆళ్లగడ్డ పాతబస్టాండు వద్ద బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ సెంటు స్థలాల పేరుతో రూ.7 వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేశారని విమర్శించారు. జగన్ ప్రభుత్వం ఇప్పటి వరకూ కట్టిన ఇళ్లు ఎన్నో చెప్పే దమ్ముందా? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు అప్పులు తెచ్చుకోవడానికి మరోసారి బందరు పోర్టుకు శంకుస్థాపన చేశారన్నారు. నాలుగేళ్లు ప్యాలెస్‌లో నిద్రపోయి ఇప్పుడు బందరు పోర్టు కల నెరవేరిందంటూ బిల్డప్ ఇస్తున్నారని విమర్శించారు. అవినాష్ స్టోరీకి ఎండ్ కార్డ్ పడిందని, త్వరలోనే బాబాయ్ మర్డర్ కేసులో మాస్టర్ మైండ్ కూడా జైలుకి పోవడం ఖాయమని అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామని, అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం భూమా ఘాట్‌ను లోకేష్ సందర్శించి భూమా నాగిరెడ్డి దంపతులకు నివాళులర్పించారు. సుద్దపల్లె వద్ద కర్నూలు జిల్లాలో యువగళం పాదయాత్ర ముగిసింది.

గోదావరిలో పడవ బోల్తా

- ఇద్దరు కూలీల దుర్మరణం

ప్రజాశక్తి - ఆచంట (పశ్చిమగోదావరి)

సిరగం వెంకటరమణ ఫైల్

కుడిపూడి పెద్దిరాజు

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం భీమలాపురం సమీపంలో వశిష్ట గోదావరిలో పడవ బోల్తా పడి మంగళవారం ఇద్దరూ కూలీలు మరణించారు. పోలీసుల వివరాల మేరకు... భీమలాపురం నుంచి సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మధ్యలంకకు ఇంజిన్ పడవలో ఆరుగురు బయలుదేరారు. కొబ్బరికాయల లోడు ఎగుమతి చేసుకుని తిరిగి భీమలాపురం రేవుకు బయల్దేరారు. మార్గమధ్యంలో పడవలోకి నీరు చేరడంతో మరో పడవ తీసుకువచ్చేందుకు ఓ కూలీ గోదావరిలోకి దూకాడు. పడవలోని మిగిలిన వారందరూ ఓ పక్కకు రావడం, కొబ్బరికాయల లోడు అధికంగా ఉంటంతో పడవ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆచంట మండలం వల్లూరు గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ కుడిపూడి పెద్దిరాజు (60), యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామానికి చెందిన మరో వ్యవసాయ కూలీ సిరగం వెంకటరమణ (45) గల్లంతయ్యారు. భీమలాపురానికి చెందిన పడవ నడిపే కడలి బుల్లబ్బులు, అదే గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు జడ్డు సత్యనారాయణ, తాడికొండ సాంబశివరావు, కొబ్బరి రైతు దేవి నాగరాజు ఈదుకుంటూ ఒడ్డుకు చేరుకున్నారు. పెద్దిరాజు, వెంకటరమణకు ఈత రాకపోవడంతో నీట మునిగారు. ప్రమాదం విషయం తెలియగానే స్థానికులు, అధికారులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికితీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి పోలీసులు తరలించారు. ఆచంట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పెద్దిరాజుకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వెంకటరమణకు భార్య ఉన్నారు.

98.5 శాతం హామీల అమలు

- అవినాష్‌రెడ్డికి గడువిస్తే తప్పేంటి?
- సజ్జల రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

2019 ఎన్నికలకు ముందు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల్లో 98.5 శాతం అమలు చేశామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తూ.. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు నుంచి ఇప్పటి వరకు జగన్ ప్రభుత్వం ప్రజల పక్షాన వుందని పేర్కొన్నారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం వద్ద మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అవినీతికి వ్యతిరేకంగా, పారదర్శకంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. బందరు పోర్టు శంకుస్థాపన రాష్ట్రానికి మరో మైలురాయి అని, వచ్చే ఏడాది రామాయపట్నం పోర్టు ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలో 16 మెడికల్ కాలేజీల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. పాలనా వికేంద్రీకరణ జరిగిందని, 2019 కంటే మరింత రీసౌండ్ విక్టరీ ఈసారి వైసిపికి వస్తుందన్నారు. తన తల్లి అనారోగ్యంతో వుండటంతో వివేకానందరెడ్డి హత్యకేసులో విచారణకు రాలేనని ఎంపి అవినాష్‌రెడ్డి కొంత గడువు కావాలని కోరడంపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. అయినా గడువిస్తే తప్పేంటి అని అన్నారు. అవినాష్‌రెడ్డి ఇప్పటికే ఆరు పర్యాయాలు సిబిఐ విచారణకు హాజరయ్యారన్నారు. అయినా ఆయనను అలా వెంటాడుతున్నారని పేర్కొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

28న కర్నూలులో ఎపి సర్కిల్ 3వ రాష్ట్ర మహాసభ

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం పోస్ట్‌మ్యాన్, ఎంటిఎస్ ఎపి సర్కిల్ తృతీయ ద్వై వార్షిక మహాసభల పోస్టర్‌ను కర్నూలు హెడ్‌పోస్టాఫీస్ ఆవరణలో ఎఐపిఇయు కర్నూలు సర్కిల్ అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ కె.ఈశ్వరయ్య, డివిజన్ కార్యదర్శి జి.గిరిబాబు, పి4 ఉద్యోగుల సంఘం కార్యదర్శి శమంతక రెడ్డి, క్లాస్3 ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి చైతన్యమనోరాజు, పి4 అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ జానీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ నెల 28న ఉదయం 10 గంటలకు కర్నూలు బిఎస్ ఫంక్షన్ హాల్‌లో యూనియన్ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభలకు సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ నర్సంగరావు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎం.ఎ.గఫూర్ హాజరవుతారని చెప్పారు. ప్రజా అభ్యుదయ సంస్థ నాయకులు జి.భార్గవ ప్రారంభ ఉపన్యాసకులుగా ఉంటారన్నారు. గౌరవ అతిథులుగా విజయవాడ ఐపిఒఎస్ పిజిఎండి విఎస్ఆర్. మూర్తిని ఆహ్వానించామని తెలిపారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి పోస్ట్‌మ్యాన్, ఎంటిఎస్‌లు, ప్రజాసంఘాల నాయకులు, అఖిలభారత ఉద్యోగుల సంఘం నాయకులు హాజరవుతారని వివరించారు.

ఎస్‌సి విద్యార్థుల కోసం విశాఖలో నీట్, జెఇఇ శిక్షణ కేంద్రం

- మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎస్‌సి విద్యార్థుల కోసం ప్రస్తుతం ఉన్న నీట్, జెఇఇ శిక్షణ కేంద్రాలకు అదనంగా మరో శిక్షణ కేంద్రాన్ని విశాఖపట్నంలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. గురుకుల విద్యార్థులు పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు వీలుగా 56 అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో బిఆర్ అంబేద్కర్ ఎస్‌సి గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్‌సి బాలురు కోసం గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడు, కర్నూలు జిల్లా చిన్నటేకూరులో, బాలికల కోసం కృష్ణా జిల్లా ఈడ్పుగల్లులో నీట్, జెఇఇ శిక్షణ కేంద్రాలు వున్నాయని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రాలకు వున్న డిమాండ్‌ను దృష్టిలో వుంచుకుని బాలికల కోసం మరో శిక్షణ కేంద్రాన్ని విశాఖపట్నం జిల్లాలోని మధురవాడలో ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఎస్‌సి గురుకులాలు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో రాష్ట్ర సగటును మించి ఫలితాలు సాధించాయని తెలిపారు. పదో తరగతిలో 80.38 శాతం, ఇంటర్‌లో 74.13 శాతం ఫలితాలు సాధించారని చెప్పారు. రాష్ట్రంలో గురుకులాల్లో అడ్మిషన్ల ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో ఐదో తరగతిలో 14,940 సీట్లు వుండగా, వీటిలో తొలి విడత 13,881 మందిని ఎంపిక చేశామన్నారు. జూనియర్ ఇంటర్‌లో 13,520 సీట్లు ఉండగా, వీటిలో 13,180 సీట్లకు తొలి విడతలోనే విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. గురుకులాల్లో ఒక్కసీటు కూడా ఖాళీగా మిగిలిపోకుండా చూసుకోవాలని కోరారు. గురుకులాల్లో అన్ని స్థాయిల్లో బదిలీ ప్రక్రియను ఈ విద్యాసంవత్సరం మొదలయ్యేలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్స్ మాత్రం ఎక్కడ పోస్టింగు ఇస్తే అక్కడకు వెళ్లి విధులు నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ జయలక్ష్మి, గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్ పావనమూర్తి, సంయుక్త కార్యదర్శి శివరావు, ఎఎంఒ ఎన్ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ 'వర్సిటీ'కి బస్సు విరాళం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎమ్‌డిసి ఫౌండేషన్), వైఎస్ఆర్ కడప జిల్లాలోని వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి మంగళవారం కార్పొరేషన్ ఎమ్‌డి విజి వెంకటరెడ్డి బస్సును విరాళంగా అందజేశారు. అనంతరం జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎమ్‌డిసి వైస్ ప్రెసిడెంట్లు బిపిన్ కుమార్, రామ్ నారాయణన్, జిఎమ్‌లు టి నతానేయల్, ఆళ్ల నాగేశ్వరరెడ్డి, గనులశాఖ జెడి శ్రీనివాస్, మంగంపేట సిపిఒ సుదర్శన్‌రెడ్డి, హెచ్‌ఆర్ డిప్యూటీ మేనేజరు కళావతి పాల్గొన్నారు.

ప్రయివేటీకరణతో రిజర్వేషన్లకు విఘాతం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణతో రిజర్వేషన్లకు తీవ్ర విఘాతం కలుగుతుందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు అన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 831వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ సభ్యులు కూర్చున్నారు. కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు బొండా తౌడన్న నేతృత్వం వహించారు. 'ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుందాం.. రిజర్వేషన్లను పరిరక్షించుకుందాం' అని దీక్షా శిబిరంలో పెద్దపెట్టున నినాదాలు చేశారు. దీక్షలను ఉద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బయ్యే మల్లయ్య మాట్లాడుతూ.. పోరాటాలతోనే కార్మిక హక్కులను సాధించుకోగలమని తెలిపారు. ఈ విషయమై ఇప్పటికే స్టీల్‌ప్లాంట్‌లోని అన్ని విభాగాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ పోరాటాలను మరింత ఉధృతంగా కొనసాగించాల్సి ఉందన్నారు. దీక్షలకు షిప్‌యార్డు ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అప్పలకొండ, అనిల్ కుమార్ మద్దతు తెలిపారు. ఎల్‌వి.రమణ, ఎస్.సత్యనారాయణ, కెవి.రత్నం, గణేష్, పైడికొండల రావు, ఫణీంద్రబాబు, వేణుగోపాలరావు, మోహన్‌బాబు, పుల్లారావు పాల్గొన్నారు.

ఫలానా పోస్టే కావాలంటే కుదరదు

- కారుణ్య నియామకాలపై హైకోర్టు తీర్పు

ప్రజాశక్తి-అమరావతి

తగిన విద్యార్హతలు లేనప్పుడు కారుణ్య నియామకం కింద తనకు ఫలానా ఉద్యోగం కావాలని కోరే హక్కు దరఖాస్తుదారుడికి ఉండదని హైకోర్టు తేల్చి చెప్పింది. ఈ మేరకు జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్, జస్టిస్ వేణుగోపాలరావుతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. చిత్తూరు జిల్లా, తంబాళపల్లె తహశీల్దారు కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా చేసే జి మధుసూదన్‌రావు మరణించడంతో ఆయన కొడుకు రాఘవేంద్రరావు కారుణ్య నియామకం కోసం కలెక్టరుకు దరఖాస్తు చేసుకున్నారు. ఇంటర్ మాత్రమే ఉత్తీర్ణత సాధించిన రాఘవేంద్రరావుకు ఆఫీస్ సబార్డినేట్ పోస్టు ఇస్తూ 2014లో కలెక్టరు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. దీనిపై ఏవిధంగానూ స్పందించని రాఘవేంద్రరావు ఉద్యోగంలో చేరకపోవడంతో ఆ ఉద్యోగాన్ని కోల్పోయారు. ఆ తర్వాత తనకు విఆర్‌ఒ లేదా జూనియర్ అసిస్టెంట్ పోస్టు ఇవ్వాలని కోరగా, కలెక్టరు తిరస్కరించారు. దీనిని సవాల్ చేసిన కేసులో పరిపాలన ట్రిబ్యునల్ జోక్యానికి నిరాకరించింది. దీనిపై అప్పీల్ దాఖలు చేయగా, హైకోర్టు ట్రిబ్యునల్ తీర్పును సమర్థించింది. జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు డిగ్రీ అర్హత ఉండాలని, విఆర్‌ఒ పోస్టుకు పిటిషనర్ అర్హుడు కాదన్న కలెక్టరు ప్రొసీడింగ్స్‌ను సమర్థించింది. అప్పీల్‌ను డిస్మిస్ చేసింది. విధుల్లో చేరకపోవడంతో ఉద్యోగం కోల్పోయాడని, దీనిపై జోక్యం చేసుకునేది లేదని తేల్చి చెప్పింది.

పార్లమెంట్ భవనాన్ని రాష్ట్రపతి ప్రారంభించాలి

- ఎపి గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి - అరకులోయ (అల్లూరి సీతారామరాజు జిల్లా)

నూతన పార్లమెంట్ భవనాన్ని దేశ ప్రథమ పౌరురాలు, ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్ముతో ప్రారంభింపజేయాలని ఎపి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలోని సంఘం కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ నెల 28న పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి సంబంధించి రాష్ట్రపతికి ఆహ్వానం కూడా పంపకుండా ప్రధానమంత్రితో ప్రారంభించేందుకు కార్యక్రమాలు రూపకల్పన చేయడాన్ని గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రాజ్యాంగ రక్షకురాలిగా రాష్ట్రపతికే ఆ భవనాన్ని ప్రారంభించే హక్కు ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంతో ఎటువంటి సంబంధమూ లేని ఆర్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు సావర్కర్ జయంతి రోజున పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలూ పార్లమెంట్ నూతన భవనాన్ని రాష్ట్రపతితో ప్రారంభింపజేయాలని సూచిస్తున్నా, ప్రధాని చేతుల మీదుగా భవనం ప్రారంభానికి పూనుకోవడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. ఆదివాసీ మహిళ పట్ల వివక్ష ప్రదర్శిస్తూ అవమానించడం సరికాదన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు పొద్దు బాలదేవ్ పాల్గొన్నారు.

కృష్ణాయపాలెంలో లేఔట్లను పరిశీలిస్తున్న ఎంపి నందిగం, మంత్రులు

26న వెంకటపాలెంలో సిఎం సభ

- ఆర్5 జోన్‌లో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ
- పరిశీలించిన మంత్రి నాగార్జున, ఎంపి నందిగం సురేష్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ (గుంటూరు జిల్లా)

రాజధాని ప్రాంతమైన వెంకటపాలెంలో ఈ నెల 26న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణాయపాలెంలో ఆర్5 జోన్‌లో లేఅవుట్లను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నాగార్జున, బాపట్ల ఎంపి నందిగామ సురేష్, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, వైసిపి జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమరావతి రాజధాని ప్రాంతంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటే చంద్రబాబు కుట్రపూరితంగా కోర్టులో వాజ్యం వేశారని తెలిపారు. అందుకు కోర్టు వారికి మొట్టికాయ వేసిందన్నారు. సుమారు 55 వేల మంది లబ్ధిదారులకు రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాల పట్టాలను ముఖ్యమంత్రి ఈ నెల 26న పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆపాలని చంద్రబాబు ప్రతిక్షణం కుట్ర పన్నుతూనే ఉన్నాడన్నారు. చంద్రబాబు హైదరాబాదులో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఇల్లు నిర్మించుకున్నారని, ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలం ఇస్తానంటే అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. ఈ స్థలాలను సమాధులతో పోల్చడం సరికాదన్నారు. రాజధాని ప్రాంతంలో అన్ని సౌకర్యాలతో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. అనంతరం వెంకటపాలెంలో బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో మాట్లాడారు.

ఇఆర్‌సి ఛైర్మన్‌ను కలిసిన జెన్‌కో ఎమ్‌డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ఎపి జెన్‌కో కృషి చేస్తోందని ఆ సంస్థ ఎమ్‌డి చక్రధర్‌బాబు తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ ఛైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డిని చక్రధర్‌బాబు కలిశారు. ఈ సందర్భంగా ఎపి జెన్‌కో పనితీరును ఇఆర్‌సి ఛైర్మన్‌కు వివరించారు. రాష్ట్ర అవసరాల కోసం ఎపి జెన్‌కో 102 నుంచి 105 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను సరఫరా చేస్తోందని వివరించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. విద్యుదుత్పత్తి ద్వారా కాలుష్యం వెలువడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు.

సిఎం కాన్వాయ్‌కు అడ్డుపడ్డ కానిస్టేబుల్

ప్రజాశక్తి-తాడేపల్లి

గుంటూరు జిల్లా తాడేపల్లిలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కాన్వాయ్‌కు ఓ కానిస్టేబుల్ అడ్డుపడడం చర్చనీయాంశమైంది. గుంటూరు నుంచి జగన్మోహన్‌రెడ్డి తన నివాసానికి వస్తున్న సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న 16వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ భాగ్యరాజు 'జగనన్న హెల్ప్ మీ' అంటూ కాన్వాయ్‌ను అడ్డగించారు. ప్లకార్డు ప్రదర్శిస్తూ తనకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. దీంతో సిఎం సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమయ్యారు. కానిస్టేబుల్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కానిస్టేబుల్‌కు వచ్చిన కష్టమేమిటో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆదర్శ కమ్యూనిస్టు సాంబశివరావు

- ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు
- సంతాప సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

అంతిమ యాత్ర పాల్గొన్న నాయకులు, ప్రజలు
ఇన్‌సెట్‌లో నివాళులర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, తదితరులు

ప్రజాశక్తి-తెనాలి, దుగ్గిరాల (గుంటూరు జిల్లా)

ఆదర్శ కమ్యూనిస్టుగా ప్రజాదరణ పొందిన సిపిఎం సీనియర్ నాయకులు వల్లభనేని సాంబశివరావు మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో సోమవారం మృతి చెందిన సాంబశివరావు అంత్యక్రియలు మంగళవారం తుమ్మపూడిలో జరిగాయి. ఈ సందర్భంగా దుగ్గిరాల మండల పార్టీ నాయకులు జెట్టి బాలరాజు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో వి శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంబశివరావు సాధారణ కుటుంబంలో పుట్టి చిన్నవయస్సు నుండి ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తూ, అంకిత భావంతో, ఆదర్శ కమ్యూనిస్టుగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. ఈ తరం కమ్యూనిస్టులకు ఆదర్శంగా సాంబశివరావు నిలిచారని, కుటుంబం యావత్తును పార్టీ వైపు నడిపించిన గొప్ప వ్యక్తిని కోల్పోయామని, సాంబశివరావు సోదరుడు రంగారావు కూడా ఉపాధ్యాయునిగా పని చేస్తూ, ఉపాధ్యాయ ఉద్యమంలో కీలకంగా ఉన్నారని తెలిపారు. పార్టీ పరంగా సాంబశివరావు కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ ఉద్యమాల్లో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పార్టీని, పార్టీ ఉద్యమాలను ఎంతో సమర్థవంతంగా సాంబశివరావు నిర్వహించారన్నారు. నిరాడంబర జీవితంతో ఐదు దశాబ్దాలకుపైగా పార్టీకి, ప్రజా ఉద్యమానికి అంకితభావంతో పనిచేయడం సాంబశివరావు గొప్పతనమని తెలిపారు. సాంబశివరావు ఆశయ స్ఫూర్తితో ఈ ప్రాంతంలో ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ ఎంపి పి మధు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు, డి రమాదేవి, సుబ్బరావమ్మ, గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ప్రజాశక్తి సిజిఎం వై అచ్యుతరావు, ఎడిటర్ బి తులసీదాస్, రాష్ట్ర, జిల్లా, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు. సాంబశివరావు అంతిమ యాత్రలో వందలాదిగా పాల్గొన్న నాయకులు, ప్రజలు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు.

ఎల్ఐసి, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం

- 'ఉక్కు' పోరాటానికి సంపూర్ణ మద్దతు
- ఎల్ఐసిఎఒఐ జాతీయ మహాసభలో 19 తీర్మానాలు ఆమోదం
- సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దిలీప్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎల్ఐసిఎఒఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దిలీప్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశంలో రూ.45 లక్షల కోట్ల సంపద కలిగిన ఎల్ఐసి క్లెయిమ్‌ల పరిష్కారంలో 99 శాతం వృద్ధిలో ఉండడంతో కోట్లాది మంది ప్రజానీకం నమ్మకంతో ఉన్నారని, ఆ నమ్మకాన్ని చెల్లాచెదురు చేసేందుకు మోడీ ప్రభుత్వం నిరంతరం కుయుక్తులు పన్నుతోందని ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఒఐ) జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పిజి.దిలీప్ అన్నారు. ఎల్ఐసి, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకునేందుకు ఐక్య ఉద్యమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. విశాఖలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఒఐ) ఆరో జాతీయ మహాసభ సందర్భంగా మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బిజెపి సర్కారు దేశంలో ప్రభుత్వ రంగం ఆస్తులను ధ్వంసం చేస్తోందన్నారు. ఎల్ఐసి పాలసీదారులు, ఉద్యోగులు, ఏజెంట్లను సంప్రదించకుండానే ఎల్ఐసిని ఐపిఒకి పెట్టడాన్ని బీమా రంగాన్ని దెబ్బతీయాలనే దుష్ట ఆలోచనగా పేర్కొన్నారు. ఈ నెల 22, 23 తేదీల్లో విశాఖలో జరిగిన తమ సంఘం జాతీయ మహాసభలో ఇన్సూరెన్స్ రంగం, ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ కోసం 19 తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్టు తెలిపారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రం ప్రయివేటీకరించడానికి చేస్తోన్న ప్రయత్నాలను అడ్డుకుని తీరాలని, స్టీల్ కార్మికులకు ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్ల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని పేర్కొంటూ తొలి తీర్మానం చేశామన్నారు.

ఎల్ఐసి ఏజెంట్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఐపిఒ విధానాన్ని, బీమా సుగమ్ పథకాన్ని రద్దు చేయాలని, దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం, బ్యాంకుల ప్రయివేటీకరణను తక్షణం ఆపాలని తీర్మానాలు చేశామని చెప్పారు. సంఘం సౌత్ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి పిఎల్.నరసింహారావు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఎల్ఐసిలో ఉద్యోగాల భర్తీకి కేంద్రం చెల్లుచీటీ ఇచ్చిందన్నారు. 30 లక్షల మంది ఏజెంట్లు ఎల్ఐసిలో పనిచేస్తున్నారని, వీరి వృత్తిని దెబ్బతీసే చర్యలు, విధానాలను మోడీ ప్రభుత్వం తీవ్రం చేయడాన్ని తాము వ్యతిరేకిస్తూ ఉధృత పోరాటాలకు మహాసభలో పిలుపునిచ్చామన్నారు. ఎల్ఐసిపై కేంద్ర ప్రభుత్వ కుట్రలను రానున్న కాలంలో ఐక్యంగా తిప్పికొడతామని చెప్పారు. ఎల్ఐసి రిసెప్షన్ కమిటీ చైర్మన్ ఎల్.మంజునాథ్ మాట్లాడుతూ బీమా సుగమ్‌తో ఎల్ఐసి కనుమరుగుకానుందని తెలిపారు. 'బీమా సుగమ్' పేర ప్రయివేట్ సంస్థలకు కేంద్రం తలుపులు బార్లా తెరిచిందన్నారు. సమావేశంలో మాజీ ఎంపి ఎవి బెల్లార్‌మిని, ఎల్ఐసి ఎఒఐ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ డాక్టర్ ఎ.సంపత్, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ కెఎం.కుమార్ మంగళం పాల్గొన్నారు.

బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు జిల్లా)

గుంటూరు జిల్లా తెనాలిలో బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్‌పి బి.జనార్ధనరావు మీడియాకు మంగళవారం వెల్లడించారు. తెనాలి పట్టణం వైకుంఠపురం సమీపంలోని పోతురాజు కాలనీలో నివాసం ఉండే కొప్పుల రాజుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. భార్యతో విభేదాల కారణంగా రాజు ఒంటరిగా ఉంటున్నాడు. ఈ నెల 20న రాత్రి సమయంలో అదే ప్రాంతానికి చెందిన 13 ఏళ్ల బాలిక తినబండారాలు కొనుక్కునే నిమిత్తం సమీపంలోని షాపునకు వెళుతుండగా రాజు గమనించాడు. బాలికను పిలిచి వంద రూపాయలు ఇచ్చి తనకు సిగరెట్ ప్యాకెట్, కూల్ డ్రింక్ తేవాలని కోరాడు. బాలిక షాపు నుంచి తిరిగి వస్తూ వాటిని తెచ్చి రాజుకి అందించింది. ఈ క్రమంలో రాజు అమాంతం బాలికను సమీపంలోని తన నివాసంలోకి తీసుకు వెళ్లి బంధించాడు. కత్తితో బెదిరించి లైంగికదాడికి పాల్పడ్డాడు. అర్ధరాత్రి వరకు నిర్బంధించిన అనంతరం విడిచిపెట్టాడు. అప్పటికే బాలిక కోసం తల్లితోపాటు పలువురు మహిళలు వెతుకుతున్న క్రమంలో బాలిక వారి వద్దకు చేరుకుని జరిగిన విషయాన్ని వెల్లడించింది. వెంటనే వారంతా రాజు ఇంటికి వెళ్ళగా అప్పటికే నిందితుడు పరారయ్యాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు డిఎస్‌పి నేతృత్వంలో సిఐ చంద్రశేఖరరావు ఘటనా స్థలిని పరిశీలించి వివరాలు సేకరించారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం వైద్యశాలకు తరలించారు. సోమవారం సాయంత్రం నిందితుడిని పట్టణంలోని మార్కెట్ ఏరియాలో పోలీసులు అరెస్టు చేశారు.

కడపకు చేరిన 'కేతు' భౌతికకాయం

- నేడు రంగశాయిపురంలో అంత్యక్రియలు

కేతు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న సాహితీవేత్తలు, అధికారులు, నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

సాహితీ మకుటం, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కేతు విశ్వనాథరెడ్డి భౌతికకాయం ఒంగోలు నుంచి కడప సింగపూర్ టౌన్‌షిప్‌లోని ఆయన స్వగృహానికి మంగళవారం చేరుకుంది. అభిమానుల సందర్శనార్థం బుధవారం ఉదయం ఏడు గంటలకు వరకు భౌతికకాయాన్ని అక్కడే ఉంచి, అనంతరం కేతు సొంత గ్రామమైన ఎర్రగుంట్ల మండలం చిలంకూరు దగ్గరలోని రంగశాయిపురం గ్రామానికి తరలించి, అక్కడే దహన సంస్కారాలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. పలువురు సాహితీ వేత్తలు, పలు పార్టీలకు చెందిన నాయకులు కేతు భౌతికకాయం వద్ద ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ కడప డివిజన్ అధ్యక్షులు అవదానం శ్రీనివాస్, కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు. ఎపి ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రామమూరి నాయుడు ఆధ్వర్యంలో కేతు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేతుకు నివాళులర్పించడానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ బుధవారం కడపకు రానున్నారు.

మహా కుంభాభిషేకం వాయిదాపై జోక్యం చేసుకోలేం : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

శ్రీశైలం దేవస్థానంలో ఈ నెల 25 నుంచి 31 వరకు మహా కుంభాభిషేకాన్ని నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేయలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ కార్యక్రమాన్ని వాయిదా వేయడాన్ని సవాల్ చేస్తూ సంగాల సాగర్ దాఖలు చేసిన పిల్‌ను జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్, జస్టిస్ ఎవి రవీంద్రబాబుతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. ముందుగా నిర్ణయించిన తేదీల్లోనే నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పింది. కార్తీక మాసంలో భక్తుల రద్దీ చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి అప్పుడు కూడా నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వలేమని వెల్లడించింది. మహా కుంభాభిషేకాన్ని నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లకు ఎంత ఖర్చు చేశారో, ఎందుకు వాయిదా వేశారో, ఎవరి సూచనలకు అనుగుణంగా వాయిదా వేశారో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని దేవాదాయ శాఖ కమిషనరు, ఆలయ ఇఒలను ఆదేశించింది. ప్రభుత్వ ప్లీడర్ రజిని రెడ్డి స్పందిస్తూ.. తీవ్ర ఎండల కారణంగా వాయిదా వేయాల్సి వచ్చిందన్నారు. అనంతరం విచారణను హైకోర్టు వాయిదా వేసింది. తగిన ఉత్తర్వులు ఇస్తామని ప్రకటించింది.

జర్నలిస్టులపై దాడి తగదు

- అవినాష్ రెడ్డి అనుచరులపై హత్యాయత్నం కేసు పెట్టాలి
- ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా, అడిషినల్ ఎస్‌పికి వినతి

కర్నూలు అడిషనల్ ఎస్‌పి ప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్/క్రైమ్

ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేస్తారన్న సమాచారంతో అక్కడకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై అవినాష్‌రెడ్డి అనుచరులు కొట్టి గాయపరచడాన్ని నిరసిస్తూ ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మంగళవారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బసప్ప, నగర అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన జరిగిన ధర్నాకు సిపిఎం కర్నూలు, నంద్యాల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కెవి నారాయణ, ఎ.నాగరాజు, సిపిఐ జిల్లా నాయకులు జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా, జనసేన రాష్ట్ర నాయకులు చింత సురేష్ బాబు, బిఆర్ఎస్ కర్నూలు కన్వీనర్ మల్లికార్జున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలులో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేలా ఎంపి అనుచరులు వ్యవహరిస్తుంటే పోలీసులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడి చేసిన అవినాష్‌రెడ్డి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, నగర ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, సీనియర్ జర్నలిస్ట్ పానుగంటి చంద్రయ్య, ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ఎంయు.వినయ్ కుమార్ తదితరులు కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం ఆడిషినల్ ఎస్‌పి డి.ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అడిషినల్ ఎస్‌పి ప్రసాద్ స్పందిస్తూ డిఎస్‌పి స్థాయి అధికారితో ఓ కమిటీ వేసి విచారణకు అదేశించేలా ఎస్‌పికి విన్నవించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఎఫ్‌డిఐల్లో 16% పతనం

న్యూఢిల్లీ : గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో భారత స్థూల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 16.3 శాతం పతనమై 71 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని ఆర్‌బిఐ గణంకాలు వెల్లడించాయి. ఇంతక్రితం ఏడాదిలో 84.8 బిలియన్ డాలర్ల ఎఫ్‌డిఐలు చోటు చేసుకున్నాయి. ఇదే సమయంలో 38.6 బిలియన్ డాలర్లుగా ఉన్న నికర ఎఫ్‌పిఎలు.. 2022-23లో 28 బిలియన్లకు పడిపోయాయని ఆర్‌బిఐ తన తాజా మాసం బులిటెన్‌లో వెల్లడించింది. తయారీ రంగం, కంప్యూటర్ సర్వీసెస్, కమ్యూనికేషన సర్వీసెస్‌లో అధికంగా ఎఫ్‌డిఐలు పడిపోయాయి. అదే విధంగా అమెరికా, స్విట్జర్లాండ్, మారిషస్ నుంచే వచ్చే పెట్టుబడుల్లోనూ తగ్గుదల చోటు చేసుకుంది. గతేడాది సెమీకండక్టర్ పరిశ్రమలో అత్యధికంగా 26.2 బిలియన్ల ఎఫ్‌డిఐలు వచ్చాయి. పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న చొరవకు అనుగుణంగానే పెట్టుబడులు వస్తున్నాయని ఆర్‌బిఐ పేర్కొంది. గడిచిన ఏప్రిల్‌లో విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ)లు ఈక్విటీ సెగ్మెంట్‌లో 1.9 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టారు.

విక్రయ నోటీసు

మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ సోమేశ్వర నిలయం, 1వ అంతస్తు, హౌ.నం.6-3-841/46(ఎస్ఆర్‌టి-45), సిఐబి కాలనీ, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, ఇండియా.

ఇ-వేలం నోటీసు

దివాలా మరియు దివాలా కోడ్ 2016 కింద

వైడ్ ఆర్డర్ తేది 30 నవంబర్, 2018న గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ నియమించిన లిక్విడేటర్ రంగారావు దోరడ్ల ద్వారా ఇ-వేలం ప్రక్రియ ద్వారా మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో) ఆస్తుల విక్రయం కోసం నోటీసు
ఆసక్తిగల బిడ్డరు వేలం వివరాలను లో ఇ-వేలం వెబ్‌సైట్ www.bankauctions.in లో అప్‌లోడ్ చేసిన కంప్లీట్ ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్‌లో చూడవచ్చు.
ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా విక్రయం జరుగుతుంది (ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో): www.bankauctions.in

వివరణ	విక్రయ పద్ధతి	తనిఖీ తేది	వేలం యొక్క తేది మరియు సమయం	రిజర్వు ధర (ఐఎన్ఆర్)	ఇఎమ్‌డి మొత్తం మరియు పత్రాల సమర్పణ గడువు	బిడ్ ఇంక్రిమెంటల్ విలువ
కంపెనీ మొత్తం	ప్రభావితం చేయు	15 జూన్, 2023న లేదా ముందు	21 జూన్, 2023న ఉ. 11.00 గం. నుండి మ. 1.00 గం. వరకు	రూ. 13.54 కోట్లు	(1) 19 జూన్, 2023న లేదా ముందు ఇఎమ్‌డి మొత్తం రూ.1.354 కోట్లు మరియు (2) 07 జూన్, 2023న లేదా ముందు పత్రాల సమర్పణ	రూ. 10 లక్షలు

1. ఇఎమ్‌డి ని ఖాతాలోకి చెల్లింపు ద్వారా లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయవచ్చు.
2. ఇ-వేలం "ఎక్కడ ఉంది" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఆధారం ఉంది" ద్వారా మాత్రమే.
3. ఆసక్తిగల దరఖాస్తుదారులు లో అందుబాటులో ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని సూచించవచ్చు లేదా లిక్విడేటర్‌కు ఇ మెయిల్ చేయవచ్చు.
4. లిక్విడేటర్ ఏ సమయంలోనైనా ఇ-వేలం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను ఆమోదించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి హక్కు కలిగి ఉంటాడు. ఎటువంటి కారణాలు చూపకుండా బిడ్‌లలో దేనినైనా తిరస్కరించే హక్కు అతనికి ఉంది.

ఇ-వేలం వివరాల కొరకు, శ్రీ. టి.జయప్రకాశ్ రెడ్డి, ఫోన్ నం.8142000064, ఇ మెయిల్: prakash@bankauctions.in లేదా లిక్విడేటర్ సంప్రదించవచ్చు. ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించి బిడ్‌ను సమర్పించవలసిందిగా అభ్యర్థించారు.

సం/- సిఎ రంగారావు దోరడ్ల,
లిక్విడేటర్,
మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
ఐబిబిఐ రిజిస్ట్రేషన్ నం.: IBBI/IPA-001/IP-P00363/2017-18/10621
ఇ-మెయిల్ ఐడి: liquidator.srkal@gmail.com, సంప్రదించాల్సిన నం.: +91 9848025125

తేది: 23-05-2023
ప్రదేశం: హైదరాబాద్

THE FEDERAL BANK LIMITED
Regd. Office: Aluva, Kerala.

ZONAL OFFICE: 1st Floor, Halcyon Complex, No.9, St Marks Road, Bangalore-560 001.
e-mail: bgrr-cpc@federalbank.co.in Phone: 080-22074610/604/613/624/625

BGRR/PvtSale/2023-24 **NOTICE FOR PRIVATE SALE OF GOLD** 23/05/2023

Notice is hereby given for the information of all concerned that Gold Ornaments pledged in the following Gold Loan accounts, with the under mentioned Branches of the Bank, which are overdue for redemption and which have not been regularized so far in spite of repeated notices, will be put for Private sale, in the respective Branches on any date after 10-06-2023 as shown below:

Br. Bhimavaram: First Floor, Viyaan Plaza, D No: 1-1-11, Vamsi Krishna Nagar, Opp. Sita Towers, JP Road, Bhimavaram, West Godavari Disrict, Andhra Pradesh-534202, Ph no. 08816 231000 :- 22796400021710,22796400024938,22796400026628,22796400027170,22796400028608, 22796400029861,22796400030265,22796400032543,22796400033285,22796400035090,22796400035181,22796400035199,22796400035280,22796400035512, 22796400035710,22796400035728,22796400036452,22796400036726,22796400037435,22796400038276,22796400038383,22796400039167,22796400039399, 22796400039498,22796400039548,22796400039563,22796400040223,22796400040272,22796400041205,22796400041445,22796400043060.

Br. Budampadu: Door No 165/A4, Near Ramalayam, Budampadu Village, Guntur, Andhra Pradesh- 522 017 :- 22486400038811,22486400045279,22486400038431.

Br. Gajuwaka: D.NO:10-3-3, Kailash Nagar, 60 Feet Road, Old Gajuwaka, Vishakhapattanam- 530 026, Ph no.0891-2709828 :- 16876100106355,16876100091359,16876400031915,16876400028325,16876400031360,16876400025396,16876400028341,16876400037144,16876400019084, 16876400019787,16876400019886.

Br. Kakinada: Ayyappa Towers(Phase II), D.No. 5-1-76, Main Road, Kakinada, East Godavari- 533 001, Ph no. 0884-2363611 :- 16266400089883,16266300002457,16266400098017,16266400098041,16266400098306,16266400098504,16266400088034,16266400085626,16266400098769, 16266400098363,16266400098371,16266300002762,16266400087804,16266400087556,16266400086384,16266400092275,16266400097738,16266400096805, 16266400096326,16266400097761,16266400097290,16266400097209,16266400097506,16266400092317,16266400086806,16266400097167,16266400096334, 16266400097183,16266300002572,16266400096813,16266400097217,16266400096359,16266400096912,16266400096904,16266400086731,16266400097159, 16266400088893,16266400083977,16266400097621,16266400097613,16266400097282,16266400096409,16266400096342,16266400098397,16266400087010, 16266400092671,16266400098108,16266400098637,16266400088752,16266400096920,16266400087663,16266400097100,16266400098058,16266400098587, 16266400096821,16266400098280,16266400096524,16266400098009,16266400097191,16266400096672,16266400097175,16266400096854,16266300002408.

Br. Nellore: Kaizan Heights, Gandhi Nagar (Near Sunday Market), Pogathotta, Nellore, Andrapradesh- 524 001 :- 16686400022743,16686400025621, 16686400026165,16686400026470,16686400028880,16686400029607,16686400029672,16686400030019,16686400031454,16686400031421,16686400027254.

Br. Vijayawada: Door No.29-7-50,Ground Floor, Ramakrishna Towers, Prakasam Road, Suryaraopet, Vijayawada- 520 002, Ph no. 0866-2436163:- 11526400080561,11526400051349,11526400081742,11526400078987,11526400064201,11526400089315,11526400078482,11526400079837,11526400088515, 11526400073046,11526400072303,11526400089570,11526400072964,11526400073053,11526400086998,11526400087095,11526400067865,11526400083474, 11526400087004,11526400079761,11526400067873,11526400083482,11526400087012,11526400080736,11526400081197,11526400084456,11526400076551, 11526400079142,11526400080181,11526400084514,11526400076569,11526400079159,11526400060795,11526400088507,11526400076585,11526400085941, 11526400059466,11526400072030,11526400076577,11526400085925,11526400055449,11526400077096,11526400061736,11526400085933,11526400083342, 11526400077104,11526400059383,11526400085909,11526400083359,11526400077112,11526400086022,11526400085917,11526400087475,11526400055068, 11526400083367,11526400085511,11526400072519,11526400055084,11526400086014,11526400087723,11526400070240,11526400086444,11526400086048, 11526400080876,11526400085966,11526400077542,11526400073103,11526400085875,11526400085974,11526400077005,11526400074614,11526400085883, 11526400086006,11526400077534,11526400059714,11526400064227,11526400085990,11526400079928,11526400089422,11526400088119,11526400070331, 11526400079910,11526400072857,11526400074176,11526400082682,11526600003132,11526400086477,11526400061850,11526400078532,11526400063914, 11526400086782,11526400071917,11526400051927,11526400069028,11526400086766,11526400071925,11526400064748,11526400081809,11526400088499, 11526400071933,11526400079803,11526400087178,11526400077484,11526400071974,11526400060845,11526400080322,11526400080785,11526400083219, 11526400060464,11526400080918,11526400053345,11526100569921,11526400060456,11526400089745,11526400090313,11526100560748,11526400071362, 11526400078979,11526400080298,11526400086451,11526400080272,11526400080280.

Br. Vijayawada/Patamata: Door.No: 59-14-1/2, Below Sankar Netralaya Hospital, Myneni Centre, Patamata, Vijayawada- 520 010, Ph no. 0866-24775442:- 14606400020077,14606400133755,14606400142137,14606400151211,14606400151831,14606400153795,14606400154116,14606400154512, 14606400155048,14606400155303,14606400155337,14606400155345,14606400155469,14606400155972,14606400156277,14606400156343,14606400156814, 14606400156988,14606400157051,14606400165641,14606400167100,14606400167654,14606400168363,14606400168488,14606400168587,14606400168983, 14606400168991,14606400169007,14606400169296,14606400169411,14606400169668,14606400169684,14606400169825,14606400169833,14606400169841, 14606400169866,14606400169890,14606400169908,14606400169916,14606400169924,14606400170047,14606400170096,14606400170104,14606400171086.

Br. Visakhapatanam: D. No: 12-1-16, Naga Chambers, Waltair Main Road, Vishakhapatnam- 530 002, Ph no. 0891-2744377 :- 12356400016970,12356400019057,12356400021384,13536400017396,12356100488503,13536400028641,13536400033807,13536400028443,12356400015972, 12356100484700,12356100472895,12356100472911,12356100488917,12356100488925,12356400018315,12356400018307,12356400014918,12356400016178, 12356400020725,12356100488271,12356400014199,12356400017630,12356400016772,12356400016780,12356400016566,12356400016764,12356400021160, 12356400019958,12356400021269,12356400021210,12356400019941,12356400021178,12356400021228,12356100458746.

Br. Atmakuru: D.No. : 3-224/15, Vijetha EM High School Road, Ganapathi Nagar, Atmakur, Guntur, Andrapradesh- 522 503 :- 22506400027942,22506400029880,22506400023990,22506400028312,22506400028163,22506400012134,22506400030839.

Br. Ananthavaram: Siri Towers, Ananthavaram Village, Thullur Mandal ,Guntur, Andrapradesh- 522 236, Ph no. 08645281128 :- 22786400018501,22786400018519,22786400017925,22786400020457.

Br. Chittoor : 20-543/2, Sri Balaji Complex, Opp. Raghava Theatre, Jailkhana Road , Mittoor, Chittoor- 517 001, Ph no.0 8572-229177 :- 16736400073467,16736400073855,16736400074028,16736400064763,16736400064771,16736400075884,16736400075892,16736400076502,16736400076783, 16736400076940,16736400077005,16736400066586,16736400066826,16736400066818,16736400077229,16736400077286.

Br. Guntur: D.No.6-14-36, 14th Lane, 1st Cross, Arundel Pet, Guntur - 522 002, Ph no. 0863-2332277 :- 16716400030485,16716400037308,16716400068667,16716400045657,16716400048255,16716400049477,16716400050558,16716400051887,16716400055367, 16716400058940,16716400058957,16716400064690,16716400064708,16716400065028,16716400066257,16716400066398,16716400066612,16716400067180, 16716400067321,16716400067339,16716400067347.

Br. Kadapa: # 21/648-1, Prasad Towers, Salf Felf Street (Old Municipal Office Road), Near Ramesh Theater, Kadapa- 516 001 :- 23246400005676.

Br. Kurnool: Plot No.14, Sy No.714/A, Nagi Reddy Revenue Colony, Beside Vijaya Hospital, Rajseswari Nagar, Kurnool- 518 002, Ph no. 0851-274331 :- 22986400000216,22986400006031,22986400006189,22986400006262229864000064O3,22986100000466, 22986400006395,22986400004523229864000065 44,22986400005512,22986400002998,22986400006080,22986400005637,22986400006866.

Br. Tirupati: D.No.6-7-587, A K Nilayam, Sripuram Colony, Iskcon Road, Tirupati- 517 507 Ph: 91-877-2231361 :- 16836400059514,16836400057369,16836400061239,16836400061452,16836400061569,16836400061577,16836400061585,16836400061593,16836400061718.

Br. Gosala: D.No. 8-149, RS No.33/2, Raja Gari layout, Kobbari Thota, Gosala Village, Penamaluru Mandal, Krishna District- 521 151, Ph.No. 08662822080:- 22636300000259,22636400043969,22636400039850,22636400036658,22636400047499,22636400036690,22636400031493,22636400048182, 22636400047903,22636400042326,22636400031824,22636400043811,22636400032657,22636400043530,22636400031485,22636400048166,22636400034877, 22636400013038,22636400044470,22636400021072,22636400028960,22636400031816,22636400044074,22636400047770,22636400020025,22636400048398.

Br. Rajahmundry: D No 35-2-1, Kepee Arcade, Kanchumarti vari Street, Opp Big Mosque, Rajamundry, East Godavari- 533 101, Ph No. 91-883-2461457 :- 13416400021906,13416400031426,13416400031632,13416400027341,13416400025246,13416400031772,13416400031798, 13416400025618,13416400027507,13416400027879,13416400032283,13416400027705.

Br. Krishnayapalem: Near Door No. 1-57, Oppo. Panchayath Office, Krishnayapalem, Mangalagiri Mandal, Guntur- 522 503, Ph No. 08645 259113 :- 22866400008874, 22866400011563, 22866400008098.

Br. Vizianagaram : Door No.19-6-10, Fort Road, Vizianagram, Andhra Pradesh- 535 002 :- 23446400001655, 23446400001689, 23446400001671, 23446400002232.

Bangalore 23-05-2023 Vice President & Zonal Head

సంపాదకీయం

సమాఖ్య స్ఫూర్తికి విఘాతం

ప్రజాస్వామ్యంపై, సమాఖ్య వ్యవస్థపై, రాజ్యాంగ మౌలిక స్వరూపంపై గతంలో ఎన్నడూ లేనివిధంగా మోడీ ప్రభుత్వం దాడులకు తెగబడుతోంది. అధికార యంత్రాంగంపై అజమాయిషీతో సహా ప్రధాన పాలనా రంగాలపై ప్రజల చేత ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వానికి ఉన్న హక్కులను పరిరక్షిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన ఏకగ్రీవ తీర్పును తుంగలో తొక్కేందుకు మొండిగా ఆర్డినెన్స్ జారీ చేయడం సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగించడమే.

మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేయడం, ఆయా పార్టీలను చీల్చి అధికారంలోకి రావడం, ఎన్నికైన ప్రభుత్వం పనిచేయకుండా గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్ల ద్వారా నిత్యం అడ్డంకులు సృష్టించడం, రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీలో చేసిన నిర్ణయాలకు సంబంధించిన బిల్లులపై సంతకాలు పెట్టకుండా ప్రతిష్టంభన సృష్టించడం, నిధులు విడుదల చేయకుండా కక్షసాధింపు చర్యలకు పాల్పడటం ... ఇలా ఎన్నో నిరంకుశ చర్యలకు పాల్పడుతూ ఉంది. 2014 వరకూ ఢిల్లీకి పూర్తిస్థాయి రాష్ట్ర ప్రభుత్వ హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వచ్చిన బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్కడి ప్రభుత్వ అధికారాలన్నీ హరించడానికి చేయని ప్రయత్నం లేదు. ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వం కంటే కేంద్ర ప్రభుత్వం నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్‌కే అధికారాలుండాలని కోరుకుంటోంది. 1991 నాటి ఢిల్లీ ప్రభుత్వ రాజధాని ప్రాంత చట్టానికి సవరణలు తీసుకురావడం ద్వారా 2021లో పాలనాపరమైన నిర్ణయాలపై ఎల్‌జికి అధికారాన్ని అప్పగించింది. 1991లో 69వ సవరణ ద్వారా రాజ్యాంగంలో చేరిన 239 ఎఎ అధికరణ ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలకు భిన్నంగా ఢిల్లీ ప్రభుత్వానికి ప్రత్యేక ప్రతిపత్తినిచ్చిందని 2018లో ఇచ్చిన తీర్పులోనూ, ఇటీవల తీర్పులోనూ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అధికారుల బదిలీలు, ఇతర సర్వీసు వ్యవహారాల గురించి 2018 తీర్పులో సుప్రీంకోర్టు ప్రత్యేకంగా చెప్పకపోయినా అంతర్లీనంగా ఉందని కేంద్రం వాదిస్తోంది. తాజా తీర్పులో ఆ వాదనకు ముగింపు పలుకుతూ... 239ఎఎ అధికరణంలోని క్లాజు (3) (ఎ) ఢిల్లీ ప్రభుత్వానికి విస్తృతాధికారాలిస్తోందని సుప్రీం స్పష్టం చేసింది. శాంతిభద్రతలు, పోలీసు వ్యవస్థ, భూసంబంధ అంశాల్లో మినహా మిగతా అన్ని విషయాల్లో ప్రజల చేత ఎన్నికైన ఢిల్లీ ప్రభుత్వానికే అధికారం ఉంటుందని విస్పష్టంగా తీర్పుచెప్పింది. ఆ మూడు అంశాలు మినహా మిగిలిన అధికారాల విషయంలో ఢిల్లీ సిఎం, మంత్రివర్గ సలహా సంప్రదింపులకు లెఫ్టినెంట్ గవర్నర్ లోబడి ఉండాలని తేల్చిచెప్పింది. ప్రజలకు అసెంబ్లీ.. అసెంబ్లీకి మంత్రులు, వారికి అధికారులు జవాబుదారులుగా ఉండాలని స్పష్టం చేసింది.

ఈ తీర్పును తుంగలో తొక్కేందుకు మోడీ సర్కారు ఈ నెల 20వ తేదీ అర్ధరాత్రి మరో ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. అధికారుల బదిలీ, పోస్టింగ్, నిఘాకు సంబంధించి లెఫ్టినెంట్ గవర్నర్‌కే సర్వాధికారాలు కట్టబెట్టింది. సిఎంతోపాటు కేంద్రప్రభుత్వం చేత నియమితులైన ఢిల్లీ చీఫ్ సెక్రటరీ, హోం మంత్రిత్వశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సభ్యులుగా ఉండే నేషనల్ క్యాపిటల్ సివిల్ సర్వీస్ అథారిటీని కేంద్రం నియమిస్తుంది. ఈ కమిటీ నిర్ణయాలు మెజారిటీ ఓటు ప్రకారం అమలవుతాయి. అంటే.. కేంద్రం నియమించిన ఇద్దరు అధికారులకు సిఎంకన్నా ఎక్కువ అధికారం ఉంటుంది. ఈ కమిటీ ప్రతిపాదనను లెఫ్టినెంట్ గవర్నర్ అంగీకరించకపోయినా, అభిప్రాయ భేదాలు వచ్చినా లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయమే ఫైనల్. రాజ్యాంగంపై ఇంతకన్నా భయంకరమైన దాడి ఉంటుందా? ఢిల్లీ అసెంబ్లీ, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ప్రజలు ఛీకొట్టినా... ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా పెత్తనం చేస్తుందా? ఐఎఎస్‌లు, గ్రూప్స్ అధికారులు మాటవినకపోతే ప్రభుత్వ విధానాలు, వాగ్దానాలు ఎలా అమలవుతాయి? ఇది రాజ్యాంగ మౌలిక సూత్రాల్లో భాగమైన సమాఖ్య విధానంపైనే దాడి. ఇది కేవలం ఢిల్లీ ప్రభుత్వం, ప్రజలకు సంబంధించిన అంశమే కాదు, రాజ్యాంగ సమాఖ్య చట్ర పరిధిని ధ్వంసం చేస్తున్నందున ప్రజలందరి సమస్య. ఈ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించేలా ఈ దుర్మార్గాన్ని జనమంతా ముక్తకంఠంతో వ్యతిరేకించాలి.

మంచి మాట

'బాలలు పెద్దవారై గొప్ప గొప్ప పనులు చేయాలి. వారు ధైర్యవంతులుగా, సాహస వీరులుగా తయారు కావాలి'.
అని మాటలలో వారితో చెబుతుండడం కన్నా...వారే సాహసవంతమైన చిన్న చిన్న పనులు చేసేటట్లు మనం ఎందుకు నేర్పకూడదు?

- గిజుభాయి,
సుప్రసిద్ధ విద్యావేత్త.

రెండు సభలు - ఒకటి అభివృద్ధికి, రెండవది ఉద్రిక్తతలకు!

అంతర్జాతీయం

ఎం. కోటేశ్వరరావు

ఏ పదజాలం వెనుక ఏమి దాగుందో తెలుసుకోలేనంత కాలం జనం మోసపోతూనే ఉంటారు అన్న లెనిన్ మాటలు పరమ సత్యాలు. అలాగే ఏ సమావేశం ఎందుకు జరిగిందో అని కూడా మనం అర్ధం చేసుకోవాల్సి ఉంది. ఒకేసారి ఆసియాలో రెండు ముఖ్య సమావేశాలు జరిగాయి. ఒకటి ప్రపంచంలో ఉద్రిక్తతలను రెచ్చగొడుతూ శాంతి, అభివృద్ధికి ముప్పు తెస్తున్న అమెరికా నేతృత్వంలోని జి7 సమావేశం 19-21 తేదీలలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగింది. రెండవది చైనాలోని షియాన్ నగరంలో మే 18-19 తేదీలలో మధ్య ఆసియా దేశాల సదస్సు. మొదటిది రాజకీయాల చుట్టూ నడిస్తే రెండవది అభివృద్ధి కేంద్రంగా జరిగింది. చైనాతో విడగొట్టుకోకుండానే నష్టాలను పరిమితం చేసుకోవాలని ఈనెల జపాన్‌లోని హిరోషిమా నగరంలో జరిగిన జి7 దేశాల శిఖరాగ్ర సమావేశం పిలుపునిచ్చింది. తన పాటకు అనుగుణంగా నృత్యం చేయించాలని ఈ బృందంతో సహా ప్రపంచ దేశాలన్నింటి మీద అమెరికా ఒత్తిడి తెస్తున్నప్పటికీ దానికి కొన్ని దేశాలు సిద్ధంగా లేవన్నది ఈ ప్రకటనలో అంతర్లీనంగా ఉన్న సందేశం. అయితే పదజాలం దానికి చెప్పే భాష్యాలు ఎలా ఉన్నప్పటికీ సమావేశం జరిగిన తీరు, ఆమోదించిన ప్రకటన చూస్తే చైనా చుట్టూ తిప్పి దాన్ని ఎలా దెబ్బతీయాలన్న దాని మీదే కేంద్రీకరించారన్న విశ్లేషణలు వెలువడ్డాయి.



'చైనా ఆర్థిక బలాత్కారం' అనే ఆరోపణ ఇటీవలి కాలంలో ఎక్కువగా ప్రచారంలో పెట్టారు. అయితే చైనా తన వస్తువులను కొనుగోలు చేయాలంటూ ఏ దేశాన్నైనా ఒత్తిడి చేసిన దాఖలాలు లేవు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ రుణాల ద్వారా అలాంటి పనిచేసిన, ఇప్పటికీ చేస్తున్నది వాటి మీద పెత్తనం చేస్తున్న ధనిక దేశాలన్నది బహిరంగ రహస్యం. తమకు లొంగని లేదా రాజకీయంగా వ్యతిరేకించే దేశాల మీద ఆర్థిక, వాణిజ్య అంశాలను ఆయుధాలుగా మారుస్తున్నది పశ్చిమ దేశాలు.

అమెరికా కోరుతున్నట్లుగా చైనాతో విడగొట్టుకొనేందుకు జపాన్, జర్మనీ, ఫ్రాన్స్ వంటి కొన్ని దేశాలు సిద్ధంగా లేవు. ఈ కారణంగానే ఆర్థిక అంశాల్లో బస్తీ మే సవాల్ అంటూ చైనా మీద తొడగొట్టకుండా అటు అమెరికాను, ఇటు ఇతర దేశాలను సంతుష్టీకరించే విధంగా ఈ పిలుపు ఉంది. 'ఆర్థికంగా చైనా ఇతర దేశాలను బలాత్కారం చేస్తోంద'న్న ఆరోపణలను ఇటీవలి కాలంలో అనేక దేశాలు పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. హిరోషిమా సమావేశాలు కూడా దాని చుట్టూ తిరిగాయి గానీ బహిరంగంగా వేలెత్తి చూపేందుకు ఎవరూ ముందుకు రాలేదు. చైనా నుంచి చేసుకొనే దిగుమతులను తగ్గించుకొని ప్రత్యామ్నాయం చూసుకోవాలని చెప్పారు. చైనా నుంచి విడగొట్టుకోవటం ఇప్పట్లో జరిగేది కాదని తెలుసు గనుకనే ప్రతి దేశం తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకొనేందుకు చూస్తుంది తప్ప చైనా ఆర్థిక ప్రగతి, అభివృద్ధిని అడ్డుకోవటం తమ ఉద్దేశ్యం కాదని వివరణ ఇచ్చుకొనేందుకు చూశాయి. దశాబ్దాల తరబడి పక్షవాత రోగి మాదిరిగా ఉన్న జపాన్‌కు చైనాతో వాణిజ్య సంబంధాలు ఎంతో అవసరం. గత సంవత్సరం జపాన్ చైనాకు 189 బిలియన్ డాలర్ల మేర ఎగుమతులు, 145 బి.డాలర్ల దిగుమతులు చేసుకుంది. నష్టాలను తగ్గించుకోవటం అంటే అవసరమైన వస్తువుల కోసం ఒక దేశం మీద ఆధారపడకుండా చూసుకోవాలన్నది అమెరికా వైఖరి అని జో బైడెన్ చెప్పాడు. చైనాలో పెట్టుబడులతో ముప్పు కూడా ఉంటుందని తెలిసినప్పటికీ తాము పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టనున్నట్లు జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షల్జ్ చెప్పాడు.

చైనాతో సంబంధాలను విడగొట్టుకోవాలని జి7 కోరుకోవటం లేదు, ఎందుకంటే అది ఎంతో కష్టం, ఇబ్బందులను కూడా తెస్తుంది, సాధ్యం కూడా కాదు-అని కునీహికో మియాకే అనే విశ్లేషకుడు చెప్పాడు. అందుకే సమావేశ ప్రకటనలో విడగొట్టుకోవటం అనే పదం బదులు ముప్పు తగ్గించుకోవటం అని చెప్పారని అన్నాడు. జి7 సమావేశం చైనా వ్యతిరేక (వర్క్‌షాప్) కసరత్తు అని చైనా పత్రిక 'గ్లోబల్ టైమ్స్' వర్ణించింది. 2021 నుంచి జి7 సమావేశాల ప్రకటనలు క్రమంగా ట్రాఫిక్ సిగ్నల్ మాదిరి మారుతూ చైనాను లక్ష్యంగా చేసుకుంటున్నాయని, ఆ బృందం పూర్తి పేరు ఏడు పారిశ్రామిక శక్తి దేశాల బృందం అనీ, ఆర్థికంగా చేసేదేమీ లేక ఇప్పుడది ఒక చిన్న వర్క్‌షాప్‌గా పని చేస్తూ చైనా వ్యతిరేక నకిలీ ఉత్పత్తుల సామూహిక ఉత్పత్తి మీద కేంద్రీకరిస్తోందని గ్లోబల్ టైమ్స్ ఎద్దేవా చేసింది. తాజా ప్రకటనలో తైవాన్, తూర్పు చైనా సముద్రం, దక్షిణ చైనా సముద్రం, హాంకాంగ్, షింజియాంగ్, చైనా అణుశక్తి అంటూ ఇరవైసార్లు చైనా పేరును పలవరించినట్లు పేర్కొన్నది. దీనికి తోడు 'చైనా ఆర్థిక బలాత్కారాన్ని' కూడా చేర్చినట్లు పేర్కొన్నది. శిబిరాల మధ ఘర్షణలను కోరుతూ ఈ బృందం ప్రపంచ శాంతి, అభివృద్ధికి అతి పెద్ద ముప్పులలో ఒకటిగా మారినట్లు స్పష్టం చేసింది.

ఆర్థిక అంశాలకు సంబంధించి సమావేశ ప్రకటనలో మాటల గారడీ చేసినా రాజకీయాలకు వస్తే చైనా మీద దూకుడుగానే ఉన్నారు. దక్షిణ చైనా సముద్రంలో అంతర్జాతీయ ఆర్థిక నియమావళిని తిరిగి రాసేందుకు పూనుకుందని ఆరోపించాయి. సిడ్నీలో జరగాల్సిన చతుష్టయ (క్వాడ్) సమావేశాలు రద్దు కావటంతో పరువు దక్కించుకొనేందుకు హిరోషిమాకు వచ్చిన అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, భారతదేశ నేతలు ఇష్టాగోష్టిగా మాట్లాడుకున్నారు. ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీని ఆహ్వానించి జి7 సభ్యదేశాలన్నీ అతని వెనుక నిలిచాయి. సాయాన్ని పెంచనున్నట్లు ప్రకటించాయి. ఈ పరిణామాలను చూసినపుడు ఈ సమావేశం చైనా, రష్యాల మీద కేంద్రీకరించినట్లు చెప్పకనే చెప్పింది. ఈ ప్రకటనలు చేస్తుండగానే దీర్ఘకాలంగా పోరు సాగుతున్న బఖ్‌మత్ పట్టణాన్ని రష్యా తన అదుపులోకి తెచ్చుకొని ఉక్రెయిన్‌కు మద్దతు ఇస్తున్న దేశాల పప్పులు ఉడకవనే సందేశాన్ని పంపింది. గత సమావేశాలు లేదా ఇతర శిఖరాగ్ర సమావేశాలకు భిన్నంగా హిరోషిమా సభ ఒక రోజు ముందుగానే సమావేశ ప్రకటనను విడుదల చేసింది. మీడియాలో జెలెన్‌స్కీకి ప్రాధాన్యత ఇచ్చి ఈ ప్రకటనను పక్కన పడవేస్తారన్న కారణంగా ముందుగానే విడుదల చేసినట్లు కొందరు చెప్పారు. నిజానికి సమావేశం చేసే ప్రకటనలో పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా చైనా మీద కేంద్రీకరించటం తప్ప కొత్తగా చెప్పేదేమీ ఉండదని ముందుగా ఊహించిందే. దానికోసం ప్రకటన దాకా ఆగాల్సిన అవసరం కూడా లేదు. చైనా మీద ఒత్తిడి స్వరాన్ని పెంచినట్లు ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడటం, సహకరించుకోవటం లక్ష్యంగా ఏర్పడిన జి7 ఇటీవలి కాలంలో దాని కంటే ప్రపంచ రాజకీయాల మీదనే ఎక్కువగా కేంద్రీకరిస్తున్నది. ఐదు దశాబ్దాల క్రితం పురుడు పోసుకున్న ఈ కూటమి లోని దేశాలు నాడు ప్రపంచ జీడిపిలో 70 శాతం కలిగి ఉన్నాయి. ఇప్పుడు దాని విలువ నలభై శాతానికి అటూ ఇటూగా ఉంది.

అసలు జి7 ఎలా ఉనికి లోకి వచ్చిందీ క్లుప్తంగా చూద్దాం. అమెరికా, జపాన్, కెనడా, నెదర్లాండ్స్‌తో తలెత్తిన వివాదంలో ఆ దేశాలకు చమురు సరఫరాలపై నిషేధం విధిస్తున్నట్లు ఒపెక్ దేశాలు చేసిన ప్రకటన 1973లో చమురు సంక్షోభానికి దారితీసింది. దాన్నుంచి బయడపడేందుకు ధనిక దేశాల ఆలోచన నుంచి పుట్టిందే జి7. చమురు, విత్త సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ధనిక దేశాలు ఉమ్మడిగా చేసిన ఆలోచనకు ఒక రూపమే 1975లో ఏర్పడిన ఈ దేశాల బృందం. అమెరికా చొరవతో పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, బ్రిటన్ సమావేశానికి అమెరికా అధ్యక్ష భవనంలోని గ్రంథాలయం వేదిక అయింది. దాంతో నాలుగు దేశాలను గ్రంథాలయ బృందం అని పిలిచారు. తరువాత జపాన్‌ను కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. అలా అది జి5 అయింది. తరువాత ఇటలీ, కెనడాలను చేర్చుకున్న తరువాత జి7 అయింది. 1998లో రష్యా చేరి జి8గా మారింది. 2014లో ఉక్రెయిన్ ఏలుబడిలో ఉన్న క్రిమియా ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవటంతో ఆ బృందం నుంచి రష్యాను తొలగించిన తరువాత తిరిగి జి7గా మారింది. 1981 నుంచి ఐరోపా సమాఖ్య (ఇ.యు)ను శాశ్వత ఆహ్వానిత సంస్థగా మార్చారు. శిఖరాగ్ర సమావేశాలపుడు ఎవరు దేశాల అధిపతిగా ఉంటే వారు ప్రతినిధిగా హాజరవుతారు. ప్రతి సంవత్సరం ఒక సభ్యదేశ ఆతిథ్యంలో శిఖరాగ్ర సమావేశాలు జరుగుతాయి. సహజంగా ఆ దేశాధినేతలే ఏడాది పాటు అధ్యక్ష స్థానంలో ఉంటారు. తమ దేశంలో జరిగే సమావేశాలకు ఇతర దేశాలను ఆహ్వానించే స్వేచ్ఛ ఆ దేశానికి ఉంటుంది. ఈ బృందానికి ఒక కేంద్ర స్థానం లేదా శాశ్వత సిబ్బందిగానీ ఉండరు. శిఖరాగ్ర సమావేశాల్లో ఐరాసతో సహ వివిధ ప్రపంచ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. ఇప్పటి వరకు గత తొమ్మిది సంవత్సరాల్లో నరేంద్ర మోడీ నాలుగు సమావేశాల్లో పాల్గొన్నారు. అంతకు ముందు మన్మోహన్ సింగ్ పదేళ్ల కాలంలో ఐదు సార్లు అతిథిగా వెళ్లారు. ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక రంగంలో మన దేశానికి ఉన్న ప్రాధాన్యత రీత్యా మన దేశానికి ప్రతి దేశం ఆహ్వానం పలుకుతోంది. మన దేశం ఆహ్వానం అందుకోవటం నరేంద్ర మోడీ ఘనత అన్నట్లు కొందరు చిత్రిస్తున్నారు. ఆహ్వానాలు అందుకున్న తొమ్మిది దేశాలలో మనది కూడా ఒకటి తప్ప ప్రత్యేకత ఏమీ ఉండదు. ఇలా పాల్గొన్న దేశాల అధినేతలు విడి విడిగా ఇతర దేశాల నేతలను కలుసుకోవటం, వేదిక మీద ధర్మోపన్యాసాలు చేయటం తప్ప బృంద నిర్ణయాలతో ఎలాంటి ప్రమేయం ఉండదు. ఈ ఏడాది అతిథులుగా ఆస్ట్రేలియా, బ్రెజిల్, కామెరూన్, కూక్ ఐలాండ్స్, భారత్, ఇండోనేషియా, దక్షిణ కొరియా, ఉక్రెయిన్, వియత్నాం అధినేతలను ఆహ్వానించారు. పసిఫిక్ సముద్రంలో కేవలం 240 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం, పదిహేను దీవుల సముదాయం 15,040 మంది జనాభా ఉన్న ఈ దేశ అధినేతకు ప్రపంచంలో పెద్దదైన భారత అధినేతల మర్యాదలు ఒకే విధంగా ఉంటాయి. పసిఫిక్ దీవుల్లో ఉన్న చిన్న దేశాలకు ఏర్పడిన ప్రాధాన్యత కారణంగానే కూక్ ఐలాండ్స్‌కు ఆహ్వానం పలికారన్నది స్పష్టం.

ఒక దశలో ట్రంప్ ఏలుబడిలో తిరిగి రష్యాతో పాటు ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, భారత్‌లను చేర్చుకోవాలని జి11గా విస్తరించాలన్న ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి. తరువాత అది ముందుకు పోలేదు. దాని వలన చేరే దేశాలకు జరిగే మేలేమీ కనిపించకపోవటం ఒక కారణం అని చెప్పవచ్చు. అన్నింటికీ మించి అమెరికా ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే ఒక వాహనంగా అది మారింది. ధనిక దేశాల బృందం తన పూర్వపు ఆర్థిక శక్తిని తిరిగి తెచ్చుకొనేందుకు చూపుతున్న శ్రద్ధ కంటే ఇటీవలి కాలంలో చైనా వ్యతిరేక స్వరాన్ని పెంచుతున్నారంటే దాని అర్ధం ఈ బృందం అమెరికా విదేశాంగ విధాన ప్రయోజనాలకు తోడ్పడటం తప్ప వేరు కాదు. 'చైనా ఆర్థిక బలాత్కారం' అనే ఆరోపణ ఇటీవలి కాలంలో ఎక్కువగా ప్రచారంలో పెట్టారు. అయితే చైనా తన వస్తువులను కొనుగోలు చేయాలంటూ ఏ దేశాన్నైనా ఒత్తిడి చేసిన దాఖలాలు లేవు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ రుణాల ద్వారా అలాంటి పనిచేసిన, ఇప్పటికీ చేస్తున్నది వాటి మీద పెత్తనం చేస్తున్న ధనిక దేశాలన్నది బహిరంగ రహస్యం. తమకు లొంగని లేదా రాజకీయంగా వ్యతిరేకించే దేశాల మీద ఆర్థిక, వాణిజ్య అంశాలను ఆయుధాలుగా మారుస్తున్నది పశ్చిమ దేశాలు. లడఖ్ సరిహద్దు వివాదం తరువాత మన దేశంలోని సంఘ పరివార్, ఇతర చైనా వ్యతిరేక శక్తులు చైనా వస్తువులను బహిష్కరించి ఆ దేశాన్ని ఆర్థికంగా ఇబ్బంది పెట్టి మన కాళ్ల దగ్గరకు తెచ్చుకోవాలని చేసిన హడావుడి గురించి తెలిసిందే. ఊహలు, వాంఛలను బట్టి ప్రపంచం నడవదు. నరేంద్ర మోడీ సర్కార్ గత రికార్డులను బద్దలు కొట్టి చైనా నుంచి దిగుమతులను భారీగా పెంచింది. మరోవైపు చైనా నుంచి విడగొట్టుకోవాలన్న దేశాలతో యుగళగీతం ఆలపిస్తున్నారు.

షియాన్ నగరంలో చైనా, ఆరు మధ్య ఆసియా దేశాల సదస్సు రాజకీయాలతో నిమిత్తం లేకుండా అభివృద్ధి ఎజెండాతో జరిగింది. పలు ఒప్పందాలను చేసుకున్నారు. అమెరికా, ఐరోపా, మన దేశంతో చైనా జరుపుతున్న వాణిజ్య లావాదేవీల మాదిరే ఈ దేశాలతో కూడా జరుపుతున్నది. పరస్పర అంగీకారంతో పెట్టుబడులు పెడుతున్నది. కొందరు విశ్లేషకులు ఈ సమావేశాన్ని తన పలుకుబడిని పెంచుకొనేందుకు చైనా చేసిన కసరత్తుగా ఆరోపించుతున్నారు. కొన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న చోట అమెరికా అభివృద్ధి పేరుతో పాగా వేసేందుకు, రక్షణ పేరుతో తన విష కౌగిలిలో బంధించేందుకు చూస్తున్నది తెలిసిందే. అలాంటిది చైనా తన పొరుగున ఉన్న దేశాల ఆర్థిక వృద్ధికి తోడ్పడితే దాన్ని విస్తరణ కాంక్షగా వర్ణించటంలో అర్ధం లేదు. మన దేశం పొరుగున ఉన్న శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్‌లకు చేస్తున్న సాయాన్ని విస్తరణ కాంక్షలో భాగంగా చేస్తున్నామా?

★

సమస్య

పెద్దలకే మేలు...

చెలామణిలో ఉన్న రెండు వేల రూపాయల నోట్ల ఉపసంహరణకు రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. మే 23 నుంచి సెప్టెంబర్ 30లోపు తమ వద్ద రెండు వేల నోట్లున్నవారు బ్యాంకుల్లో, ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మార్చుకొనే అవకాశం కల్పించింది. అందుకు కొన్ని పరిమితులు విధించింది. క్లీన్ నోట్ పాలసీ కింద 2 వేల నోటు రద్దు చేశామంటూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. అసలు క్లీన్ పాలసీ అంటే ప్రజలకు మంచి నాణ్యమైన నోట్లు అందుబాటులోకి తేవడం కదా. మరి ఉన్న నోట్లను రద్దు చేస్తూ ఆకస్మిక ప్రకటనలెందుకు? కాలం అన్ని రకాల గాయాలను మాన్పుతుందంటారు. కానీ మన ప్రధానమంత్రి చేసిన గాయం మాత్రం రాచపుండై కాలం గడిచేకొద్దీ రెచ్చుతోంది. దానిపై మళ్లీ కారం చల్లే పనిని ఆర్బీఐకి అప్పగించింది.

ప్రధానమంత్రి నరేంద్రమోడీ 2016లో చేసిన నోట్ల రద్దు ప్రకటన భారత ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసింది. చెలామణిలో ఉన్న రూ.500, 1000 నోట్లు రద్దు చేస్తున్నట్టు హడావిడిగా మోడీ ప్రకటించారు. అనంతరం రూ.2000 నోట్లను తెచ్చింది. ఇప్పుడు దానిని కూడా నేటి నుంచి ఉపసంహరించు కుంటున్నట్టు ప్రకటించింది. దేశీయంగా ప్రస్తుతం చెలామణిలో ఉన్న రూ.3.62 లక్షల కోట్ల విలువైన రెండు వేల రూపాయల నోట్లలో ఎనభై శాతం అతి కొద్ది మంది చేతుల్లోనే ఉన్నట్టు అంచనా. అందులో సింహభాగం అక్రమ లావాదేవీలకే ఉపయోగ పడుతున్నాయన్న నీతి ఆయోగ్ మాజీ ఉపాధ్యక్షులు అరవింద్ పనగడియా వ్యాఖ్యలు బడాబాబుల బాగోతాలకు అద్దం పడుతున్నాయి.

ప్రధాని చెప్పినట్టు డిజిటల్ లావాదేవీలు గనుక పెరిగితే వాస్తవంలో కాగితపు కరెన్సీ చెలామణి తగ్గిపోవాలి. కానీ జరిగింది ఏమిటి? 2016లో పెద్ద నోట్ల రద్దు జరిగిన రోజుకు నాలుగు రోజుల ముందర చెలామణిలో ఉన్న కాగితపు కరెన్సీ మొత్తం విలువ 17.74లక్షల కోట్ల రూపాయలు. కాగా, 2022 డిసెంబర్ 23 నాటికి రిజర్వ్ బ్యాంకు గణాంకాల ప్రకారమే ఈ మొత్తం 32.42 లక్షల కోట్ల రూపాయలు. అంటే, కాగితపు కరెన్సీ స్థానంలో డిజిటల్ కరెన్సీని ప్రవేశపెట్టే లక్ష్యం, పూర్తిగా వికటించిందన్నది వాస్తవం. ఈ కాలంలో కాగితపు కరెన్సీ చెలామణి రెట్టింపైంది. మరోపక్క యూపీఐ చెల్లింపులూ, క్రెడిట్, డెబిట్ కార్డుల చెల్లింపులూ, ఆన్‌లైన్ రూపంలో జరిగే లావాదేవీలు కూడా భారీగానే పెరిగాయి. 2వేల నోట్లు నేడు సాధారణ చెలామణిలో కనబడటం లేదు. మరి ఆ నోట్లన్నీ ఏమైనట్టు? ఈ మరింత పెద్దనోటు నేడు బడాబాబులు, అవినీతి రాజకీయ నేతలూ, రియల్ ఎస్టేట్ వ్యాపారుల అవసరాల కోసం నల్లడబ్బుగా అండర్‌గ్రౌండ్‌కు వెళ్లిపోయింది. అంటే, పెరిగిపోయిన కాగితపు కరెన్సీ చెలామణిలోని సింహభాగం నేడు 'పెద్ద మనుషుల' లావాదేవీల రూపంలో లెక్కలకు చిక్కకుండా తిరుగాడుతున్నది. కాగా, సామాన్య జనం చెల్లింపులూ, లావాదేవీలూ మాత్రం బహు పారదర్శకంగా నేడు డిజిటల్ ఎకానమీలో ప్రభుత్వ జీఎస్టీ ఆదాయపు రికార్డు స్థాయి పెరుగుదలగా నమోదవుతున్నది. యు.పి ఎన్నికల వేళ హడావిడిగా పెద్దనోట్లను రద్దుచేసిన బిజెపి సర్కార్.. కర్ణాటకలో కన్ను లొట్టపోయిన తరువాత, మరో ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముంగిట ఉండగా రూ.2000 నోటును వెనుకకు తీసుకుంటున్నది. కేవలం సంపన్నుల ప్రయోజనం కోసమే ఈ నోట్లను ఇంతకాలం చెలామణిలో ఉంచారన్నది వాస్తవం. పెద్ద నోట్ల రద్దు సమయంలో భారీ ఎత్తున వస్తుందన్న గుత్తధనమంతా వైట్ మనీ అయిపోయి ఆర్థిక వ్యవస్థలో కలిసిపోలేదా? ఇప్పటికీ అటువంటి దొడ్డిదార్లు తెరుచుకొని ఉంటాయనడంలో సందేహం అక్కర్లేదు. 2 వేల నోట్లను బ్లాక్‌లో విక్రయిస్తున్నారని, దొంగ సొమ్ము దాచుకోడానికి, ఉగ్రవాదులకు సాయం చేయడానికి వాటిని ఉపయోగిస్తున్నారని, వాటిని రద్దుచేయాలని బిజెపి ఎం.పి సుశీల్ మోడీ గత డిసెంబర్ లోనే రాజ్యసభలో డిమాండ్ చేశారు. కానీ, ఆ ఉద్దేశమే లేదని కేంద్రం పార్లమెంటుకు చెప్పింది. ఆరు నెలలు గడిచేలోపు ఉన్నట్టుండి రద్దు చేయడంలోని ఆంతర్యమేంటి?



రెండు వేల నోట్ల ఉపసంహరణ వల్ల నల్లధనం ఉన్నవారు లబ్ధి పొందకుండా కట్టుదిట్టం చేస్తామంటున్నారు. 2016లో విధించిన నిబంధనల ప్రకారం ఎక్కువ నోట్లు మార్చుకోవడానికి వీల్లేదన్నారు. ఈసారి కూడా ఒక్క విడతలో మార్చుకోగలిగిన మొత్తం ఇరవై వేలే. అలా ఎన్ని విడతలకైనా ఒక్కరోజే మార్చుకోగలగడం సంపన్నులకే ప్రయోజనం. ఇది నల్లడబ్బును వైట్‌గా మార్చుకోవడానికి ఉపకరిస్తుంది. అంతిమంగా నోట్లరద్దు ప్రధాని చెప్పిన ఏ ఒక్క లక్ష్యాన్నీ సాధించకపోగా భారత ఆర్థిక వ్యవస్థనే అధోగతిపాలు చేసిందని ఈ వాస్తవాలన్నీ రుజువు చేస్తున్నాయి.

2016లో రద్దు చేసిన నోట్లలో 99.3 శాతం రిజర్వ్ బ్యాంకుకు చేరాయి. అంటే ప్రత్యక్షంగా నల్లధనం అని తేలిందేమీ లేదు. ఇప్పుడూ నల్లధనం తగ్గే అవకాశాలు ఏమీ ఉండవు. రెండు వేల నోట్ల ఉపసంహరణ వల్ల నల్లధనం ఉన్నవారు లబ్ధి పొందకుండా కట్టుదిట్టం చేస్తామంటున్నారు. 2016లో విధించిన నిబంధనల ప్రకారం ఎక్కువ నోట్లు మార్చుకోవడానికి వీల్లేదన్నారు. ఈసారి కూడా ఒక్క విడతలో మార్చుకోగలిగిన మొత్తం ఇరవై వేలే. అలా ఎన్ని విడతలకైనా ఒక్కరోజే మార్చుకోగలగడం సంపన్నులకే ప్రయోజనం. ఇది నల్లడబ్బును వైట్‌గా మార్చుకోవడానికి ఉపకరిస్తుంది. అంతిమంగా నోట్లరద్దు ప్రధాని చెప్పిన ఏ ఒక్క లక్ష్యాన్నీ సాధించకపోగా భారత ఆర్థిక వ్యవస్థనే అధోగతిపాలు చేసిందని ఈ వాస్తవాలన్నీ రుజువు చేస్తున్నాయి. ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టిన ఎందరో ఆర్థిక నిపుణులు హెచ్చరించినా లెక్కచేయని మోడీ అంతరంగమేమిటో ఈ ఆరున్నరేళ్లుగా అనుభవాలు అవగతం చేస్తున్నాయి. ఇప్పటికైనా తప్పుదిద్దుకోవాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా ఇంకా మోసానికి తెర తీసింది. కొందరిని కొంతకాలమే మోసం చేయగలరేమో గానీ, అందరినీ అన్ని వేళలా మోసం చేయలేరనే సత్యాన్ని ఏలికలు ఇప్పటికైనా గుర్తిస్తే మంచిది.

- అనంతోజు మోహన కృష్ణ

జనవాక్యం

నమ్మకం పోతోంది

ఒక సామాన్య వ్యక్తిని హత్యానేరం కింద పోలీసులు అరెస్టు చెయ్యటానికి వస్తే "అయ్యా..పోలీసులూ! నాలుగు రోజులు ఆగండి. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాను. ఒకవేళ హైకోర్టు బెయిల్ ఇవ్వకపోతే సుప్రీం కోర్టులో వేస్తాను. అందులో కూడా బెయిల్ ఇవ్వకపోతే అంతర్జాతీయ కోర్టులో వేస్తాను. అప్పటిదాకా ఆగండి...'అని చెప్తే పోలీసులు ఊరుకుంటారా! అలా వుంది వివేకానంద హత్య కేసులో సిబిఐ వ్యవహారం. గాలి జనార్ధన రెడ్డికి, స్మగ్లర్ వీరప్పన్‌కి, డేరా బాబాకి, ఆశారామ్ బాపుకి, స్వామి నిత్యానందకు ఈ ట్రిక్ తెలియక జైళ్లకు పోయినట్లుగా ఉంది! నిత్యానంద అయితే దేశం వదలిపోయి ప్రత్యేక దేశం ఏర్పరచుకున్నాడు. ఇపుడు వివేకనంద హత్యానేరం కేసులో సిబిఐ ఎందుకు ఇంత దిగజారి వ్యవహరిస్తోంది? వ్యవస్థలు ఈ రకంగా దిగజారితే భవిష్యత్తులో వీటిపై నమ్మకం పోతుంది. సాక్షాత్తు జిల్లా ఎస్పీ ...అవినాష్ రెడ్డి అరెస్టు విషయంలో చేతులెత్తేయడం ప్రజలకు ఏ రకమైన సంకేతాన్ని అందిస్తోంది? ప్రాణాలకు తెగించి డ్యూటీ చెయ్యవలసిన పోలీస్ పెద్ద ఈ విధంగా నడుచుకోవటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. పేదవారిని, దిక్కులేనివారిమీద మీ ప్రతాపం చూపిస్తారా!! ఇంకా వ్యవస్థలు నవ్వులపాలు కాకుండా ఉండాలంటే, తక్షణమే సిబిఐ వారు ఎవరికీ తల వంచకుండా, ప్రలోభాలకు లోనుకాకుండా డ్యూటీ సరిగా నిర్వర్తించాలి. అపుడే జనం వారిని నమ్ముతారు.

- నార్నె వెంకట సుబ్బయ్య

మీ వ్యాసాలను
పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

కావలి డిఎస్‌పిని సస్పెండ్ చేయాలి

● గవర్నరుకు బిజెపి ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని, కేంద్రం రాష్ట్రానికిచ్చిన రూ.10 వేల కోట్లలో రాష్ట్రంలోని ఒక్కొక్క బిసి కార్పొరేషన్‌కు రూ.10 కోట్లు వంతున నిధులు కేటాయించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు డిమాండ్ చేశారు. రాజ్‌భవన్‌లో బిజెపి ప్రతినిధుల బృందం గవర్నరు జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను మంగళవారం కలిసింది. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కావలి డిఎస్‌పి, సిఐపై ఫిర్యాదు చేశారు. తక్షణమే డిఎస్‌పిని సస్పెండ్ చేయాలని గవర్నరుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సోము వీర్రాజు మీడియాతో మాట్లాడుతూ.. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే అవినీతిపై చార్జిషీటు దాఖలకు ప్రయత్నిస్తే అడ్డుకుంటున్నారన్నారు. కావలిలో సిఎం పర్యటన నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే అవినీతిపై ఫిర్యాదు చేసేందుకు సిఎం అపాయింట్‌మెంటు ఇప్పించాలని అడిగితే పోలీసులు దాష్టీకాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు. బిసిలపై జరుగుతున్న దాడులకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 16న కర్నూలులో బిసి సామాజిక సభ నిర్వహిస్తామని, విశాఖలో ఈ నెల 28న బిసిల కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

'విత్తు' కోసం వెతుకులాట

● కొనసాగుతున్న విత్తన రిజిస్ట్రేషన్లు

● నామమాత్రంగానే స్పందన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే వర్షాలు పడుతుండటంతో రైతులు సేద్యానికి సన్నద్ధమవుతున్నారు. దుక్కులు దున్నుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో విత్తన పంపిణీకి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లను ప్రారంభించింది. రిజిస్ట్రేషన్ సమయంలోనే డబ్బులు కూడా ముందుగానే చెల్లించాల్సి ఉంటుంది. అటు వ్యవసాయ పనులకు, ఇటు విత్తన కొనుగోళ్లకు డబ్బులు అవసరమవుతుండటంతో రైతులు విత్తు కోసం వెతుకులాట మొదలు పెట్టారు.

ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రైతు భరోసా ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పోయిన సంవత్సరాల్లో అదే రకంగా ఇస్తూ వచ్చింది. గతేడాది అనంతపురం జిల్లా పరిధిలో 2,83,063 మందికి రూ.320.17 కోట్లు అందజేసింది. కాని ఈసారి ఇప్పటి వరకు రైతులకు రైతు భరోసా అందలేదు. ఈనెలలో రైతు భరోసా రైతులకు ఇచ్చి ఉంటే ఇప్పుడు విత్తన కొనుగోళ్లకు అవకాశం ఉండేది. ఎప్పుడు ఇస్తుందో అని కూడా ప్రభుత్వం ప్రకటించలేదు. బ్యాంకుల్లోనైనా రుణాలు అడదాం అంటే అవకాశం లేదు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇదివరకే తీసుకున్న రుణం ఇప్పుడు చెల్లించి రెన్యువల్ చేసుకోవడానికే రైతులు బయట అప్పు తీసుకోవాల్సి వస్తోంది. ఇప్పటికే బ్యాంకుల్లో పంటరుణాలను రెన్యువల్ చేస్తున్నారు. గతేడాది అధిక వర్షాలతో పంటలు దెబ్బతిన్నా బీమా ఏదీ రైతుకు అందలేదు. దీంతో పైసల కోసం రైతులు బయట ప్రయివేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోంది.

22,184 మంది రిజిస్ట్రేషన్

జిల్లాలో రెండు లక్షలకుపైగా రైతులుంటే అందులో పదో వంతు విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 78,245 క్వింటాళ్ల సబ్సిడీ విత్తనమివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సేకరణ ప్రక్రియను కొనసాగిస్తోంది. అదే సమయంలో విత్తనం అవసరమైన రైతులను రిజిస్ట్రేషన్ చేసుకోమ్మని చెప్పింది. ఇప్పటి వరకు జిల్లాలో 22,184 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 19,601 క్వింటాళ్ల విత్తనం వీరికి సరిపోతుంది. ఈనెల 25 తేదీ నుంచి విత్తన పంపిణీని ప్రారంభిస్తామని ఒకవైపు అధికారులు చెబుతున్నారు. విత్తన కొనుగోళ్లకు రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. విత్తన కొనుగోళ్లకు ముందుగా డబ్బులు చెల్లించేందుకు ఆర్థిక సమస్యలు కారణమయితే... విత్తన నాణ్యత్యపైనా రైతుల్లో సందేహాలున్నాయి. దీంతో ప్రభుత్వమిచ్చే సబ్సిడీ విత్తనం కొనుగోలుకు వెనుకడుగు వేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ప్రజాశక్తి- గంట్యాడ (విజయనగరం జిల్లా)

మండలంలోని లక్కడాం గ్రామానికి చెందిన కిలపర్తి రామకృష్ణ (33) కరెంట్ షాక్ తగిలి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. గంట్యాడ ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం మృతుడు తన ఇంట్లో మోటారు చెడు పోవడంతో బాగు చేస్తానని వెళ్లి మోటార్ ను పట్టుకోవడంతో కరెంట్ షాక్ తగిలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కుటుంబీకులు 108 వాహనంలో విజయనగరం తిరుమల హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడు విశాఖపట్నం ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ తన స్వగ్రామంలో జరుగుతున్న పండుగకు వచ్చి ఇలా మృత్యువాత పడడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి తండ్రి నారంనాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంట్యాడ పోలీసులు కేసు నమోదు చేసి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

విశాఖ పోర్టు రికార్డు ప్రగతి

● 73.73 మిలియన్ టన్నుల రవాణాతో కొత్త చరిత్ర

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

2022-23 ఆర్థిక సంవత్సరంలో విశాఖపట్నం పోర్టు అథారిటీ 73.73 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసి చరిత్ర సృష్టించింది. తూర్పు తీరంలో రెండో స్థానంలో నిలిచి తన విశిష్టతను చాటుకుంది. ఏడు శాతం వృద్ధి సాధించడంతోపాటు విశాఖపట్నం పోర్టు చరిత్రలో అత్యధిక సరుకు రవాణా రికార్డును నెలకొల్పింది. ఈ మేరకు పోర్టు తాజా నివేదికను మంగళవారం వెల్లడించింది. వైజాగ్ పోర్టు 2022-23 ఆర్థిక సంవత్సరంలో స్టీమ్‌కోల్, క్రూడ్ ఆయిల్, కుకింగ్ కోల్, ఎరువుల సరుకు రవాణాలో వృద్ధి నమోదు చేసింది. ట్రాఫిక్ విభాగానికి సంబంధించి గత ఏడాది సెప్టెంబర్ 25న వెస్ట్ క్యూ-1 బెర్త్‌లో ఫెర్రో మాంగనీస్ స్లాగ్‌ను ఎంవిఎస్‌జె స్టార్ నౌక నుంచి పోర్టులో దించారు. అక్టోబర్ 16న ఈస్ట్ క్యూ-7 బెర్త్ నుంచి హై కార్బన్ ఫెర్రో మాంగనీస్‌ను ఎంవి ఆలమ్ సయాంగ్ నౌకలోకి ఎక్కించారు. డిసెంబర్ 2022 నుంచి బేబీ కేప్ (260 మీటర్ల పొడవు, 43 మీటర్ల వెడల్పు) వెస్సల్స్ ఇన్ హార్బర్‌లోకి వచ్చే విధంగా ఆధునీకరణ పనులు చేపట్టారు. రూ.151 కోట్లతో పోర్ట్ ఆధునీకరణ పనులు చేపట్టారు. పోర్టును లాండ్ లార్డ్ పోర్టును చేయడంలో భాగంగా రూ.655 కోట్ల విలువైన మూడు పిపిపి ప్రాజెక్టు పనులను అప్పగించారు. మరో రెండు ప్రాజెక్టులు అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉన్నాయి. ఇంకా పలు ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నట్టు అధికారులు తెలిపారు.

మందుబాబుల వీరంగం

ప్రజాశక్తి- బొబ్బిలి (విజయనగరం జిల్లా)

మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నారు. రోడ్ల పక్కన, పంట పొలాల్లో మద్యం సేవించి ఖాళీ మద్యం సీసాలను పంట పొలాల్లో పడేస్తున్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెరువు గర్భాలలో కూడా మద్యం సేవించి ఖాళీ సీసాలను చెరువులలో పడేస్తున్నారు. చెరువులలో ఖాళీ సీసాలు పడేయడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది మందుబాబులు ఖాళీ సీసాలను పంట పొలాలు, చెరువులలో పడేయడంతో వ్యవసాయ పనులు చేసే సమయంలో రైతులు, చేపలు వేటాడే సమయంలో మత్స్యకారుల కాలుకు గాజు పెంకులు గుచ్చేయడంతో గాయపడుతున్నారు. బహిరంగ మద్యపానంను నివారించాలని రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు. పంట పొలాలు, చెరువులలో మద్యం సీసాలు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

10 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి- శృంగవరపుకోట (విజయనగరం జిల్లా)

పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు వెళ్లే రహదారిలో ఓ వ్యక్తి నుంచి 10 కేజీల గంజాయిని పట్టుకున్నామని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం పట్టణంలోని రైల్వే స్టేషన్ కి వెళ్లే రహదారిలో అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలానికి చెందిన వంతల ఆనందరావు అనే వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తున్నాడు. దీంతో, పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్కడికి చేరుకొని అతని బ్యాగ్ పరిశీలించగా, అందులో పది కేజీల గంజాయి ఉంది. కేసు నమోదు చేసి ఆయనను రిమాండ్‌కు తరలించారు.

మూగజీవికి అంతిమ సంస్కారాలు

వెటర్నరీ వైద్యులపై న్యాయపోరాటం

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

పెంపుడు కుక్క మరణాన్ని జీర్ణించుకోలేని ఓ యజమాని అచ్చం మనిషికి నిర్వహించే అంతిమయాత్రలాగానే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సంఘటన తిరుపతిలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు..తిరుపతి శ్రీనివాసపురంలోని బ్లిస్ హోటల్ సమీపంలో నివసిస్తున్న తాళ్లపాక దాము కొంత కాలంగా డాల్ఫేయన్ జాతికి చెందిన ఓ కుక్కను పెంచుకుంటున్నాడు. నెల వారీ వైద్య పరీక్షల్లో భాగంగా ఇటీవల వెటర్నరీ ఆస్పత్రిలో పని చేసే అటెండరు టి.అయ్యోరయ్య... దాము ఇంటికి వెళ్లి కుక్కకు ఇంజక్షన్ వేశాడు. రెండు రోజుల తర్వాత వెనక రెండు కాళ్లు పని చేయకపోవడంతో పాటు కుక్క రంగు మారింది. దీన్ని గమనించిన యాజమాని తిరిగి వెటర్నరీ ఆస్పత్రికి తీసుకెళ్లాడు.

అక్కడ వైద్యులు కుక్కను పరిశీలించి, దీనికి రాబీస్ వ్యాధి సోకిందని, పైగా క్యాన్సర్ ఉందని, దీన్ని ఎవ్వరు తాకవద్దని, ఈ కుక్కను మెరిసీ కిల్లింగ్ చేయాలని సూచించారు. వారి ధోరణి పట్ల అనుమానం వచ్చిన యాజమాని అందుకు నిరాకరించి, కుక్కను తీసుకుని చెన్నయ్‌లోని ఓ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పలు పరీక్షలు చేసి, కుక్కకు వేసిన ఇంక్షన్ వికటించి ఇలా అయ్యిందని తెలిపారు. వైద్యులు ఇచ్చిన రిపోర్టుతో జిల్లా కలెక్టరుకు, తిరుపతి ఎంపికి, ఈస్టు పోలీసు స్టేషన్ సిఐకు వెటర్నరీ వైద్యులు, సిబ్బంది, ఆ కళాశాల డీన్ తదితరులకు యాజమాని ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టరు విచారణ చేయాలని ఆదేశించారు. మంగళవారం ఉదయం కుక్క మరణించింది. కుక్క మృతదేహాన్ని బాడీ ఫ్రీజర్‌లో ఉంచి బంధువులకు సమాచారం ఇచ్చారు. కుక్క మృతి విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, పోస్టుమార్టం నిమిత్తం కుక్క మృతదేహాన్ని వెటర్నరీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి, యజమానికి అప్పగించారు. ఊరేగింపుగా అంత్యక్రియలు నిర్వహించి, దహన సంస్కారాలు నిర్వహించారు. పోస్టుమార్టం రిపోర్టుతో న్యాయపోరాటానికి దిగుతానని యాజమాని ప్రకటించడం గమనార్హం.

టిడిపిలో ఆధిపత్యపోరు

● **వివాదంగా మారిన కిమిడి అసహనం**

ప్రజాశక్తి- విజయనగరం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీలో ఆధిపత్య పోరు కొనసాగుతోంది. ఇటీవల అశోక్ బంగ్లాలో జరిగిన ఎన్‌టిఆర్ శతజయంతోత్సవాల్లో మరోసారి బయటపడింది. చిలికిచిలికి గాలివానగా మారి పార్టీలో విభేదాలకు దారితీయడంతో సంఘటనపై పార్టీ హైకమాండ్ ఆరా తీస్తున్నట్టు సమాచారం. నివేదిక సమర్పించాలని కూడా కోరినట్టుగా తెలుగు తమ్ముళ్లలో ప్రచారం జరుగుతోంది. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 20న జిల్లా పార్టీ కార్యాలయం (అశోక్ బంగ్లా)లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు.

దీనికి విజయనగరం పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు సుమారు వందమంది కార్యకర్తలు, నాయకులతో వచ్చారు. వేదికపైకి అతిథులను ఆహ్వానించిన పార్టీ నాయకులు కనకల మురళీమోహన్ ఎచ్చెర్ల నియోజకవర్గం తరుపున కలిశెట్టిని ఆహ్వానించారు. దీంతో, అప్పటికే వేదికపై ఉన్న మాజీ మంత్రి కిమిడి కళావెంకటరావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అతన్ని ఎలా? ఎందుకు పిలుస్తున్నారంటూ వేదికపై నుంచే తీవ్ర ఆగ్రహం వక్తం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జునను కూడా ఇదేనా పద్ధతి అంటూ ప్రశ్నించారు. వేదికపై అసహనంతో ఊగిపోవడంతో నాయకులు అవాక్కయ్యారు. దీంతో, కలిశెట్టి వేదికపైకి రాలేదు. అనంతరం కొనసాగిన సభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు మాట్లాడుతూ తలకు రంగురాసుకుంటే వయసు తగ్గినట్టు కాదు... పార్టీ పుట్టుక నుంచీ ఉన్న వారు కొత్తవారికి కూడా అవకాశాలు ఇవ్వాలి' అంటూ చమత్కరించారు. దీంతో, సభలో ఇది చర్చనీయాంశంగా మారింది.

ఈ విషయం పార్టీ ఇంటెలిజెన్సీ ద్వారా హైకమాండ్‌కు తెలియడంతో దీనిపై నివేదిక ఇవ్వాలంటూ ఆదేశించినట్టు సమాచారం. కళా వెంకటరావు సీనియర్ నేత. పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పనిచేశారు. కలిశెట్టి ఉత్తరాంధ్ర పార్టీ శిక్షణా కేంద్రం నడిపారు. ఈ క్రమంలో చంద్రబాబు, లోకేష్‌తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఇటు అశోక్ అనుచరుడుగా ఉన్నారు. నియోజకవర్గంలోనూ పార్టీ కార్యక్రమాలను చురుగ్గానే నిర్వహిస్తున్నారు. దీన్ని కళా ఓర్వలేకపోతున్నారని కలిశెట్టి అనుచరుల విమర్శ. కళాతో పోలిస్తే కలిశెట్టి స్థానం ఎంత? అన్నది కిమిడి అనుయాయుల వాదన. ఈ అంతర్గతపోరే నిండు సభలో కళావెంకటరావు అసహనానికి కారణమని పలువురు విశ్లేస్తున్నారు. దీన్ని అధిష్టానం ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

KVB Karur Vysya Bank
Smart way to bank

చింతలపూడి బ్రాంచ్, 169-2. జి.బి.సి. రోడ్, మెయిన్ రోడ్, చింతలపూడి గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా, ఆంప్ర, ఫోన్:08643-241057, 0863-241058

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది.30.05.2023 అనగా మంగళవారం మధ్యాహ్నం 3.00 గం॥ల నుండి** మా బ్రాంచి ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షరతులు నిబంధనలు : 1) వేలంలో పాల్గొనదలచినవారు ఋణ మొత్తమునకు **రూ.10,000/-** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును. 9) వేలం ద్వారా వచ్చు సొమ్ము బాకీ మొత్తానికి సరిపోనియెడల మరి ఎటువంటి నోటీసు ఇవ్వకనే మీ పైన తీసుకొను చట్టపరమైన చర్యలన్నింటికీ మీ సొంత ఖర్చులపై తీసుకొనగలమని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఖాతా నెం.లు	ఋణగ్రస్తుని పేరు	బకాయి మొత్తం	బంగారం స్థూల బరువు గ్రా॥లో
మెస్సర్స్ లక్ష్మీ యజ్ఞ సాయి ఎలక్ట్రికల్ వర్క్స్, వారి 482428000000270 ఓడి ఖాతా యొక్క బకాయి ఋణము తీరని కారణంగా బ్యాంకు వారికి గల లీన్ హక్కు ప్రకారం 482490200000121, 482495200004160 ఖాతాలలోని బంగారు ఆభరణములను వేలము వేయుటకు నిర్ణయించినారు.	మరుపూడి సీతారామయ్య	రూ.11,09,653.32	167.1 గ్రా॥లు
		రూ.6,24,632.00	203.7 గ్రా॥లు
		రూ.6,94,876.00	

తేది : 23.05.2023, ప్రదేశం : చింతలపూడి — సం/- అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, చింతలపూడి

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ఏలూరు రోడ్డు బ్రాంచ్, # 29-5-21, చెరుకుపల్లి వారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520002, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, ఫోన్: 0866-2439388, Email: elukri@bankofbaroda.com

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ఏలూరు రోడ్డు బ్రాంచ్, విజయవాడ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి సంబంధిత ఋణగ్రహీతలు, హామీదారులు, తనఖాదారులకు క్రింద తెలియజేసిన మొత్తములు చెల్లించవలసినదిగా దిగువ ఇవ్వబడిన తేదీలలో **ఏలూరు రోడ్డు బ్రాంచ్, విజయవాడ** యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసు జారీ చేసినారని మీ అందరూ గమనించగలరు.

అటు తర్వాత, **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఏలూరు రోడ్డు బ్రాంచ్, విజయవాడ**కు చెల్లించవలసిన బకాయిలకు సంబంధించి చట్టంనకు లోబడి 13(4) విభాగం నియమావళి పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులను **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి **లాంఛనాత్మక స్వాధీనత** తీసుకోవటమైనది మరియు **SARFAESI** చట్టం పరిధిలో ప్రాంతీయ భాష మరియు ఇంగ్లీషు వార్తా పత్రికలలో ఆయా తేదీలలో సదరు స్వాధీనతా ప్రకటన కూడా ప్రచురించటమైనది.

కనుక, చట్టంనకు లోబడి మరియు అందలి రూల్సు యొక్క నియమావళి ననుసరించి, అమ్మకమునకు ముందుగా దిగువ వివరించిన సంబంధిత తేదీలలో పూర్తి బకాయి మొత్తములు చెల్లించవలసినదిగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 యొక్క 8(6) నిబంధన క్రింద నేను 30 రోజుల నోటీసు కూడా పంపటమైనది.

మీ అందరికి ఈ నోటీసు తేదీ నుండి 30 దినములలోగా దిగువ తెలిపిన పూర్తి బకాయి మొత్తమును + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి ఆవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : శ్రీ సునీల్ కుమార్ బాపట్ల, తండ్రి :లేటు శ్రీ బాపట్ల దాస్, డి.నెం.19-7-6/2, ఆర్.కె. నిలయం, కంసాలిపేట మెయిన్ రోడ్డు, విజయవాడ - 520001.

డిమాండ్ నోటీసు తేది 13(2)	స్వాధీనత నోటీసు తేది 13(4)	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది 13(4)	రూల్ 8(6) నోటీసు
10-10-2022	20-02-2023	26-02-2023	తేది:04-05-2023

తేది.30.04.2023 నాటికి బకాయి మొత్తం: హౌసింగ్ లోన్ - 58990600000268నకు రూ.48,60,694.68 పై (అక్షరాల నలభై ఎనిమిది లక్షల అరవై వేల ఆరు వందల తొంభై నాలుగు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి.
ఎస్ఓడి అకౌంట్ - 37030400000097 నకు రూ.5,99,598.61 పై (అక్షరాల ఐదు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల తొంభై ఎనిమిది రూపాయల అరవై ఒక్క పైసలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి.
ఫెస్టివల్ అడ్వాన్స్ - 75520600005025 నకు రూ.52,710/- (అక్షరాల యాభై రెండు వేల ఏడు వందల పది రూపాయలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి.
ఫెస్టివల్ అడ్వాన్స్ - 72650600004498 నకు రూ.66,900/- (అక్షరాల అరవై ఆరు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే) + ఇంకా విధించని వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్థి వివరములు: కృష్ణాజిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ & మండలం, గొడవర్రు గ్రామం & గ్రామ పంచాయితీ, సర్వే నెం.334/7, ప్లాట్ నెం.50, సమీప డోర్ నెం.7-91లోని 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల విస్తీర్ణంలో క్రింది అంతస్తుతో గల ఆర్‌సిసి భవనం అన్నీ సదుపాయాలు మరియు అన్నీ ఈజుమెంట్ హక్కులతో కలదు. **హద్దులు: తూర్పు:** 33 అ॥ల వెడల్పు రోడ్డు - 30 అ॥లు, **దక్షిణం:** ప్లాట్ నెం.49 - 45 అ॥లు, **పడమర:** ప్లాట్ నెం.31 - 30 అ॥లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.31 - 45 అ॥లు.,

తేది : 23-05-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు రోడ్ బ్రాంచ్, విజయవాడ — బ్యాంక్ ఆఫ్ బరోడా

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance

రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
బ్రాంచి ఆఫీసు : సుప్రియ టవర్స్, 1వ అంతస్థు, డోర్ నెం. 5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ -522002

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్తి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేర్లు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	కాళ్ల మురళి బాబు (రుణగ్రహీత), కల్లా మాల్యాద్రి (సహ-రుణగ్రహీత), LHGTR00001411743	డోర్ నెం 60-7-308, మాచిరాజీ వారి వీధి పాత గుంటూరు, రామాలయం దగ్గర, 158, గుంటూరు-522001. సరిహద్దులు- ఉత్తరం: జె శ్రీనివాసరావు ఆస్తి, దక్షిణం: ఇతరుల ఆస్తి, తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, పశ్చిమం: చిన్ని గురవయ్య సత్యం రామయ్య ఆస్తి./ స్వాధీనత తేది -20-మే-23	12-12-2022 Rs. 30,57,102/-	గుంటూరు-బి
2.	పువ్వాడ మోహిని (రుణగ్రహీత), చలువాది మధు వెంకట నాగ స్వామి (సహ-రుణగ్రహీత), LHGTR00001445593	డోర్ నెం.8-6, బొంతపాడు, ఏటుకూరు, గుంటూరు, పదవీకాలం: 486 డోర్ నం. 279-2, గుంటూరు 522004. సరిహద్దు- ఉత్తరం: ఆవుల సాంబ్రాజ్యమ్మ, దక్షిణం: కొంక రామ కృష్ణ, తూర్పు: 4 అడుగుల వెడల్పు నడక మార్గం, పశ్చిమం: ముప్వా రోశయ్య./ స్వాధీనత తేది -20-మే-23	12-12-2022 Rs. 23,58,506/-	గుంటూరు-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: మే 24, 2023 — ఆదీకృత అధికారి,
ప్రదేశం: గుంటూరు — ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్

(గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డు ఆఫీసు: కెయంఆర్ టవర్స్, 8వ అంతస్తు, హర్రింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
Tel : +91 44 4564 4000 | Fax: +91 44 4564 4022

IDFC FIRST Bank

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ రుణాలను పొంది యున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతల రుణాలకు వారి సంబంధించిన ఆస్తుల తాకట్టు ద్వారా హామీగా చూపబడినవి. ఆ విధంగా వారు సంబంధిత రుణ ఒప్పందాల నియమ& నిబంధనలు పాటించుటలో ఇర్రెగులర్ అయినందున, వారి రుణాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కి వారిచే బాకీయున్న మొత్తాలు దిగువ పట్టికలో మరింత స్పష్టంగా వివరించబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాలను తదుపరి వడ్డీతో వర్తించబడును మరియు దానిని వారి సదరు తేదిల నుండి వర్తించు ఒప్పంద రేటు ప్రకారం చెల్లించవలెను.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణం రకం	రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలపేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం బాకీపడిన మొత్తం	ఆస్తి చిరునామా
1	10041493243	భారత్ బ్యాంకింగ్ ఓవర్‌డ్రాఫ్ట్ సెక్యూర్డు	1. మెసర్స్ అమరావతి ఫ్యాషన్ షాపింగ్ మాల్ 2. ముప్పల అనిల్ కుమార్ 3. ముప్పల వేణు మాధవి 4. భావన స్వరూప రాణి 5. భావన శ్రీనివాస రావు	17.04.2023	INR 47,38,578.18/-	**ఆస్తి-1:** గోపాల్ క్రిష్ణ టాకీస్ రోడ్ ప్రక్కన, మంగళగిరి మండలం & మున్సిపాలిటీ, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్దడల ఆర్ఎస్ నెం.256, డోర్ నెం.7-379, బిల్డింగ్ మరియు షెడ్‌తోసహా 145.2చ.గ.ల (121చ.గ.ల మీ.ల) విస్తీర్ణపు నివాసిత ఇంటి యొక్క మొత్తం భాగంమరియు **సరిహద్దులు**: తూర్పు: కటారి సుబ్బరావు ఆస్తి, పడమర: కాలిదాసు ఆస్తి,, ఉత్తరం: మున్సిపల్ బజార్, దక్షిణం: మన్నెం తిరుపతమ్మ యొక్క ఆస్తి. **ఆస్తి-2:** కొలకలూరు గ్రామం, హోప్‌పేట్ గ్రామ పంచాయతీ, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర వద్దగల డోర్ నెం.323లోని తూర్పు సైడ్: 211.6అ.లు, పడమర వైపు: 211.06అ.లు, ఉత్తరంవైపు: 103అ.లు మరియు దక్షిణంవైపు 104అ.లతో ఎక 0.50సెంట్లు లేదా 2420చ.గ.ల విస్తీర్ణపు నివాసిత స్థలం యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు**: తూర్పు: దారి, పడమర: వల్లూరు శ్రీనివాస రావు స్థలం, ఉత్తరం: సోమరాతు వీరయ్య స్థలం, దక్షిణం: ఇరిగేషన్ కెనాల్ **ఐటం-2:** కొలకలూరు గ్రామం, హోప్‌పేట్ గ్రామ పంచాయతీ, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర వద్దగల డోర్ నెం.323లోని 115.5చ.గ.లు (96.57 చ.మీ.ల) విస్తీర్ణపు నివాసిత స్థలం యొక్క మొత్తం భాగం మరియు **సరిహద్దులు**: తూర్పు: నల్లూరి బిక్షపతి స్థలం, పడమర: సోమరాతు వీరయ్య స్థలం, ఉత్తరం: గుంటూరు రోడ్; దక్షిణం: భావన స్వరూప రాణి స్థలం.

మిమ్మలను ఇందుమూలంగా కోరబడునది ఏమనగా, ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా వారి సంబంధిత తేదీల నుండి దానిపై ఒప్పంద రేటుతో వడ్డీ మరియు ఇతర ఖర్చులు, చార్జీలు మొ॥న వాటితో పై పట్టికలో చూపిన వివరాల ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారికి బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడుచున్నది, విఫలం చెందినచో, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** వారి బకాయి మొత్తాలను రాబట్టుటకు ఇందు పై పేర్కొన్న తాకట్టుపెట్టిన ఆస్తులపై, SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద ప్రొసీడింగ్ ప్రారంభించెదరు. తదుపరి మీరు, అమ్మకం/ లీజు లేదా ఇతర రూపాల ద్వారా గాని సదరు సెక్యూర్డ్ అసెట్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద మీరు నిషేధింపబడినారు.

సం/- అధీకృత అధికారి
తేది: 24-05-2023 — ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
ప్రదేశం: గుంటూరు — (గతంలో ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

రీజనల్ ఆఫీస్: ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, రోడ్డు నెం.3, శ్రీనగర్ కాలనీ, బంజారాహిల్స్, హైదరాబాద్-73.
ఫోన్ : 040-23732074
ఇ-మెయిల్ : 350@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

డిమాండ్ నోటీసు
తెనాలి బ్రాంచి

వ. నెం.	
1	**ఋణగ్రహీత/హామీదారు యొక్క పేర్లు: 1) శ్రీ అకరంశెట్టి వెంకట శివ సుబ్రమణ్యం, 2) శ్రీమతి ఎ.భాగ్యలక్ష్మి** మరియు **3) శ్రీ అకరంశెట్టి నరసింహారావు, కమ్యూనికేషన్ చిరునామా:** అందరి చిరునామా: డోర్ నెం.2-15-13, వార్డు నెం.10, ప్రశాంతి ఎన్‌క్లేవ్ దగ్గర, గాంధీనగర్, నందులపేట, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522601. మీలోని నెం.1) **శ్రీ అకరంశెట్టి వెంకట శివ సుబ్రమణ్యం మెయిన్ అకౌంట్ హోల్డర్‌గా,** మీలోని నెం.2) **శ్రీమతి ఎ.భాగ్యలక్ష్మి,** మరియు మీలోని నెం.3) **శ్రీ అకరంశెట్టి నరసింహారావు** ఉమ్మడి ఖాతాదారులుగా మా **తెనాలి బ్రాంచ్** వద్ద **రూ.25,00,000/-** కొరకు **TL A/C NO. 784700160000 7501, తేది: 07.11.2019** క్రింద రుణాన్ని వినియోగించుకున్నారు. అవి **05.02.2023** న నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించడమైనది మరియు సంబంధిత పార్టీలకు **15.05.2023** న బ్యాంక్ అధీకృత అధికారిచే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) & (3) క్రింద వివరమైన డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI చట్టం క్రింద చర్య తీసుకోబడింది. సదరు డిమాండ్ నోటీసు పైన తెలిపిన చిరునామాకు తిరుగు రసీదులతో స్పీడ్ పోస్ట్ ద్వారా పంపగా అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది, అందువలన SARFAESI చట్టం 2002లోని విధానాలను పరిశీలించడం ద్వారా ఈ నోటీసు రూపంలో డిమాండ్ నోటీసు అంశాలను మేము ప్రచురించినాము. **TL A/C NO. 7847001600007501** క్రింద **15.05.2023 నాటికి మిగిలిన మొత్తం రూ.21,90,305.94** తేది: **07.05.2023** నుండి వర్తింపుతో **12.82%** వంతున భవిష్య రేట్ నెల వారి చక్రవడ్డీతో మీరు చెల్లించవల్సియుంది. మీరు సదరు మొత్తాన్ని ఈ పత్రికా ప్రకటన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. **తనఖా పెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) సంక్షిప్త వివరణ** ఆంధ్రప్రదేశ్-522202, గుంటూరు జిల్లా, తెనాలి మునిసిపాలిటీ, నందులపేట, గాంధీనగర్, ప్రశాంతి ఎన్‌క్లేవ్ దగ్గర, బ్లాక్ నెం.6, వార్డు నెం.10, డోర్ నెం.2-15-13 నందు 213.50 చ॥గ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో 215.38 చ॥అ॥ + 215.38 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని జిఎఫ్ + ఎఫ్ఎఫ్ రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి.
2	**ఋణగ్రహీత/హామీదారు యొక్క పేర్లు: 1) శ్రీమతి దేవిశెట్టి సౌజన్య,** మరియు **2) శ్రీ దేవిశెట్టి బసవపున్నయ్య, కమ్యూనికేషన్ చిరునామా:** అందరి చిరునామా: R/o. & C/o. మోదుగుల కోటయ్య ఇల్లు, యాదవుల బజారు, మెయిన్‌రోడ్డు, సంగంజాగర్లమూడి గ్రామము, తెనాలి మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522213. మీలోని నెం.1) **శ్రీమతి దేవిశెట్టి సౌజన్య మెయిన్ అకౌంట్ హోల్డర్‌గా** మరియు మీలోని నెం.2) **శ్రీ దేవిశెట్టి బసవపున్నయ్య** ఉమ్మడి అకౌంట్ హోల్డర్‌గా మా **తెనాలి బ్రాంచ్** వద్ద **రూ.17,62,018/-** కొరకు **TL A/C NO. 7847001600006501, తేది: 05.10.2019** క్రింద రుణాన్ని వినియోగించుకున్నారు. అవి **04.07.2021** న నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించడమైనది మరియు సంబంధిత పార్టీలకు **15.05.2023** న బ్యాంక్ అధీకృత అధికారిచే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) & (3) క్రింద వివరమైన డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI చట్టం క్రింద చర్య తీసుకోబడింది. సదరు డిమాండ్ నోటీసు పైన తెలిపిన చిరునామాకు తిరుగు రసీదులతో స్పీడ్ పోస్ట్ ద్వారా పంపగా అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది, అందువలన SARFAESI చట్టం 2002లోని విధానాలను పరిశీలించడం ద్వారా ఈ నోటీసు రూపంలో డిమాండ్ నోటీసు అంశాలను మేము ప్రచురించినాము. **TL A/C NO. 7847001600006501** క్రింద **15.05.2023 నాటికి మిగిలిన మొత్తం రూ.20,44,720.22** తేది: **05.05.2023** నుండి వర్తింపుతో **11.1%** వంతున భవిష్య రేట్ నెల వారి చక్రవడ్డీతో మీరు చెల్లించవల్సియుంది. మీరు సదరు మొత్తాన్ని ఈ పత్రికా ప్రకటన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. **తనఖా పెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) సంక్షిప్త వివరణ** ఆంధ్రప్రదేశ్-522213, గుంటూరు జిల్లా, తెనాలి మండలం, సంగంజాగర్లమూడి గ్రామము మరియు పంచాయతీ, తెనాలి నుండి గుంటూరు పోవు రోడ్డు దగ్గర, గుంటూరు బస్టాప్ దగ్గర, వార్డు నెం.7, డి.నెంబర్లు.115/2 & 115/3 నందు 387.20 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ స్థలమునకు సంబంధించిన యావదాస్తి.

ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులు ముగిసేలోగా మీ రుణ బాధ్యతను పూర్తిగా చెల్లించడంలో మీరు విఫలమైన సందర్భంలో బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిగా పైన తెలిపిన సెక్యూరిటీలు అమలు చేయుటకు నేను ఉద్దేశిస్తున్నాను. తదుపరి, బహిరంగ వేలము లేదా టెండర్లు కోరుట కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే తనఖా విడిపించుకొనుటకు సమయం అందుబాటులో ఉంటుందని చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరుచున్నాము.

ప్రదేశం : హైదరాబాద్ — సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది : 23.05.2023 — కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

బ్యాంక్ ఆఫ్ బరోడా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

ఏలూరు రోడ్డు బ్రాంచ్, # 29-5-21, చెరుకుపల్లి వారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520002, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, ఫోన్: 0866-2439388, Email: elukri@bankofbaroda.com

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క 8 (6) రూలు SARFAESI చట్టం 2002 నందు నిర్ధారించిన పరిధిలో 30 రోజుల నోటీసు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ఏలూరు రోడ్డు బ్రాంచ్, విజయవాడ తరపున ఈ దిగువ తెలిపిన సంబంధిత రుణఖాతాలకు సంబంధించి ... (notice text as above) ... + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి, బ్యాంకు స్వాధీనంలో నున్న ఆస్తులను విడిపించుకోవలసినదిగా చిట్ట చివరి ఆవకాశం ఇవ్వటమైనది. అట్లు చేయుటలో విఫలమైనచో, ఏదైన ఈ క్రింది పద్ధతి ద్వారా ఆస్తులు విక్రయించబడతాయి. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులతో లావాదేవీలు చేస్తున్న వ్యక్తులు లేదా ఆస్తులు కొనుగోలు చేయుటలో ఇతరత్రా ఆసక్తి కల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట ద్వారా లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) ఇ-వేలం పద్ధతి ద్వారాతో పాటు బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగంవాటిల్లకుండా పక్షపాతం లేకుండా ఈ నోటీసు జారీ చేయటమైనది.

ఋణగ్రహీతల వివరములు : 1) శ్రీమతి ఇంజమూరి వెంకట సునీత, భర్త : శ్రీ ఇంజమూరి వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.516, 4వ ఫ్లోర్, సన్‌ఫ్లవర్ స్ప్లెండర్ సిటీ అపార్ట్‌మెంట్, చల్లపల్లి, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521126. **సహ-ఋణగ్రహీత : 2) శ్రీ ఇంజమూరి వెంకటేశ్వరరావు,** తండ్రి : శ్రీ ఇంజమూరి భాస్కరరావు, ఫ్లాట్ నెం.516, 4వ ఫ్లోర్, సన్‌ఫ్లవర్ స్ప్లెండర్ సిటీ అపార్ట్‌మెంట్, చల్లపల్లి, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521126.

డిమాండ్ నోటీసు తేది 13(2)	స్వాధీనత నోటీసు తేది 13(4)	స్వాధీనత నోటీసు ప్రచురించిన తేది 13(4)	రూల్ 8(6) నోటీసు
28-11-2022	20-02-2023	26-02-2023	తేది:04-05-2023

బకాయి మొత్తం: హౌసింగ్ లోన్ - 58990600000373నకు రూ.10,75,353.43 పై (అక్షరాల పది లక్షల డెబ్బై ఐదు వేల మూడు వందల యాభై మూడు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే) + **తేది: 25-10-2022** నుండి ఇంకా విధించని వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి.

స్థిరాస్థి వివరములు: షెడ్యూల్-ఎ: కృష్ణాజిల్లా, చల్లపల్లి, సబ్ రిజిస్ట్రీ, చల్లపల్లి గ్రామ పంచాయితీ పరిధి, చల్లపల్లి గ్రామం, సన్ ఫ్లవర్ కాలనీ దక్షిణం వైపు, పాత పంచాయితీ బ్లాక్ నెం.5, కొత్త బ్లాక్ నెం.7, సమీప డోర్ నెం.7-90, ఆర్.ఎస్.నెం.217/7, 220/5, 220/6, 222/1, 222/4, 245/3లోని ఎ.3.72 లేదా 18004.80 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం అందు గల "సన్ ఫ్లవర్ స్ప్లెండర్ సిటీ" అపార్ట్‌మెంట్ ఆస్తి. **హద్దులు: తూర్పు:** వరదా ప్రభాకర రావు మరియు ఇతరులకు చెందిన భూమి మరియు 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** బొందలపాటి వెంకట రాజ్యలక్ష్మి మరియు ఇతరులకు చెందిన భూమి, **పడమర:** వక్కలగడ్డ రాఘవులు, కామిశెట్టి ఆంజనేయులు మరియు బొందలపాటి వెంకట రాజ్యలక్ష్మి గార్లకు చెందిన భూమి, **ఉత్తరం:** ఘంటా ఝాన్సీ లక్ష్మి, సన్‌ఫ్లవర్ కాలనీ రోడ్, బత్తుల రత్తయ్య మరియు మేకా రజని గార్లకు చెందిన భూమి.

షెడ్యూలు - బి: పైన తెలిపిన షెడ్యూలు ఎ ఆస్తి 18004.80 చ॥గ॥లు లేదా 3.72 ఎకరాల విస్తీర్ణం గల ఖాళీ స్థలం, దీనిలో 55.00 చ॥గ॥లు లేదా 45.98 చ॥మీ॥ల అనిర్దేశ్యపు ఉమ్మడి హక్కులతో 1012.50 చ॥అ॥ల ప్లింత్ ఏరియా + 153.5 చ॥అ॥ల బాల్కనీ మరియు కామన్ ఏరియాలు, 100 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల "సన్ ఫ్లవర్స్ స్ప్లెండర్ సిటీ" నాల్గవ అంతస్తులో అన్నీ సదుపాయాలు, ఉమ్మడి హక్కులు ఉమ్మడి సౌకర్యాలు మరియు సౌకర్యాలతో బి-షెడ్యూలు ఫార్మ్‌లో గల ఫ్లాట్ నెం.516 **హద్దులు: తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై మరియు ఉమ్మడి వరండా, **ఉత్తరం:** లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై.

తేది : 23-05-2023 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : ఏలూరు రోడ్ బ్రాంచ్, విజయవాడ — బ్యాంక్ ఆఫ్ బరోడా

ఎస్‌ఐ, కమర్షియల్ ట్యాక్స్ అధికారిపై ఎసిబి దాడులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎసిబి కాల్‌సెంటర్ 14400కు అందిన ఫిర్యాదు మేరకు ఒక పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టరు, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనరుపై దాడులు చేసి లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఇన్‌ఛార్జి అవినీతి నిరోధకశాఖ అడిషనల్ డిజిపి శంఖబ్రత బగ్చి తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రిలోని ఆర్యాపురం కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనరు టి సత్యహరి శ్రీనివాసరావు రూ.లక్ష లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్ట్ చేశామన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా చిల్లకల్లు ఎస్‌ఐ కందుల దుర్గాప్రసాద్ ఓ కేసులో సీజ్ అయిన కారు, స్టేషన్ బెయిల్, ఛార్జిషీట్‌లో పేరు తొలగించేందుకు రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేసి, మొదటి విడతగా రూ.1.8 లక్షలను తీసుకుంటుండగా అరెస్టు చేసినట్లు తెలిపారు.

నేడు కోవూరుకు సిఎం జగన్

- బటన్ నొక్కి విద్యా దీవెన నగదు జమ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం తూర్పుగోదావరి జిల్లా కోవూరు పర్యటనకు వెళ్లనున్నారు. తాడేపల్లిలోని తన నివాసం నుండి ఉదయం 8:30 గంటలకు బయలుదేరి కోవూరుకు చేరుకుంటారు. కోవూరులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో జనవరి-మార్చి 2023 త్రైమాసికానికి సంబంధించి 9.95 లక్షల మంది విద్యార్థులకు రూ.703 కోట్లను విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంటు కింద నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి బటన్ నొక్కి సిఎం జమచేయనున్నారు. విద్యార్థుల భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా రెండు వాయిదాల్లో ఐటిఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేలు చొప్పున ఆర్థికసాయం అందించనున్నారు. అనంతరం తిరిగి తాడేపల్లికి చేరుకుంటారు.

రూ.2వేల నోట్ల మార్పిడి షురూ..

బ్యాంక్‌ల్లో కానరని డిపాజిట్‌దారులు

హైదరాబాద్ : రూ.2,000 నోట్ల మార్పిడి, డిపాజిట్ ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభమైంది. రిజర్వ్ బ్యాంక్ విధివిధానాలకు అనుగుణంగా బ్యాంక్‌లు పెద్ద నోట్ల మార్పిడికి ఏర్పాట్లు చేశాయి. తొలి రోజు బ్యాంక్ శాఖల్లో ఎక్కడా కూడా రూ.2,000 నోట్ల డిపాజిట్ల హడావుడి పెద్దగా లేదని ఆ వర్గాలు తెలిపాయి. పెద్ద నోట్ల ఉపసంహరణకు సెప్టెంబర్ 30 వరకు ఆర్‌బిఐ గడువు విధించిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియను సజావుగా కొనసాగించేందుకు ఆర్‌బిఐ ఇప్పటికే బ్యాంకులకు విధివిధానాలను జారీ చేసింది. సాధారణ జనం వద్ద పెద్దగా రూ.2వేల నోట్లు లేకపోవడం వల్లనే ఎక్కడ కూడా జనం బారులు తీరిన ఘటనలు కానరాలేదు. బ్యాంక్ శాఖలు యథాతథంగా పని చేశాయి. ఎలాంటి గుర్తింపు పత్రం లేకుండా రూ.20,000 వరకు రూ.2వేల నోట్లను మార్పిడి చేసుకోవడానికి ఆర్‌బిఐ అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. నోట్ల మార్పిడికి నాలుగు నెలల సమయం ఉన్నందున, చెలామణిలో ఉన్న కరెన్సీ కూడా నోట్ల రద్దుతో పోల్చితే చాలా తక్కువ అని ఓ ప్రభుత్వ రంగ బ్యాంకు సీనియర్ అధికారి పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాల్లో మార్పిడి, డిపాజిట్లకు తగినంత సమయం అందుబాటులో ఉందని..

ప్రజలు భయాందోళన చెందవద్దని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ సోమవారం పేర్కొన్న విషయం తెలిసిందే.

2016 నవంబర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ హడావుడిగా రాత్రికి రాత్రే రూ.500, రూ.1,000 నోట్లు చెల్లుబాటు కావని ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో అప్పట్లో జనం తమ అత్యవసరాల నిధుల కోసం బ్యాంక్‌ల వద్ద బారులు తీరి తమ వద్ద ఉన్న నోట్లను మార్చుకున్నారు. తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. కాగా.. ఈ దఫా అలాకాకుండా రూ.2,000 నోట్లు చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. సెప్టెంబర్ 30 వరకు పెద్ద నోటు చలామణిలో ఉంటుందని.. ఆ తర్వాత పరిస్థితిని సమీక్షిస్తామని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. దేశంలోని మొత్తం కరెన్సీలో రూ.2,000 నోట్ల వాటా ప్రస్తుతం 10 శాతంగా ఉందని అంచనా. అది కూడా కార్పొరేట్లు, పారిశ్రామికవేత్తలు, రాజకీయనేతలు, కాంట్రాక్టర్ల దగ్గర పోగు పడిందనే ఆరోపణలు ఉన్నాయి. బడా వర్గాలకు 2016 నాటి నోట్ల రద్దు తరహా విధానాన్ని అమలు చేయకుండా.. నాలుగేసి మాసాల సమయం ఇవ్వడం ద్వారా వారి సొమ్మును లీగల్‌గా మార్చుకోవడానికి వీలు కల్పించారనే విమర్శలు పెరుగుతున్నాయి. సామాన్యుడికి ఓ న్యాయం.. బడా బాబులకు మరో న్యాయాన్ని అవలంభిస్తున్నట్లుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తక్కువ పెద్ద నోట్లు ఉన్న కొద్ది మంది సామాన్య ప్రజలు నిత్యావసరాలు, ఇంధనం ఇతర వాటికి ఉపయోగించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని సమాచారం.

ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియలో సవరణలు చేయాలి

- ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ బదిలీల జిఓ 47లో సవరణలు చేయాలని, ఉపాధ్యాయులు 5/8 సర్వీసు పూర్తి చేసుకుని ఉపాధ్యాయులను ఏ కారణంతో బదిలీలు చేయాల్సి వచ్చిందో అటువంటి వారికి రేషనలైజేషన్ పాయింట్లు పాతస్టేషన్‌లో ఇవ్వాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీలకు గురయ్యే ఉపాధ్యాయులకు మూడేళ్ల మినహాయింపును వర్తింపజేయాలని, బదిలీల గడువును పెంచాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాల విద్యాశాఖ జనవరి 2023లో ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టిందని, కొంతమంది ఎస్‌జిటిలకు ప్రమోషన్లు ఇచ్చి వారికి రూ.2,500 అదనంగా చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. ఆయా ప్రమోషన్లు రద్దు చేసి మరలా ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టడం సరైంది కాదని అన్నారు. గతంలో ఇచ్చిన ప్రమోషన్లను కొనసాగిస్తూ, వారికి ఎఫ్ఆర్ 22బి ప్రకారం ప్రమోషన్ స్కేల్ పే ఫిక్సేషన్ చేసి, ప్రమోషన్ తేదీ నుంచి సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వానికి సాబ్జీ సూచించారు. పాఠశాల విద్యాశాఖలో ప్లస్2 విధానాన్ని ప్రవేశపెట్టారని, ప్లస్2 హైస్కూల్‌లో పనిచేసేందుకు స్కూల్ అసిస్టెంట్‌లకు రెగ్యులర్ ప్రాతిపదికన పిజిటి ప్రమోషన్ ఇచ్చి ఎఫ్ఆర్ 22బి ప్రకారం పేస్కేల్ ఫిక్సేషన్ చేయాలని, స్కూల్ అసిస్టెంట్లకు గతంలో మాదిరిగానే జూనియర్ లెక్చరర్ ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎపి ఇఎపిసెట్ పరీక్షలు విజయవంతం

- 23న ఇంజినీరింగ్, 24న అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక కీ విడుదల
- ఎపి ఇఎపిసెట్-23 ఛైర్మన్ రంగజనార్ధన

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం జెఎన్‌టియు, ఎపి ఉన్నత విద్యామండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఎపి ఇఎపిసెట్ సమిష్టి కృషితో విజయవంతంగా మంగళవారం నాటితో ముగిసిందని ఈఏపీసెట్ ఛైర్మన్ రంగజనార్ధన, కన్వీనర్ శోభాబిందు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన వివరాలను మీడియాకు తెలియజేశారు. ఈనెల 15 నుంచి 19వ తేదీ వరకు తొమ్మిది సెషన్స్‌లో పరీక్షలు జరిగాయన్నారు. ఇందులో ఇంజినీరింగ్(ఎంపీసీ) విభాగం పరీక్షలకు 2,24,724 మంది, ఈనెల 22నుంచి 23 వరకు నాలుగు సెషన్స్ లో జరిగిన అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్(బైపీసీ) ప్రవేశ పరీక్షలకు 90,573 మంది హాజరు అయినట్లు తెలిపారు. 23 రాత్రి ఎనిమిది గంటలకు ఇంజినీరింగ్ పరీక్షల ప్రాథమిక కీ విడుదల చేస్తామన్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ ప్రవేశ పరీక్షల ప్రాథమిక కీని 24వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని చెప్పారు. ఆంధ్ర,తెలంగాణలో కలిపి ఇంజినీరింగ్, అగ్రికల్చర్ పరీక్షలకు 3,38,738 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా 3,15,297 మంది హాజరు అయ్యారని తెలిపారు. 93.38 శాతం హాజరు నమోదు అయ్యిందన్నారు. ఈఏపీసెట్-23 పరీక్షలు విజయవంతం కావడంలో ఉద్యోగుల అందరి సమిష్టి కషి ఉందన్నారు.

శివపార్వతి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్

మద్దాలి గిరి కుటుంబ సభ్యులకు సిఎం పరామర్శ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంగళవారం పరామర్శించారు. మద్దాలి గిరి తల్లి శివపార్వతి సోమవారం గుండెపోటుతో మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో గుంటూరు శ్యామలనగర్‌లోని గిరి ఇంటికి వచ్చిన సిఎం జగన్ తొలుత శివపార్వతి చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం తాడేపల్లికి చేరుకున్నారు. సిఎం వెంట మంత్రులు విడదల రజిని, మేరుగ నాగార్జున, శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, గుంటూరు జిల్లా ఎస్‌పి ఆరిఫ్ హాఫిజ్, శాసన మండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి, మురుగుడు హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

మెటాకు ఇయు రూ.10వేల కోట్ల జరిమానా

శాన్‌ఫ్రాన్సిస్కో : ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాకు యూరోపియన్ యూనియన్ (ఇయు) ఎజెన్సీ భారీ షాక్ ఇచ్చింది. ఇయు వినియోగదారులకు చెందిన ఫేస్‌బుక్ డేటాను అమెరికాలోని సర్వర్లకు అక్రమంగా బదిలీ చేసిందనే అరోపణలపై యురోపియన్ డేటా ప్రొటెక్షన్ బోర్డు (డిపిసి) భారీ జరిమానా విధించింది. జనరల్ డేటా ప్రొటెక్షన్ రెగ్యులేషన్‌ను మెటా ఉల్లంఘించినందున 1.2 బిలియన్ యూరోలు (దాదాపు రూ.10వేల కోట్లు) జరిమానా చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. వినియోగదారుల ప్రాథమిక హక్కులను మెటా హరించివేసిందని తెలిపింది. ఈ అంశంలో ఇంతక్రితం యూరోపియన్ యూనియన్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ ఆదేశాలను కూడా మెటా పట్టించుకోలేదని డిపిసి ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్టోబర్ కల్లా యూరప్ వినియోగదారుల డేటాను అమెరికాకు బదిలి చేయడాన్ని నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.

దళితులు, గిరిజనుల సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- సిఎంకు గిడుగు రుద్రరాజు బహిరంగ లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దళితులు, గిరిజనుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత కేటాయించి, ఎంత ఖర్చు చేసిందనే వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని పిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సిఎంకు బహిరంగ లేఖ రాశారు. లేఖలోని వివరాలను విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో మీడియాకు ఆయన వెల్లడించారు. రాజ్యాంగ బద్ధంగా ఎస్‌సి, ఎస్‌టిలకు సంక్రమించిన ప్రత్యేక హక్కులు, చట్టాల పట్ల అనుసరిస్తున్న తీరు రాజ్యాంగ విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, కొరివి వినయ్‌కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్, నగర అధ్యక్షులు నరహరిశెట్టి నరసింహారావు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కొత్త బస్సులు కొనుగోలు చేయాలి

- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని
- 25, 26 తేదీల్లో నిరసనలు
- ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ఎపిఎస్‌ఆర్‌టిసి అద్దె బస్సులు, విద్యుత్ బస్సులు పేరుతో పూర్తిగా ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోందని ఎపిపిటిడి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పేర్కొంది. ఇప్పుడున్న పద్ధతిలోనే ఆర్‌టిసిలో అద్దె బస్సులు పెరిగితే కొన్ని నెలల్లోనే ఆర్‌టిసిలో బస్సులు మొత్తం ఖాళీ అయ్యే ప్రమాదం వుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ ఆర్‌టిసినే కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25, 26 తేదీల్లో అన్ని డిపోల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, రాష్ట్ర అధ్యక్షులు అయ్యపరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుందరయ్య మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌టిసిలో అద్దె బస్సులను దశలవారీ తగ్గిస్తూ సొంత బస్సులు కొనుగోలు చేయాలన్నారు. ఆర్‌టిసి ఉద్యోగ కార్మికులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్నిటినీ తక్షణమే చెల్లించాలని, కేడర్ స్ట్రెంగ్త్ పేరుతో చేసిన బదిలీలన్నిటినీ రద్దు చేసి 2011 నిబంధనల మేరకు బదిలీల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. వైద్యసేవలు మెరుగుపర్చాలని కోరారు. కాల్ ఆన్ డ్రైవర్ విధానానికి స్వస్తి చెప్పాలని కోరారు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఆర్‌టిసి బస్సులకు టోల్‌గేట్ ఛార్జీల నుంచి, డీజిల్ వినియోగంపై వ్యాట్‌ను మినహాయించాలని కోరారు. ఆర్‌టిసిలో పనిచేస్తున్న 14 వేల మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఈ నెల 25, 26న రాష్ట్రంలోని అన్ని డిపోల ముందు జరిగే నిరసన కార్యక్రమాల్లో పెద్దఎత్తున ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో టార్క్ మోటార్స్ తొలి అవుట్‌లెట్ ఏర్పాటు

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు టార్క్ మోటార్స్ గంటూరులో తమ మొదటి ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను తెరిచినట్లు తెలిపింది. దీన్ని అమరావతి రోడ్‌లో ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఇక్కడ అమ్మకాలు, సేవలను అందించనున్నట్లు వెల్లడించింది. ఇది రాష్ట్రంలోనే తొలి భౌతిక అవుట్‌లెట్ అని ఆ సంస్థ వ్యవస్థాపకుడు, సిఇఒ కపిల్ పేర్కొన్నారు. నగరంలో ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్‌పై పెరుగుతున్న ఆసక్తిని తీర్చడానికి ఈ అవుట్‌లెట్ దోహదం చేయనుందన్నారు.

సామ్‌సంగ్ 'సాల్వ్ ఫర్ టుమరో' పోటీ



న్యూఢిల్లీ : సామ్‌సంగ్ ఇండియా టెక్ ఆవిష్కరణల కోసం సాల్వ్ ఫర్ టుమారో పోటీని ప్రకటించినట్లు తెలిపింది. ఇప్పటికే దీనికి 50వేల పైగా రిజిస్ట్రేషన్లు వచ్చాయని పేర్కొంది. తమ ఆలోచనలను కార్య రూపంలో ఉంచడానికి పోటీలో నిలిచే ప్రముఖ మూడు బృందాలకు రూ.1.5 కోట్లు గెలుపొందే అవకాశం ఉందని తెలిపింది. మే 31 వరకు దరఖాసులను స్వీకరించనున్నట్లు వెల్లడించింది.

కావేరి సీడ్స్‌కు రూ.1,000 కోట్ల రెవెన్యూ



హైదరాబాద్ : ప్రముఖ విత్తనాల కంపెనీ కావేరీ సీడ్స్ గడిచిన ఆర్థిక సంవత్సరం (2022-23)లో 9.35 శాతం వృద్ధితో రూ.1,000.56 కోట్ల రెవెన్యూను సాధించినట్లు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది రూ.915 కోట్ల ఆదాయం నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.208 కోట్లుగా ఉన్న లాభాలు.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 27.83 శాతం వృద్ధితో రూ.267.94 కోట్లుగా ప్రకటించింది. పత్తి రెవెన్యూలో 2.87 శాతం పెరుగుదలను నమోదు చేసినట్లు తెలిపింది. మంగళవారం బిఎస్‌ఇలో కావేరి సీడ్ షేర్ 2.14 శాతం పెరిగి రూ.524.55 వద్ద ముగిసింది.

ఎస్‌ఐ లేరు... కేసులు కట్టం..!

- నిడమర్రు పోలీస్‌స్టేషన్‌లో దారుణ పరిస్థితులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నిడమర్రు మండల పోలీస్ స్టేషన్‌కు ఎస్‌ఐను నియమించకపోవడంతో రైటర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎంత పెద్ద సమస్యతో బాధితులు వెళ్లినా ఎస్‌ఐ లేరు.. కేసు కట్టడం కుదరదంటూ హెడ్‌కానిస్టేబుల్, రైటర్‌గా వ్యవహరిస్తున్న అధికారి చెప్పడంతో బాధితులకు ఏం చేయాలో తెలియడం లేదు. వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వస్తున్న బాధితులకు సమాధానం చెప్పేవారు లేకుండా పోయారు. ఫలితంగా బాదితులకు న్యాయం జరగడం లేదు. ఇక్కడి పోలీస్ స్టేషన్ తీరు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ పనిచేస్తున్న ఎస్‌ఐను జనవరి 22వ తేదీన బదిలీచేశారు. నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ఈ స్టేషన్‌కు ఎస్‌ఐ నియామకం జరగలేదు. దీంతో స్టేషన్‌లో కీలకపాత్ర పోషిస్తున్న కిందిస్థాయి సిబ్బంది వ్యవహారం జనాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. ఇటీవల మండలంలోని ఒక గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న వారినుంచి కొన్నిబైక్‌లు తెచ్చి పెద్దఎత్తున సొమ్ములు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక గ్రామంలో రికార్డింగ్ డ్యాన్సులు జరుగుతున్నప్పటికీ నిరోధించకుండా సంబంధిత నిర్వాహకులతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు సమాచారం. మద్యం వంటివి పట్టుబడిన కేసులు పెట్టకుండా వారితో బేరసారాలు కుదుర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఓ మహిళ తన సమస్యపై ఫిర్యాదు చేస్తే 15 రోజులు దాటినా కేసు కట్టకుండా కాలయాపన చేయడంతో ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించే స్పందనలో ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పోలీస్‌స్టేసన్‌కు వస్తున్న ఫిర్యాదులపై కేసులు పెట్టకుండా తమకు అనుకూలంగా మార్చుకుని వసూళ్ల పర్వం సాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నాలుగునెలల్లో పోలీస్‌స్టేషన్‌లో రైటర్ తీరుపై మండలంలోని జనం విసిగిపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నిడమర్రు పోలీస్‌స్టేషన్‌కు ఎస్‌ఐను నియమించడంతోపాటు, బాధితులకు న్యాయం చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

పప్పు, చిరుధాన్యాల సబ్సిడీ ఖరారు

- 30 శాతం రాయితీతో పంపిణీ

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్‌కు పప్పుధాన్యాలు, చిరుధాన్యాల విత్తనాల సబ్సిడీ ధరలు ఖరారయ్యారు. 30 శాతం సబ్సిడీతో విత్తనాల ధరలను ప్రభుత్వం నిర్ణయించింది. మినుములు కిలో అమ్మకం ధర రూ.117.50 కాగా, 30 శాతం సబ్సిడీ అంటే కిలోపై రూ.35.25 ఇవ్వనున్నారు. రైతు కిలోకు రూ.82.25 చెల్లించాల్సి ఉంటుంది. నాలుగు కిలోల చొప్పున ఒక్కో ప్యాకెట్ ఉంటుంది. అర ఎకరానికి ఒక ప్యాకెట్ చొప్పున గరిష్టంగా ఐదు ఎకరాలకు పది ప్యాకెట్లు సబ్సిడీతో ఇవ్వనున్నారు. పియు-31, ఎల్‌బిజి-752, ఐపియు 2-43, టిబిజి-104 రకాలు పంపిణీ చేయనున్నారు. పెసలు ఐపిఎం2, -14, ఇతర రకాలు కిలో ధర రూ.117.50 సబ్సిడీ రూ.35.25 సబ్సిడీ ఇవ్వనున్నారు. రైతు రూ.82.25 కిలో చొప్పున ఇవ్వనున్నారు. కందులు ఎల్‌ఆర్‌జి-52, ఐసిపిఎల్-87119 కిలో రూ.111.14 చొప్పున సబ్సిడీ రూ.33.42 ఇవ్వనున్నారు. రైతు వాటాగా రూ.77.89 కిలోకు చెల్లించాలి. ఐసిపిహెచ్-2740 పూర్తి ధర రూ.128 కిలో పూర్తి ధరకాగా రూ.38.40 సబ్సిడీ ఇవ్వనున్నారు. రూ.89.60 కిలోకు రైతు వాటాగా చెల్లించాలి. నాలుగు కిలోలు, రెండు కిలోల ప్యాకెట్లు అర ఎకరానికి ఒకటి, ఐదు ఎకరాలకు అవుతే పది ప్యాకెట్లు పంపిణీ చేయనున్నారు.

50 శాతం సబ్సిడీతో చిరు ధాన్యాలు

చిరుధాన్యాలకు సబ్సిడీని కొంత పెంచారు. 50 శాతం సబ్సిడీతో చిరుధాన్యాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొర్ర ఎస్‌ఐఎ-3156 రకం పూర్తి ధర కిలోకు రూ.67.50 కాగా 50 శాతం సబ్సిడీతో అంటే సబ్సిడీ రూ.33.75 కాగా రైతు వాటా ధర రూ.33.75. ఇక రాగికి ఇంద్రావతి రకం ఇవ్వనున్నారు. దీనికి కూడా 50 శాతం సబ్సిడీతో ఇవ్వను న్నారు. దీని ధర కూడా కిలో రూ.69.50 కాగా, సబ్సిడీ రూ.34.75 కాగా రైతు తన వాటాగా రూ.34.75 చెల్లించాల్సి ఉంది. ఇవి రెండు కిలోల ప్యాకెట్లను ఒకటి నుంచి ఐదు వరకు ఇవ్వనున్నారు. వీటితోపాటు సాములు, అరికెలు, ఊదలు, అండుకొర్ర తదితర చిరు ధాన్యాలను పంపిణీ చేయనున్నారు. వీటి కేటాయింపులు కూడా ఇది వరకే జరిగి ఉన్నాయి. వీటితోపాటు వరి ధాన్యం కూడా పంపిణీ చేయనున్నారు. వరిధాన్యం అర ఎకరానికి అయితే 25 కిలోలు, 30 కిలోల ప్యాకెట్ అర ఎకరానికి ఒకటి, ఐదు ఎకరాలకు గరిష్టంగా నాలుగు ప్యాకెట్లు అందజేయనున్నారు. ఈ విత్తన పంపిణీకి అధికారులు వేరుశనగతోపాటే ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రిజిస్ట్రేషన్ తరువాతే పంపిణీ

రైతు భరోసా కేంద్రాల్లో వీటిని కూడా రిజిస్ట్రేషన్‌ను ముందుగానే రైతులు చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే వేరుశనగ పంటకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఇక పప్పుధాన్యాలు, చిరుధాన్యాలకు సంబంధించి కూడా అదే పద్ధతుల్లో సాగు విస్తీర్ణం బట్టి రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతోపాటు తమవాటా డబ్బులను చెల్లించాల్సి ఉంటుంది. ఆ తరువాత రైతు భరోసా కేంద్రాలు ద్వారా ఆయా గ్రామాల పరిధిలోనే పంపిణీ చేయనున్నారు.

వడదెబ్బతో ఉపాధి కార్మికుడి మృతి

ప్రజాశక్తి-గూడూరు (కర్నూలు)

కర్నూలు జిల్లా గూడూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన తెలుగు మద్దమ్మ (50) వడదెబ్బకు గురై మరణించారు. సోమవారం మధ్యాహ్నం వడదెబ్బకు సొమ్మసిల్లి పడిపోవడంతో సాటి ఉపాధి కార్మికులు కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. కోలుకోలేక రాత్రి మృతిచెందారు.

బాక్సింగ్ విజేతకు సత్కారం

ప్రజాశకి-విజయనగరం టౌన్

రాష్ట్ర 6వ యూత్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విజేతగా నిలిచి బంగారు పతకం సాధించిన బుగత చంద్రశేఖర్(చంటి)ని వైసిపి యూత్ వింగ్ జోనల్ ఇన్చార్జ్ అవనాపు విక్రమ్‌మంగళవారం సత్కరించి, అభినందించారు. ఇటీవల విశాఖ రైల్వేస్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి యూత్ బాక్సింగ్ చాంఫియన్ షిప్ డిఆర్‌ఎం కప్ పోటీల్లో చంద్రశేఖర్ హెవీ వెయిట్ (86-92)లో పోటీపడ్డారు. రెండు బౌట్స్ లో విజయం సాధించాడు. ఒక బౌట్ లో ప్రత్యర్థిని నాకౌట్ చేయడం ద్వారా బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నాడు. జిల్లా కీర్తిని రాష్ట్రవ్యాప్తంగా చాటి చెప్పిన చంద్రశేఖర్ (చంటి)ని అవనాపు విక్రమ్ అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఉత్తమ శిక్షణను అందించిన బాక్సింగ్ కోచ్ ఈశ్వర్, బాక్సింగ్ అసోషియేషన్ రాష్ట్ర ప్రతినిధి డోల మన్మథకుమార్‌ను కూడా విక్రమ్ అభినందించారు.

సమస్యలన్నీ పరిష్కరించే వరకూ పోరు

- ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - ఏలూరు

తమ సమస్యలు పరిష్కరించాలని గత ఫిబ్రవరిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఇచ్చిన లేఖలోని సమస్యలన్నీ పరిష్కరించే వరకూ పోరాటం సాగిస్తామని ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. తమ పోరాటం ఫలితంగా ప్రభుత్వం కొన్ని సమస్యలు పరిష్కరించిందని, మిగిలిన సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. తమ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఈ నెల 27న ఏలూరులోని టొబాకో మర్చంట్స్ కళ్యాణ మండపంలో నిర్వహించే ప్రాంతీయ సదస్సు జయప్రదానికి మంగళవారం ఆయా సంఘాల నేతలతో స్థానిక రెవెన్యూ భవనంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు మాట్లాడుతూ గత 73 రోజులుగా చేపట్టిన ఆందోళనా కార్యక్రమాల ఫలితంగా ప్రభుత్వం స్పందించి కొన్ని సమస్యలు పరిష్కరించిందన్నారు. అయితే తాము ప్రస్తావించిన సమస్యలన్నీ పరిష్కరిస్తేనే ఉద్యమ కార్యాచరణ ఆపుతామని స్పష్టం చేశారు. ప్రధానంగా బకాయిపడ్డ నాలుగు డిఎలు, పిఆర్‌సి ఎరియర్స్, పేస్కేల్స్, స్పెషల్ పేలు, విఆర్‌ఎలకు డిఎ, ఉద్యోగోన్నతి పొందిన గ్రేడ్-2 విఆర్‌ఒలకు పేస్కేల్ ఇవ్వడం, విలీనానికి ముందు ఆర్‌టిసిలో పని చేస్తున్న ఉద్యోగులకు పాత సర్వీస్ రూల్స్ వర్తింపజేయడం, హోంగార్డులను ఇతర యూనిఫాం సర్వీస్ శాఖల్లో విలీనం చేయడం, మిగిలిపోయిన తొమ్మిది వందల భాషా పండితుల కోసం సూపర్ న్యూమరరీ స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సర్వీస్ రూల్స్ సమస్యలు తదితర ముఖ్యాంశాలు అన్నింటిపై స్పష్టమైన లిఖితపూర్వక ఉత్తర్వులు వస్తే తప్ప ఈ ఉద్యమం ఆగేది లేదన్నారు.

BEFORE THE HONORABLE DEBTS RECOVERY TRIBUNAL
Ground & 1st Floors, 31-31-21, Narayan Bhavan, Saibaba Street, Dabagarden :: Visakhapatnam - 530020.
सत्यमेव जयते

O.A. No.432 / 2023

Summons under sub section (4) of Section 19 of Act r/w sub-rule (2A) of rule 5 of Debt Recovery Tribunal (procedure) Rules

Between :
UNION BANK OF INDIA e-Andhra Bank, Tadigadapa Branch, Door No.1-245, M G Road, Tadigadapa, Penamalur Mandal, Krishna District, AP - 521137 represented by its Senior Branch Manager ...... **Applicant Bank**
And
Mrs. Bodepudi Sarada, PAN No.ASCPB4334J, W/o. Sri Bodepudi Venkata Rao, Flat No.505, Door No.2-29, Sai Nivas Apartments, Gudavallik, Vijayawada Rural NTR District, AP - 521101 & Others ..... **DEFENDANTS**
Notice To
Defendant No.1 : Mrs. Bodepudi Sarada, W/o. Sri Bodepudi Venkata Rao, Flat No.505, Door No.2-29, Sai Nivas Apartments, Gudavallik, Vijayawada Rural NTR District, AP - 521101. **Also @Mrs. Bodepudi Sarada, W/o. Sri Bodepudi Venkata Rao,** Flat No.B2, Nirmala Apartments, 1st Cross Road, Currency Nagar, Vijayawada, AP - 520004.
Also @Mrs. Bodepudi Sarada, W/o. Sri Bodepudi Venkata Rao, Door No.48-11/6-5, Guttikonda Dhanujay Street, Near Anjaneya Swamy Temple, Currency Nagar, Vijayawada, NTR District, AP - 520004.
Defendant No.2 : Sri Bodepudi Venkata Rao, S/o. Sri Sambaiah, Flat No.505, Door No.2-29, Sai Nivas Apartments, Gudavallik, Vijayawada Rural, NTR District, AP - 521101.
Also @Sri Bodepudi Venkata Rao, S/o. Sri Sambaiah, Flat No.B 2, Nirmala Apartments, 1st Cross Road, Currency Nagar, Vijayawada, AP - 520004.
Also @Sri Bodepudi Venkata Rao, S/o. Sri Sambaiah, Door No.48-11/6-5, Guttikonda Dhanujay Street, Near Anjaneya Swamy Temple, Currency Nagar, Vijayawada, NTR District, AP - 520004.

SUMMONS FOR PUBLICATION IN NEWS PAPER

Whereas, OA No.432/2023 was listed before the Honorable Presiding Officer / Registrar on 16.06.2023. Whereas this Honorable Tribunal is pleased to issue summons / notice on the said application under section 19 (4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.31,95,558-22 ps (application along with copies of documents etc annexed) In accordance with sub section 4 of section 19 of the Act, you, the defendants are directed as under :-

i) To show-cause within 30 days on the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of proeprties or assets other than properties and assets specified by the applicant under serial 3A of the original application.
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under senior no 3 A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course business any of the assets over which the security interest is created and / or other assets and properties specified or disclosed under senior no.3 A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank of financial institution holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before presiding Officer / Registrar **16th June, 2023** at 10.30 am failing the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of this tribunal on this the 23rd of May, 2023.
Signature of the Officer Authorised to issue summons

పార్లమెంట్ ప్రారంభోత్సవానికి

టిఎంసి, సిపిఐ, ఆప్ దూరం

న్యూఢిల్లీ : ఈ నెల 28న జరిగే నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవానికి తృణమూల్ కాంగ్రెస్, సిపిఐ, ఆప్ దూరంగా ఉండనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు మంగళవారం ఈ మాడు పార్టీలు ప్రకటించాయి. ఈ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ కూడా దూరంగా ఉండే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయాన్ని బుధవారం మిగిలిన ప్రతిపక్ష పార్టీలతో కలిసి కాంగ్రెస్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపే అవకాశం ఉందని సమాచారం. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభోత్సవం చేయాల్సింది రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాత్రమేనని, ప్రధానమంత్రి మోడీ కాదని ప్రతిపక్షాలు పేర్కొంటున్న సంగతి తెలిసిందే.

జూన్‌లో డిజిటల్ ఇండియా ముసాయిదా బిల్లు

ముంబయి : పూర్తిస్థాయి డిజిటల్ ఇండియా ముసాయిదా బిల్లును జూన్ మొదటి వారంలో విడుదల చేస్తామని కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు. సమాచార సాంకేతిక చట్టం-2000, అనంతరం చేసిన సవరణల తర్వాత ఇంటర్‌నెట్‌ను పాలిస్తున్న చట్టాలకు సంబంధించి ఇదే అతిపెద్ద పునర్వ్యవస్థీకరణ కానుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లును ఆమోదించాలని ప్రభుత్వం భావిస్తోందని సూచనప్రాయంగా తెలియజేస్తూ, ఈ కేలండర్ సంవత్సరంలోనే కచ్చితంగా ఇది జరగనుందని చంద్రశేఖర్ తెలిపారు. ప్రాథమిక సూత్రాల ప్రాతిపదికన ఒక చట్రపరిధి వుంటుందని, దానిని అనుసరించి నిబంధనల ద్వారా నియంత్రించబడే చట్టం వుంటుందని మంత్రి పేర్కొన్నారు. వినియోగదారుడికి హాని కలిగించే కోణం నుండి చూస్తూ కృత్రిమ మేథస్సు (ఎఐ)ను ఎలా నియంత్రించాలన్నది కూడా ఈ ముసాయిదాలో వుండనుందని చెప్పారు. ఈ సాంకేతికతలకు ఎలాంటి హద్దులు లేవని చెప్పవచ్చు, ప్రస్తుత తరుణంలో తమ ఆలోచనా ధోరణి కూడా ఇదేనని చెప్పారు. ప్రస్తుతమున్న నిబంధనలు, నియంత్రణలను సంఘటితంగా, సూత్రబద్ధమైన వ్యవస్థగా మార్చడం గురించి ప్రభుత్వం ఆలోచించడం బాగుందని పబ్లిక్ పాలసీ సంస్థ టిక్యూహెచ్ కన్సల్టింగ్ వ్యవస్థాపక భాగస్వామి రోహిత్ కుమార్ వ్యాఖ్యానించారు.

మణిపూర్‌లో చల్లారని హింసాగ్ని

ఇంఫాల్ : మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు తలెత్తడంతో రాష్ట్రంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. సోమవారం ఇంఫాల్ తూర్పు జిల్లాలోనిన్యూ చెకాన్ ప్రాంతంలో బలవంతంగా దుకాణాలను మూయించడంతో పాటు, రెండు ఇళ్లను కూడా దగ్ధం చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం కూడా ప్రజలు భయభయంగా గడిపారు. అనేక ప్రాంతాల్లో దుకాణాలను తెరవలేదు. ప్రజలు ఇంటి లోపలే ఉండాలని భద్రతా సిబ్బంది విజ్ఞప్తి చేశారు. పుఖావో, లీటాన్‌పోక్పి వంటి కొన్ని ప్రాంతాల్లో స్థానికులే తాత్కాలిక 'బంకర్‌లు' నిర్మించుకుని, అనుమతి ఉన్న తుపాకీలతో తమ ప్రాంతాల్లో భద్రతను ఏర్పాటు చేసుకున్నారు. తాజాగా అల్లర్లు రేగడంతో కర్ఫ్యూ సడలింపును అధికారులు రెండు గంటలు తగ్గించారు. ఉదయం ఐదు గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ కర్ఫ్యూ సడలించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేల మంది ఆర్మీ, అస్సాం రైఫిల్స్ సిబ్బందిని వివిధ ప్రాంతాల్లో మోహరించారు. రాష్ట్రంలో ఇప్పటికే మొబైల్ ఇంటర్నెట్ సేవలను నిషేధించారు.

అటవీ భూముల హక్కుల కోసం

థానేలో గిరిజనుల ఆందోళన

థానే : అటవీ భూముల హక్కుల కోసం మహారాష్ట్రలోని థానేలో గిరిజనులు ఆందోళనకు దిగారు. థానేలోని జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అంతకుముందు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బ్యానర్లు, ప్లకార్డులు, జెండాలు ధరించి నగరంలోని చింతామణి చౌక్ నుంచి కలక్టరేట్ వరకూ మార్చ్ నిర్వహించారు. తమ డిమాండ్లతో ఒక మెమొరాండంను గిరిజనుల ప్రతినిధి బృందం సబ్-డివిజనల్ ఆఫీసర్‌కు అందజేసింది. గిరిజనుల డిమాండ్లను కలెక్టర్‌కు, ముఖ్యమంత్రికి తెలియజేస్తామని సబ్ డివిజనల్ ఆఫీసర్ హామీ ఇచ్చారు. జిల్లాలో అటవీ భూముల హక్కుల కోసం మొత్తంగా 17 వేలకు పైగా ఫిర్యాదులు చేస్తే, ఇందులో తొమ్మిది వేలకు పైగా ఫిర్యాదులను అధికారులు తిరస్కరించారని గిరిజనులు విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించడానికి కాల పరిమితితో కూడిన కార్యక్రమాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల నివాసాలను అటవీ శాఖ సిబ్బంది ధ్వంసం చేస్తున్నారని, దీనిని నిరోధించాలని గిరిజనులు విజ్ఞప్తి చేశారు.

జమ్ముకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం : జి. కిషన్‌రెడ్డి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని, దాని గురించి మాట్లాడే హక్కు పాకిస్థాన్‌కు లేదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ తన సొంత ప్రజలపై శ్రద్ధ వహించాలని సూచించారు. శ్రీనగర్‌లోని షేర్-ఎ-కాశ్మీర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన జి-20 టూరిజం వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జమ్ముకాశ్మీర్ భారత్‌లో భాగమేనని చెప్పారు.

'సివిల్స్'లో తెలుగు తేజాలు

- తెలంగాణకు చెందిన ఉమాహారతికి 3వ ర్యాంక్ • తిరుపతికి చెందిన పవన్ దత్తాకు 22వ ర్యాంక్

ప్రజాశక్తి- యంత్రాంగం

సివిల్స్-2022 ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారు. అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం యుపిఎస్‌సి నిర్వహించిన ఈ పరీక్షల్లో తెలంగాణ రాష్ట్రం నారాయణపేటకు చెందిన నూకల ఉమాహారతి 3వ ర్యాంక్ సాధించారు. ఆమె తండ్రి వెంకటేశ్వరరావు... నారాయణపేట జిల్లా ఎస్‌పిగా పని చేస్తున్నారు. ఎపిలోని తిరుపతికి చెందిన జివిఎస్ పవన్ దత్తా 22వ ర్యాంకు సాధించారు. ఆయన తండ్రి ఎల్ఐసి ఉద్యోగి. తల్లి టీచర్. వీరి కుటుంబం ప్రస్తుతం వైఎస్ఆర్ రైల్వేకోడూరులో ఉంటోంది. పవన్‌దత్తా తన తల్లిదండ్రుల కోరిక మేరకు తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలలో ఇటీవల ఎంబిబిఎస్ పూర్తి చేశారు. ఆయనకు సివిల్స్‌పై మక్కువ ఎక్కువ.

పవన్ దత్తా

తరుణ్ పట్నాయక్

దీంతో, హైదరాబాద్‌లో కొంతకాలం సివిల్స్ శిక్షణ తీసుకున్నారు. మొదటి ప్రయత్నంలోనే సఫలమయ్యారు.

తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన తరుణ్ పట్నాయక్ 33వ ర్యాంకు సాధించారు. సివిల్ సర్వీసెస్ 2021 ఫలితాల్లో 99వ ర్యాంకు తెచ్చుకొని సిమ్లాలోని ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్‌లో ట్రైనీ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. ఆయన మళ్లీ సివిల్స్ రాసి గతం కంటే మెరుగైన ర్యాంకు సాధించారు. పట్నాయక్ తండ్రి ఎంఆర్‌కె పట్నాయక్ ఎల్ఐసి ఉద్యోగి. జక్కంపూడి రామ్మోహన్‌రావు ఫౌండేషన్ ట్రస్టీ సభ్యునిగా సేవలందిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం హన్మకొండకు చెందిన శాఖమూరి అమర్, పద్మజ కుమారుడు సాయి అశ్రిత్ 40వ ర్యాంకు సాధించారు. తొలి ప్రయత్నంలోనే ఇంతటి ప్రతిభ కనబర్చారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సాయి ప్రణవ్ 60వ ర్యాంక్, ఆవుల సాయికృష్ణ 94, నిధి పాయ్ (హైదరాబాద్) 110, అనుగు శివమారుతీరెడ్డి 132, రాళ్లపల్లి వసంత్ కుమార్ 157, కమతం మహేశ్‌కుమార్ 200, రావుల జయసింహారెడ్డి 217, విశాఖకు చెందిన సాహిత్య 243, అకుర్ కుమార్ 257, బొల్లం ఉమామహేశ్వర్‌రెడ్డి 270, చల్లా కల్యాణి 285, పాలువాయి విష్ణువర్ధన్‌రెడ్డి 292, జి.సాయికృష్ణ 293, వీరగంధం లక్ష్మీసుజిత 311, ఎన్.చేతనరెడ్డి 346, ఎస్.శృతి యారగంటి 362, సోనియా కటారియా 376, రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ఇప్పలపల్లి సుష్మిత 384, రేవయ్య 410, సిహెచ్.శ్రావణకుమార్‌రెడ్డి 426, బిల్లివిల్లి వినూత్న 462, రెడ్డి భార్గవ్ 772, నాగుల కృపాకర్ 866 ర్యాంకులతో మెరిశారు.

ఊహించలేదు

సివిల్స్‌లో మూడో ర్యాంకు ఊహించలేదు. ఐదేళ్ల నుంచి సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్నాను. ఈ ప్రయాణంలో ఎన్నో ఓటములను చవిచూశాను. నాన్న స్ఫూర్తితో, కుటుంబం సహకారంతో ఏనాడూ నిరాశ చెందలేదు. ఐఐటి హైదరాబాద్‌లో సివిల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. సివిల్స్ సాధించాలనే పట్టుదలతో ఉద్యోగం కోసం ప్రయత్నం చేయలేదు. కుటుంబం ప్రోత్సాహం ఉంటే ఏదైనా సాధించవచ్చు.

- నూకల ఉమాహారతి, సివిల్స్ థర్డ్ ర్యాంకర్

ట్రక్కులో రాహుల్ ప్రయాణం

- డ్రైవర్ల 'మన్ కీ బాత్' విన్న కాంగ్రెస్ నేత

న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి చండీగఢ్ వరకూ ఒక ట్రక్కులో ప్రయాణించారు. ట్రక్కు డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మంగళవారం వెల్లడించింది. తెలుపు రంగు టీ షర్ట్ ధరించిన రాహుల్ గాంధీ ట్రక్కులో కూర్చుని ప్రయాణిస్తున్న దృశ్యాలు వీడియోలు, ఫోటోల్లో కనిపిస్తున్నాయి. ఒక ధాబాలో కూర్చుని ట్రక్కు డ్రైవర్లతో మాట్లాడారు. అంబాల నగరానికి సమీపంలో ఉన్న గురుద్వారాలో మంగళవారం ఉదయం రాహుల్‌గాంధీ ప్రార్థనలు చేశారు. సిమ్లాలో తన తల్లి సోనియాగాంధీతో గడపడానికి వెళుతున్న క్రమంలో రాహుల్‌గాంధీ ఇలా ట్రక్కులో ప్రయాణం చేశారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

బెలూన్ నుంచి బేబీ వాకర్ వరకూ...

స్వతంత్రులకు 193 ఎన్నికల గుర్తులు : సిఇసి

న్యూఢిల్లీ : రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేసే స్వతంత్రులు, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థుల కోసం కేంద్ర ఎన్నికల కమిషన్ 193 గుర్తులను కేటాయించింది. గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీలు తమకు ఇప్పటికే కేటాయించిన ఎన్నికల గుర్తుల పైనే పోటీ చేస్తాయి. స్వతంత్రులు, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు మాత్రం ఎన్నికల కమిషన్ కేటాయించిన గుర్తుల జాబితా నుండి వాటిని ఎంచుకో వాల్సి ఉంటుంది. కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించిన గుర్తులలో చేతికర్ర, బేబీ వాకర్, ఎయిర్ కండిషనర్, బెలూన్, గాజులు, చక్రాల బండి, విజిల్, దారం-సూది, పుచ్చకాయ, వాల్‌నట్, వాలెట్, వయోలిన్, వాక్యూమ్ క్లీనర్, బాకా వంటివి ఉన్నాయి. ఈ సంవత్సరంలో మిజోరం, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. మిజోరం అసెంబ్లీ గడువు డిసెంబర్ 17న, ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీ గడువు జనవరి 3న, మధ్యప్రదేశ్ అసెంబ్లీ గడువు జనవరి 6న, రాజస్థాన్ అసెంబ్లీ గడువు జనవరి 14న, తెలంగాణ అసెంబ్లీ గడువు జనవరి 16న ముగుస్తుంది. ఈ ఐదు రాష్ట్రాలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అధికారులు తెలిపారు. వీటితోపాటు కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూకాశ్మీర్‌లో కూడా ఈ ఏడాదిలోనే ఎన్నికలు జరగవచ్చు. అమర్‌నాథ్ యాత్ర జులై 1న ప్రారంభమై ఆగస్ట్ 31న ముగుస్తుంది. జమ్మూకాశ్మీర్‌లో అక్టోబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిసా రాష్ట్రాల అసెంబ్లీల కాలపరిమితి వచ్చే సంవత్సరం జూన్‌లో వేర్వేరు తేదీలలో ముగుస్తుంది. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మేలో జరగనున్నందున ఈ మూడు రాష్ట్రాల్లో అప్పుడే ఎన్నికలు జరిపే అవకాశం కూడా ఉంది.

కార్మికుల హక్కులపై దాడులు ఆపండి!

కార్మిక సంఘాల సమ్మెతో స్తంభించిన బ్రస్సెల్స్

బ్రస్సెల్స్ : బెల్జియం రాజధాని బ్రస్సెల్స్ సోమవారం స్తంభించింది. సమ్మె చేసే హక్కుపై దాడులను ఆపాలని, కార్మికుల హక్కులను మరింత మెరుగుపరచాలని డిమాండ్ చేస్తూ బెల్జియం కార్మిక సంఘాలు సమ్మెకు దిగాయి. వీధుల్లోకి పెద్దఎత్తున వచ్చిన కార్మికులు ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించారు. సబ్ వేల్లో, వీధుల్లో ట్రాఫిక్‌ను స్తంభింపచేశారు. కార్మికుల సామాజిక హక్కులను దెబ్బతీసేలా, వారి పని పరిస్థితులు మరింత దిగజారేలా, వారి వేతనాల్లో కోత విధించేలా కొత్త ఒప్పందాలను రుద్దాలని కంపెనీలు భావిస్తున్నాయని సంఘాలు విమర్శించాయి. డెల్హైజ్ సూపర్ మార్కెట్ స్టోర్ నిర్వహణా వ్యవస్థను మార్చేందుకు యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని వారు తీవ్రంగా నిరసించారు. కార్మికుల ఆదాయంలో నేరుగా కోత విధించడం, సిబ్బంది హక్కులను దెబ్బతీయడం వంటి చర్యలను కూడా తప్పుబట్టారు. సముద్ర జలాలు, ఓడరేవులు, సరుకు రవాణా, రవాణా కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న సోషలిస్టు ఎబివివి యూనియన్ ఈ మేరకు ఒక ప్రకటన జారీ చేస్తూ, "సెకండ్ క్లాస్ ఉద్యోగులుగా వుండాలని మేం కోరుకోవడం లేదు. మాకు గౌరవం వుండాలి, అందరికీ సమాన హక్కులు కావాలి" అని డిమాండ్ చేశారు. కంపెనీ ఆవరణలోకి ఎవరినీ రానివ్వకుండా దిగ్బంధించడానికి వ్యతిరేకంగా కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వుల ద్వారా గొంతు నులిమే మేనేజ్‌మెంట్ చర్యలను కూడా కార్మిక సంఘాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమ సామాజిక, కార్మిక సంఘ హక్కులను కాపాడుకోవడం కష్టసాధ్యమవుతోందని ఆ ప్రకటన పేర్కొంది. పెరిగిపోతున్న జీవన వ్యయ సంక్షోభాన్ని నిరసిస్తూ, గత డిసెంబరులో కూడా వేలాదిమంది కార్మికులు బెల్జియం వ్యాప్తంగా సమ్మెకు దిగారు.

బ్రస్సెల్స్‌లో ప్రదర్శన నిర్వహిస్తున్న బెల్జియం కార్మికులు

భారీ ఎత్తున ఆందోళన చేస్తున్న ఫ్రెంచ్ కార్మికులు

కేన్స్ చిత్రోత్సవం వెలుపల ఫ్రెంచ్ కార్మికుల నిరసనలు

పారిస్ : ఫ్రెంచి కార్మికుల పెన్షన్‌పై ప్రభుత్వ దాడిని కార్మికులు తీవ్రంగా నిరసిస్తున్నారు. ఆదివారం కేన్స్ చలన చిత్రోత్సవం ఈ నిరసనలకు వేదికైంది. కార్మికుల పదవీ విరమణ వయస్సును 62 నుండి 64కి పెంచుతూ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ ప్రభుత్వం తీసుకువచ్చిన వివాదాస్పద సంస్కరణలను కార్మికులు తీవ్రంగా నిరసిస్తున్నారు. ఈ పదవీ విరమణ సంస్కరణలకు మేం వ్యతిరేకం. దీనివల్ల చాలామంది పనిచేస్తూనే చనిపోవడం ఖాయమని నిరసన ప్రదర్శకుల్లో ఒకరైన థామస్ గెస్టెమ్ వ్యాఖ్యానించారు. కేన్స్‌లో చలన చిత్రోత్సవానికి ముందుగా ఆ ఏరియాలో ఎలాంటి ర్యాలీలు జరపరాదంటూ కేన్స్‌లో స్థానిక అధికారులు నిషేధం విధించారు. ప్రభుత్వ పలుకుబడి ఎక్కువగా వుండే ప్రాంతాల్లో ప్రదర్శనలను నిషేధించడం ఇటీవల కాలంలో ఫ్రాన్స్‌లో పెరిగిపోతోంది. గత శుక్రవారం ఆస్పత్రి కార్మికులు ఆ నిషేధాజ్ఞలను ఉల్లంఘించి మరీ నిరసనలు తెలియచేశారు. ఈ ఉత్సవాలకు హాజరైన అనేకమంది స్టార్ నటులు బస చేసిన విలాసవంతమైన హోటల్ కార్ల్‌టన్ హోటల్‌కు ఎదురుగానే ర్యాలీ నిర్వహించారు. పెన్షన్ సంస్కరణలు వద్దు అంటూ రాసి వున్న బ్యానర్‌ను ప్రదర్శించారు. జూన్ 6న తిరిగి దేశవ్యాప్తంగా ప్రదర్శనలు నిర్వహించాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి.

అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై 25న విచారించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఎవరు హాజరవుతున్నారని అడిగారు. సునీతా రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా జోక్యం చేసుకొని సిబిఐ తరపున ఎవరూ హాజరుకావడం లేదని అన్నారు. జస్టిస్ నరసింహ జోక్యం చేసుకొని అరెస్టు బెదిరింపు ఉందా? అని ప్రశ్నించగా, ఉందని సీనియర్ న్యాయవాది వివి గిరి తెలిపారు. అయితే వెకేషన్ బెంచ్‌కి వెళ్లాలని జస్టిస్ నరసింహ అన్నారు. ఈ విషయాన్ని గతంలో విచారించిన ధర్మాసనం విచారణలను వెకేషన్ బెంచ్ పరిగణనలోకి తీసుకోవచ్చని ధర్మాసనం పేర్కొంది.

సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూత్రా సిబిఐ దర్యాప్తును ముందుకు తీసుకెళ్లాలంటూ ట్రయల్ కోర్టులో దరఖాస్తు చేసుకున్నామని, ఈ నెల 30న కేసు విచారణకు రాబోతోందని తెలిపిందని అన్నారు. ఆ తరువాత అవినాష్‌రెడ్డికి మూడు సార్లు సమన్లు జారీ అయ్యాయని, బంధువులు ఆసుపత్రిలో చేర్పించారని అన్నారు.

దీనికి జస్టిస్ నరసింహ జోక్యం చేసుకొని ఆయనకు హక్కు ఉందని, మీరు వెకేషన్ బెంచ్ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారించినప్పుడు మీరు ఈ అభ్యంతరాలన్నింటినీ తెలియజేయొచ్చని సిద్ధార్థ లూత్రాను ఉద్దేశించి జస్టిస్ నరసింహ అన్నారు. అవినాష్ రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది వివి గిరి చేసిన వాదనలను వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె సునీతా నర్రెడ్డి తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా తీవ్రంగా వ్యతిరేకించడంతో, ఆయనకు ఎలాంటి మధ్యంతర రక్షణ కల్పించడం లేదని న్యాయమూర్తులు స్పష్టం చేశారు.

కర్నూలు ఆస్పత్రి ఎదుటే వైసిపి శ్రేణుల పాగా

కొనసాగిన మీడియాపై బెదిరింపుల పర్వం

వివేకానందరెడ్డి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్‌రెడ్డి అరెస్టు విషయంలో ఉత్కంఠ కొనసాగుతోంది. కర్నూలులోని విశ్వభారతి ఆస్పత్రిలో అవినాష్ తల్లి లక్ష్మమ్మ చికిత్స పొందుతుండడం తెలిసిందే. అవినాష్‌రెడ్డి కూడా ఆ ఆస్పత్రిలోనే ఉన్నారు. సిబిఐ అధికారులు కూడా కర్నూలులో మకాం వేశారు. దీంతో, అవినాష్‌రెడ్డిని అరెస్టు చేస్తారన్న ప్రచారం రెండు రోజూ సాగి మంగళవారం కూడా విశ్వభారతి ఆస్పత్రి వద్ద ఉద్రిక్తత నెలకొంది. సోమవారం రాత్రి కూడా వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆస్పత్రి ఎదుటే రోడ్డు మీద గ్రీన్ మ్యాట్‌లు పరచుకుని అక్కడే పడుకున్నారు. పోలీసులు కూడా భారీ స్థాయిలో మోహరించారు. సోమవారం వచ్చిన రెండు సిబిఐ అధికారుల బృందాల్లో ఒక బృందం సోమవారం రాత్రి హైదరాబాద్ వెళ్లింది. మరో బృందం కర్నూలులోనే ఉంది. మంగళవారం మరో బృందం వచ్చింది. మంగళవారం కూడా మీడియా ప్రతినిధులపై అవినాష్‌రెడ్డి అనుచరుల, వైసిపి నాయకుల బెదిరింపులు కొనసాగాయి. సూర్య ఫొటోగ్రాఫర్ అంజనేయులుపై వైసిపి కార్యకర్తలు దాడికి యత్నించారు. అక్కడే ఉన్న పోలీసుల జోక్యంతో వదిలేశారు. ఆస్పత్రి దరిదాపుల్లో ఎవరినీ ఫొటోలు, వీడియోలు తీయనీయకుండా అవినాష్‌రెడ్డి అనుచరులు బెదిరింపులకు పాల్పడ్డారు.

ముగ్గురు పాలస్తీనియన్ల హత్య : ఇజ్రాయిల్ దారుణం

గాజా : వెస్ట్ బ్యాంక్ ఉత్తర ప్రాంతంలో నబ్లస్ నగరంలో బలాటా శరణార్థ శిబిరంపై దాడి చేసి, ముగ్గురు పాలస్తీనియన్లను ఇజ్రాయిల్ సైన్యం చంపేసింది. సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటనలో మృతి చెందిన ముగ్గురిని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ గుర్తించింది. తూటాలు తగిలి నలుగురు గాయపడగా, మొత్తంగా ఏడుగురు పాలస్తీనియన్లు గాయపడ్డారు. బాష్పవాయు గోళాలు ప్రయోగించడంతో ఆ గాలి పీల్చి పలువురు అస్వస్థులయ్యారు. ఈ ముగ్గురి అంత్యక్రియలకు వందలాదిమంది పాలస్తీనియన్లు హాజరయ్యారు. ఈ దాడిని ఊచకోతగా పాలస్తీనా అథారిటీ అధ్యక్ష ప్రతినిధి వ్యాఖ్యానించారు. నబ్లస్ నగరంపై, సమీప గ్రామాలపై, శరణార్థ శిబిరాలపై దాడులు కొనసాగడం ప్రధానమైన యుద్ధ నేరమని ఆయన ఒక ప్రకటనలో విమర్శించారు.

భారీ ర్యాలీలో పాల్గొన్న మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్

జంతర్ మంతర్ నుండి ఇండియా గేట్ దాకా

- కొవ్వొత్తులతో మార్చ్ • మద్దతుగా పౌర సమాజం
- నెల రోజులు పూర్తి చేసుకున్న రెజ్లర్ల ఆందోళన

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిజెపి ఎంపి, డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ రెజ్లర్లు ప్రారంభించిన ఆందోళన మంగళవారానికి నెల రోజులు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో జంతర్ మంతర్ నుంచి ఇండియా గేట్ వరకు వేలాది మంది ప్రజలు క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారు.. రెజ్లర్లకు మద్దతుగా ఢిల్లీ వీధుల్లో పౌర సమాజం మార్చ్‌లో పాల్గొంది. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, యువకులు, రైతులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజలు తరలివచ్చి పాల్గొన్నారు. ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు. జాతీయ జెండాలను భుజాన వేసుకొని ప్రదర్శనలో ముందుకు సాగారు.. అరుదైన సందర్భాల్లోనే నిరసనలను అనుమతించే ఇండియాగేట్ ప్రాంతంలో భారీ పోలీసు బలగాలను మోహరించారు. వాహనాల రాకపోకలను దారి మళ్లించారు. జమ్ము కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ వీల్‌ఛైర్‌లో హాజరయ్యారు. సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్, బజరంగ్ పూనియా, సంగీతా ఫోగట్, సత్యవర్త్ కడియన్ వంటి అగ్రశ్రేణి రెజ్లర్లతోపాటు వేలాదిమంది భాగస్వాములయ్యారు. రెజ్లర్ల అభ్యర్థన మేరకు సంయుక్త కిసాన్ మోర్చాతోపాటు రైతు సంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాల నేతలు పెద్దఎత్తున తరలివచ్చారు. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేసే వరకు పోరాటం నుంచి వెనక్కి తగ్గబోమని వినేష్ ఫోగట్‌తో సహా నిరసనకారులు ప్రకటించారు.

రెజ్లర్లకు జై కొట్టిన కమల్ హాసన్

రెజ్లర్ల ఆందోళన నెల రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ సినీ నటుడు కమల్ హాసన్ ఈ ఉద్యమానికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన మంగళవారం నాడు ట్వీట్ చేస్తూ, జాతీయ కీర్తి కోసం పోరాడాల్సిన మల్ల యోధులు వ్యక్తిగత భద్రత కోసం పోరాడే పరిస్థితికి నెట్టడం దారుణం. మన దృష్టిని ఆకర్షించిన రెజ్లర్లు ఎంతైనా అభినందనీయులు.మన గౌరవాభిమానాలకు నిజమైన పాత్రులు దేశానికే వన్నె తెచ్చిన మల్లయోధులా? తీవ్ర నేర చరితుడైన రాజకీయ నాయకుడా? అని ఆ ట్వీట్‌లో ప్రశ్నించారు.

కేజ్రీవాల్‌తో మమత భేటీ

- ఆర్డినెన్స్‌పై ఆప్ పోరాటానికి పూర్తి మద్దతు

మమతా బెనర్జీతో భేటీ అయిన కేజ్రీవాల్, భగవంత్ మాన్

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి మమత పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ ఆర్డినెన్స్ రాజ్యసభలో బిల్లుగా ఆమోదం పొందకుండా అన్ని ప్రతిపక్ష పార్టీలు ఏకం కావాలని మమత పిలుపునిచ్చారు. కేజ్రీవాల్‌తో భేటీ తరువాత మమత విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఇతర నాయకులు కూడా పాల్గొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల ముందు బిజెపిని ఓడించడానికి అన్ని ప్రతిపక్ష పార్టీలకు ఈ ఆర్డినెన్స్ ఒక 'పెద్ద అవకాశం' కల్పించిందని మమత తెలిపారు. ఈ ఆర్డినెన్స్‌ను ప్రతిపక్షాలు అడ్డుకోగలిగితే ప్రజలకు బలమైన సందేశాన్ని ఇస్తుందని చెప్పారు. ఇలాంటి ఆర్డినెన్స్‌లు దేశానికి ప్రమాదమని మమత అన్నారు. కేజ్రీవాల్ మాట్లాడుతూ ఈ ఆర్డినెన్స్‌తో కేంద్రం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసిందని విమర్శించారు. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను భంగం చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడు మార్గాల ద్వారా ప్రయత్నం చేస్తుందని కేజ్రీవాల్ అన్నారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం, కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించడం, గవర్నర్లు-ఆర్డినెన్స్‌ను ఉపయోగించడం అనే మూడు మార్గాలు అని చెప్పారు.

కేంద్రం ఆర్డినెన్స్‌ను అడ్డుకునేందుకు దేశమంతా తిరుగుతా : కేజ్రీవాల్

సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు సంబంధించిన బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందకుండా చూసేందుకు వివిధ రాజకీయ పార్టీల నేతలను కలవడానికి దేశవ్యాప్తంగా పర్యటన చేస్తానని కేజ్రీవాల్ తెలిపారు. 'ఢిల్లీ వాసుల హక్కుల కోసం దేశమంతా తిరుగుతా.. ఢిల్లీ ప్రజలకు న్యాయం చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే, ఆర్డినెన్స్ తీసుకొచ్చి కేంద్రం ఆ హక్కులను లాగేసుకున్నది' అని కేజ్రీవాల్ చెప్పారు. ఈ బ్లాక్ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా జూన్ 11న ఇక్కడి రాంలీలా మైదానంలో మహా ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆప్ ఇప్పటికే ప్రకటించింది.

సమాచారం.. సమ్మిళితం

(మొదటి పేజీ తరువాయి)

ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, వారితో నిరంతరం మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. బ్రాడ్ బ్యాండ్ నెట్‌వర్కును రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో హైపర్ టెన్షన్, డయాబెటిస్ రెండూ ఉన్నవారిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. వైద్యం అందడంతోపాటు ఫాలో అప్ చేయడం అనేది కూడా ముఖ్యమన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న బోధనాస్పత్రులు, కొత్తగా నిర్మించనున్న బోధనాస్పత్రుల్లోనూ తప్పనిసరిగా కేన్సర్‌కు సంబంధించిన ల్యాబ్‌లు, కాథ్‌ల్యాబ్స్ తప్పనిసరిగా పెట్టాలని సిఎం పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ, వైద్యారోగ్యశాఖ, విద్యాశాఖ విభాగాలను కలిపి డేటాను సమ్మిళితం చేయాలని సిఎం సూచించారు. తల్లి గర్భం దాల్చి, కాన్పు పూర్తయిన తర్వాత శిశువుకు ఆధార్ నెంబర్ కేటాయింపు జరిగేలా చూడాలన్నారు. పిల్లలకు పౌష్టికాహారం అందించడం దగ్గర నుంచి అంగన్‌వాడీల్లో చేరిక, తర్వాత స్కూల్లో చేరిక వరకు వారిని ట్రాక్ చేయడానికి సులభతరం అవుతుందని సిఎం తెలిపారు. మహిళా సాధికారత కోసం బహుళ జాతి కంపెనీలతో కలిసి చేసిన చేయూత పథకాన్ని నీతి అయోగ్ సమావేశంలో చర్చించాలని, ఆయా కుటుంబాల్లో జీవన ప్రమాణాలు పెరిగేందుకు ఏ రకంగా పథకం ఉపయోగపడిందో, ఆర్థికంగా వారు నిలదొక్కుకునేందుకు ఎలా తోడ్పాటునందించిందో వివరించాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ రంగంలో కార్యక్రమాల వేగాన్ని పెంచాలని, నియోజకవర్గానికి ఒక హబ్‌ను ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఒక స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గాల్లో హబ్స్, జిల్లాల వారీ సెంటర్లలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల రూపకల్పనకు ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, మున్సిపల్‌శాఖ స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి, వ్యవసాయశాఖ స్పెషల్ సిఎస్ ఎంటి కృష్ణబాబు, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, ఐటిశాఖ కార్యదర్శి కోన శశిధర్, వైద్యారోగ్యశాఖ డైరెక్టరు జె నివాస్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలే టాప్

(మొదటి పేజీ తరువాయి)

వీరంతా ఇంజినీరింగ్, హుమానిటీస్, కామర్స్, మెడికల్ సైన్సెస్ కోర్సులు చదివినవారే. ఐఐటి, ఎన్ఐటి, డిటియు, గౌహతి మెడికల్ కాలేజి, యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ, యూనివర్సిటీ ఆఫ్ జాదవ్‌పూర్‌ల నుంచి పట్టభద్రులైన వారే. 2022 జూన్ 5న యుపిఎస్‌సి నిర్వహించిన ప్రిలిమినరీస్‌కు 11, 35, 697 మంది దరఖాస్తు చేసుకోగా, 5,37, 735 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 13,090 మంది మెయిన్స్ లిఖిత పరీక్షకు క్వాలిఫై అయ్యారు. సెప్టెంబరులో జరిగిన మెయిన్ పరీక్ష తరువాత 2,529 మంది పర్సనాలిటీ టెస్టుకు క్వాలిఫై అయ్యారు. ఎఆ పరీక్ష తరువాత 932 మందిని వివిధ సర్వీసెస్‌కు యుపిఎస్‌సి ఎంపిక చేసింది. వీరిలో 613 మంది అబ్బాయిలు, 320 మంది అమ్మాయిలు ఉన్నారు ఇందులో జనరల్ కోటాలో 345 మంది, ఇడబ్ల్యుఎస్ నుంచి 99, ఒబిసి నుంచి 263, ఎస్‌సి నుంచి 154, ఎస్‌టి నుంచి 72 మంది ఉన్నారు. పోస్టుల వారీ.. ఐఎఎస్ సర్వీసులకు 180 మంది, ఐఎఫ్ఎస్‌కు 38, ఐపిఎస్‌కు 200 మంది చొప్పున ఎంపికయ్యారు. సెంట్రల్ సర్వీసెస్ గ్రూప్-ఎ కేటగిరిలో 473 మంది, గ్రూప్-బి సర్వీసెస్‌లో 131 మంది ఎంపికైనట్లు యుపిఎస్‌సి ప్రకటించింది.

ఫ్యాషన్

పి. ప్రణయ్,
యనమలకుదురు,
విజయవాడ.

జి. యోగ అభినవ్ సాయి,
1వ తరగతి,
శ్రీ చైతన్య స్కూలు,
బొడ్డువానిపాలెం,
బాపట్ల జిల్లా.

ట్రైన్ ఎలా రివర్స్ అవుతుంది..

హాయ్ ఫ్రెండ్స్,

నా పేరు అభినవ్. నాకు రైలు ప్రయాణమంటే చాలా ఇష్టం. ఈ వేసవి సెలవులకు నేను మా మామయ్య ఇంటికి రాజమండ్రి వెళ్లాను. రైల్లో ఎప్పుడూ కిటికీ పక్కనే కూర్చుంటాను. కిటికీలోంచి చెట్లు, కొండలను చూడడం నాకు చాలా ఇష్టం. రాజమండ్రి స్టేషను ఇంకాసేపట్లో వస్తుంది అనగా నేను ఎక్కిన రైలు పెద్ద శబ్దం చేస్తూ బ్రిడ్జిపై వెళ్లింది. అప్పుడు నాకు చాలా భయమేసింది. రైలు పడిపోతుందా? అని అమ్మని అడిగా.. 'ఏం పడదు.. అరవకుండా కూర్చో' అంది. మామయ్య ఇంటికి వెళ్లాక చాలా సరదాగా గడిచింది. మామయ్య పిల్లలతో బాగా ఆడుకున్నాను. ధవళేశ్వరం బ్రిడ్జి చూపించడానికి మామయ్య నన్ను తీసుకెళ్లాడు. దారి పొడుగునా గోదావరి నదిలో చాలా పడవలు కనిపించాయి.

అన్ని పడవలు నేనెప్పుడూ చూడలేదు. అదే విషయం మామయ్యని అడిగా. అవన్నీ ఇసుక రీచ్‌లని ఆ పడవలు ఇసుకను తీసుకెళ్తాయని మామయ్య చెప్పాడు. ఇసుకను ఎందుకు తీసుకెళ్లాలి అని మామయ్యని అడిగాను. ఇటుకలతో కట్టే ప్రతి నిర్మాణానికి అంటే వంతెనలు, బిల్డింగ్‌లు, ఇళ్ల తయారీలో ఇసుకను వాడతారని మామయ్య చెప్పాడు. ఇక రాజమండ్రి నుండి ఇంటికి వచ్చేటప్పుడు మామయ్య స్టేషనుకు వచ్చాడు. అక్కడ కొన్ని రైళ్లు ఆగి వున్నాయి. వాటినే చూస్తున్న నాకు ఓ అనుమానం వచ్చింది. వెంటనే 'అమ్మా ఈ రైలు రివర్స్ ఎలా తిరుగుతాయి' అని అడిగాను. 'ఎలాగోలా తిరుగుతాయిలే సైలెంట్‌గా కూర్చో' అని అమ్మ విసుక్కుంది. అప్పుడు మామయ్య అమ్మని కోప్పడి, 'చూడు అభి.. రైలు రివర్స్ తిరగదు. వెనక్కి వెళ్లాల్సినప్పుడు ఇంజను మారుస్తారు' అని చెప్పాడు. నేనెప్పుడూ ఇలాగే ప్రశ్నలు అడిగి అమ్మని ఇబ్బంది పెడతాను. చాలాసార్లు సమాధానం చెబుతుంది. ఒక్కోసారి విసుక్కుంటుంది. మీరు కూడా మీ పెద్దవాళ్లని ఇలాగే విసిగిస్తారా.. ఆ విషయాలన్నీ వేసవి విడిదికి రాసి పంపించండి.. ఆలస్యం చేయకండి.. సరేనా..



ఎం. అభినవ్,
1వ తరగతి, తాడేపల్లి
మండలం,
గుంటూరుజిల్లా.

బొమ్మరిల్లు

- కె. అనన్య,
1వ తరగతి,
ది ఫ్యూచర్ కిడ్స్ స్కూలు,
హైదరాబాద్,

నవ్వుకుందాం!

టీచర్: బంటీ! పల్లెలకు, పట్టణాలకు తేడా ఏంటీ చెప్పు?

బంటీ: పల్లెల్లో ఆవులు పెంచుకుంటారు. కుక్కలు వీధుల్లో తిరుగుతాయి. పట్టణాల్లో అయితే కుక్కలు పెంచుకుంటారు. ఆవులు వీధుల్లో తిరుగుతుంటాయి టీచర్.

టీచర్: ఆ...!

జె.లోహిత్ కళ్యాణ్,
5వ తరగతి,
ఎస్‌టిబిఇఎం స్కూలు,
కాళేశ్వరరావు మార్కెట్,
విజయవాడ.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మీకోసం

కూరలో పులుపు తక్కువైనట్లు అనిపిస్తే మామిడి పొడి, పెరుగు మిశ్రమాన్ని కలిపితే టమాట రుచి వస్తుంది.

జీవన సౌరభం

భయపడడం ఎప్పుడు మానేస్తామో.. అప్పుడే మన జీవితం మొదలవుతుంది.

JEEVANA
జీవన
the family

ఒక దృశ్యం.. కొన్ని నిజాలు ...

ఎండవేడిని తాళలేక ప్లాస్టిక్ సంచులనే పాదరక్షలుగా చేసుకుని ముగ్గురుబిడ్డలతో నిస్సహాయంగా నుంచొన్న ఈ మహిళ పేరు రుక్మిణి. భర్త టీబీ వ్యాధితో బాధపడడం ఆ కుటుంబానికి అనుకోని ఉపద్రవం. ఈ పరిస్థితుల్లో.. పనిచేసే కుటుంబ పెద్ద మంచాన పడి, బిడ్డల పోషణ భారమైంది. ఆ పిల్లల కడుపు నింపడం కోసం పారిశుధ్య కార్మిక పని వెతుక్కుంటూ ఆమె మిట్ట మధ్యాహ్నం వేళ బయటికి వచ్చింది. తన వెంటే పిల్లలు కూడా బయలుదేరారు. వేడి తట్టుకోలేక చిన్న బిడ్డ అల్లాడుతుంటే చంకనేసుకుంది. మరి మిగిలిన బిడ్డలిద్దరి పరిస్థితి.. రోడ్డు పక్కన వెతికింది. భోజన వ్యర్థాలతో కొన్ని కవర్లు రోడ్డు పక్కనే పడి ఉన్నాయి. వెంటనే వాటిని తీసుకుని బిడ్డల పాదాలకు రక్షణగా చుట్టింది. తాను కూడా మరో కవరు చుట్టుకుంది. ఇంక భయం లేదు.. ఎంత దూరమైనా వెళ్లొచ్చన్న భరోసాతో వడివడిగా రోడ్డుపై నడుస్తోంది.

మధ్యప్రదేశ్ షియాపూర్ దగ్గర ఇన్‌సాఫ్ ఖురేషి అనే ఫొటోగ్రాఫర్ ఈ కుటుంబాన్ని చూశాడు. తన కెమెరాతో ఈ దృశ్యాన్ని బంధించాడు. ఆ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేశాడు కూడా. షేర్ చేసిన కాసేపటికే ఆ ఫొటో బాగా వైరల్ అయ్యింది. ఇదంతా ఒక ఎత్తయితే.. అంతటి దీనస్థితిలో ఉన్న ఆ మహిళను చూసిన ఖురేషి చలించిపోయాడు. తన జేబులో ఉన్న మొత్తం డబ్బులు తీసి ఆమెకిచ్చి చెప్పులు కొనుక్కోమన్నాడు. కావాల్సిన ప్రచారం జరిగిపోయింది కదా! తనకెందుకులే అని ఊరికే ఉండకుండా మానవత్వం ప్రదర్శించాడు. ఈ సంఘటనలో మనకు రెండు విషయాలు బోధపడుతున్నాయి.

ఒకటి.. దేశంలో పేదరికంతో కునారిల్లిపోతున్న ప్రజలు, రెండు.. రుక్మిణి హిందు మహిళ. ఖురేషి ముస్లిం వ్యక్తి. దీనస్థితిలో ఉన్న రుక్మిణిని అలా వదిలేయకుండా ఆమె పడుతున్న బాధను కొంతైనా పంచుకోవాలన్న అతని మానవత్వ హృదయం ఇక్కడ కనిపిస్తోంది. అందుకే ఈ దృశ్యం హిందూ, ముస్లిం ఐక్యతకే కాదు దేశంలో వేళ్లూనుకున్న మత సామరస్యానికి చిహ్నంగా చూడాలి. మానవత్వం వెల్లివిరిసే ఇలాంటి ఎన్నో సంఘటనలు దేశంలో ఏదో ఒకమూల రోజూ కనబడుతూనే ఉంటాయి.

సెగ్గడ్డలు బాధిస్తున్నాయా..

ఈ కాలంలో శరీరంలో అధిక వేడి కారణంగా సెగ్గడ్డలు వస్తుంటాయి. అవి వచ్చినప్పుడు తీవ్రమైన నొప్పి, బాధ ఉంటుంది. చాలా మంది ఈ బాధను తట్టుకోలేక పోతుంటారు. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కారణంగా వచ్చే వీటి నుంచి ఉపశమనం పొందాలంటే ఇంట్లోనే కొన్ని చిట్కాలు పాటించాలి.

సెగ్గడ్డలు రాకుండా ఉండాలంటే యాంటీ ఆక్సిడెంట్లు ఉండే పండ్లను రోజు వారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇలా చేయటం వల్ల బాక్టీరియా తగ్గుతుంది.

రోజుకు 3 లీటర్ల మంచి నీరు తప్పనిసరిగా తాగాలి. కొబ్బరి నీళ్ల, జ్యూసులు, కూరగాయల రసాలను సేవించటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇలా చేయటం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు వెళ్ళి పోతాయి. రక్తం శుద్ధి జరుగుతుంది. తద్వారా సెగ్గడ్డలు రాకుండా చూసుకోవచ్చు.

తొక్క తీసిన నాలుగు వెల్లుల్లి రెబ్బలు, అరస్పూన్ వాము కలిపి మెత్తని పేస్ట్‌గా చేయాలి. కలిపి పొయ్యి మీద పెట్టి ఉడికించాలి. ఈ మిశ్రమం గోరువెచ్చగా ఉన్నప్పుడ సెగ్గడ్డలపై రాయాలి. పూర్తిగా ఈ పేస్ట్‌ని సెగ్గడ్డలు ఉన్న ప్రదేశంలో రాసి పది నిమిషాలు అయ్యాక చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.

ఒక గిన్నెలో రెండు స్పూన్ల బియ్యంపిండి వేసి దానిలో నీటిని ఆరనివ్వాలి అనంతరం చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.

కలబంద జెల్‌లో కొద్దిగా పసుపు కలిపి. గడ్డలపై అప్లై చేయాలి. ఆరిన తర్వాత చల్లని వాటర్‌తో శుభ్ర పరుచుకోవాలి. ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

బంగాళాదుంప పైతొక్కను తొలగించి, గ్రైండ్ చేసి, రసాన్ని తీయాలి. ఒక కాటన్ క్లాత్ సహాయంతో సెగ్గడ్డలు ఉన్న ప్రాంతంలో ఈ బంగాళాదుంప రసాన్ని రాయాలి. ఆరిపోయిన తరువాత చల్లటి నీటితో శుభ్రపరుచుకోవాలి. ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

నానబెట్టిన మెంతులను పేస్ట్‌గా చేసి ఆపేస్ట్‌ను సెగ్గడ్డలపై అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల గడ్డ త్వరగా పగిలిపోతుంది. అందులో ఉండే చీము బయటకు వచ్చి ఉపశమనం కలుగుతుంది.





హైదరాబాద్‌లో షూటింగ్

ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ హీరోగా దర్శకుడు అనీల్ రావిపూడితో మాస్ ఎంటర్టైనర్‌తో ఓ చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో బాలయ్య రెండు డిఫరెంట్ షేడ్స్‌లో నటిస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్ నానక్ రామ్ గూడా పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుంది. ఈ షూటింగ్‌లో బాలయ్య, కాజల్ మధ్య జరిగే కొన్ని కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు అని సమాచారం. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా యంగ్ హీరోయిన్ శ్రీ లీల కీలక పాత్ర చేస్తుంది. అలాగే ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తుండగా ఈ ఏడాది దసరా కానుకగా నిర్మాణం వహిస్తున్నారు.

'బ్రో'లో సాయిధరమ్ తేజ్ లుక్

యువ హీరో సాయిధరమ్ తేజ్ ప్రస్తుతం మేనమామ పవన్‌తో కలిసి 'బ్రో' మూవీ చేస్తున్నాడు. సముద్రఖని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఫాంటసీ కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమా జులై 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా మేకర్స్ సాయిధరమ్ తేజ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ సినిమాలో సాయిధరమ్ తేజ్ మార్కండేయులు (మార్క్)గా కనిపించనున్నాడు. వైట్ అండ్ వైట్ లుక్‌లో సాయి ధరమ్ ఫస్ట్‌లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ సినిమాకు త్రివిక్రమ్ తెలుగు నేటివిటీకి తగ్గట్లు పలు మార్పులు చేర్పులు చేస్తున్నాడు. థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను పీపుల్ మీడియా సంస్థ నిర్మిస్తుంది.



ఓటీటీలో 'విడుదలై 1'

విలక్షణ దర్శకుడు వెట్రిమారన్ తెరకెక్కించిన ఇంటెన్స్ పోలీస్ డ్రామా చిత్రం 'విడుదలై 1'. ఈ చిత్రం తమిళంలో భారీ హిట్ కావడంతో వెంటనే తెలుగులో కూడా రిలీజ్ చేశారు. కమెడియన్ సూరి హీరోగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కీలక పాత్రలో నటించిన ఈ సాలిడ్ ప్రాజెక్ట్ థియేటర్లలోకి వచ్చిన కొన్ని రోజుల్లోనే ఓటిటిలో కూడా వచ్చేసింది. తమిళంతో పాటు కన్నడ, మలయాళ భాషల్లోనూ ఓటీటీలో జీ5లో స్ట్రీమింగ్‌కి సిద్ధమైందని మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రానికి మ్యాస్ట్రో ఇళయరాజా వింటేజ్ ట్యూన్స్‌ని అందించారు.

తెలుగులో ఫహాద్ చిత్రం



మరో మలయాళ చిత్రం తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఫహద్ ఫాజిల్ హీరోగా అఖిల్ సత్యన్ దర్శకత్వంలో తెరకెక్కిన కామెడీ ఎంటర్‌టైనర్ 'పంచువమ్ అద్భుత విళక్కుమ్'. అంజన జయప్రకాష్, ధవని రాజేశ్, విజ్జి వెంకటేశ్ కీలక పాత్రలు పోషించారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా మంచి విజయం అందుకుంది. కమర్షియల్‌గా విజయం సాధించిన ఈ సినిమా అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా మే 26 నుంచి స్ట్రీమింగ్ కానుంది. మలయాళంతో పాటు, తమిళ, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

ఆర్ఆర్ఆర్ నటుడు రే స్టీవెన్సన్ మృతి

'ఆర్ఆర్ఆర్' సినిమాలో గవర్నర్ స్కాట్ పాత్రలో కనిపించి ప్రేక్షకులను అలరించిన ఐరిష్ నటుడు రే స్టీవెన్సన్ (58) హఠాన్మరణం చెందారు. ఇటలీలో ఆదివారం మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. ఆయన మృతి వార్త తెలుసుకున్న 'ఆర్ఆర్ఆర్' సభ్యులు సోషల్ మీడియా వేదికగా సంతాపాలు ప్రకటించారు. రే మరణవార్త తమను ఎంతగానో కలచివేసిందని ఆయన్ని గుర్తు చేసుకుంటూ రాజమౌళి, కార్తికేయ, ఎన్‌టిఆర్, రామ్ చరణ్ వరుసగా ట్వీట్స్ చేశారు.

'షాకింగ్.. ఈ వార్తను నేను నమ్మలేకపోతున్నా. రే సెట్‌లో ఉన్నారంటే ఆ ప్రదేశం మొత్తం ఎంతో సంతోషం, ఫుల్ ఎనర్జీతో ఉండేది. ఆయనతో కలిసి పనిచేయడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా'

- రాజమౌళి

'రే స్టీవెన్సన్ హఠాన్మరణం షాక్‌కు గురి చేసింది. ఆయనతో కలిసి వర్క్ చేయడం గొప్ప అనుభూతి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఇలాంటి క్లిష్ట సమయంలో ఆయన కుటుంబసభ్యులు, సన్నిహితులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని అందించాలని కోరుకుంటున్నా'

- ఎన్టీఆర్

'రే మరణవార్త నన్ను ఎంతో బాధకు గురి చేసింది. డియర్ స్కాట్.. మీ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నా. మిమ్మల్ని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటా'

- రామ్‌చరణ్

'షాకింగ్.. మీరు ఇంత త్వరగా మమ్మల్ని వదిలివెళ్లిపోవడం బాధాకరం. మంచి మనసు ఉన్న వ్యక్తి'

- ఎస్.ఎస్.కార్తికేయ

'ఆర్ఆర్ఆర్‌లోని ఓ ఫైట్ సీక్వెన్స్‌లో ఆయన కారులో నుంచి పైకి ఎగిరి గన్‌తో షూట్ చేస్తారు. దానిని ఉద్దేశిస్తూ.. ఈ క్లిష్టమైన సన్నివేశాన్ని చిత్రీకరించినప్పుడు ఆయన వయసు 56 ఏళ్లు. అయినప్పటికీ ఈ స్టంట్ చేయడానికి ఆయన ఏమాత్రం సంకోచించలేదు. 'ఆర్ఆర్ఆర్' వేదికగా మిమ్మల్ని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటాం'

- ఆర్ఆర్ఆర్ టీమ్

వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ షెడ్యూల్ ఇదే..

వేర్వేరు గ్రూపుల్లో విండీస్, శ్రీలంక

న్యూఢిల్లీ : ఈ ఏడాది చివర్లో జరగబోయే వన్డే వరల్డ్ కప్ కోసం క్వాలిఫయర్స్ షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ క్వాలిఫయర్స్ టోర్నీ జూన్ 18 నుంచి జులై 9 వరకూ జింబాబ్వేలో జరగనుంది. ఇందులో 10 టీమ్స్ పోటీ పడనున్నాయి. వీటిని రెండు గ్రూపులుగా విడదీశారు.గ్రూప్-ఎలో వెస్టిండీస్, జింబాబ్వే, నెదర్లాండ్స్, నేపాల్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (యూఎస్ఏ), గ్రూప్-బిలో శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్, ఒమన్, యూఏఈ ఉన్నాయి. గ్రూప్ స్టేజ్‌లో మొత్తం 20 మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత సూపర్ 6 స్టేజ్‌కు ఆరు జట్లు అర్హత సాధిస్తాయి. వీటిలో రెండు టీమ్స్ ఫైనల్‌కు చేరతాయి. ఇవే వరల్డ్ కప్ ప్రధాన టోర్నీకి వెళ్తాయి.

వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ తొలి మ్యాచ్ జూన్ 18న రెండుసార్లు ఛాంపియన్ వెస్టిండీస్, యూఎస్ఏ మధ్య జరుగుతుంది. ఇక జూన్ 19న మాజీ ఛాంపియన్ శ్రీలంక, యూఏఈ మధ్య జరగనుంది. ఇప్పటికే ఇండియా సహా 8 టీమ్స్ నేరుగా వరల్డ్ కప్ టోర్నీకి అర్హత సాధించిన విషయం తెలిసిందే. ఈ టోర్నీ అక్టోబర్, నవంబర్ నెలల్లో ఇండియాలో జరుగుతుంది.

క్వాలిఫయర్స్ నుంచి రెండు టీమ్స్ వరల్డ్ కప్ ప్రధాన టోర్నీకి వెళ్లనుండటంతో మొత్తం పది జట్లు.. ఆ మెగా టోర్నీలో ట్రోఫీ కోసం తలపడతాయి. ఇప్పటికే ఇండియా, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, ఇంగ్లండ్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు క్వాలిఫై అయిన విషయం తెలిసిందే. అయితే మాజీ ఛాంపియన్లు వెస్టిండీస్, శ్రీలంకల భవితవ్యం ఈ క్వాలిఫయర్స్‌లో తేలనుంది.

కోహ్లీ ఎమోషనల్ పోస్ట్..

- థాంక్యూ బెంగళూరు అంటూ ఫొటోలు షేర్

న్యూఢిల్లీ : ఐపీఎల్ 16వ సీజన్‌లో ఆర్‌సీబీ లీగ్ స్టేజ్‌కే పరిమితమైంది. ప్లేఆఫ్స్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అద్భుత ప్రదర్శన చేసిన గుజరాత్ చేతిలో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలోనే ఆర్‌సీబీ స్టార్ బ్యాటర్ కోహ్లీ మంగళవారం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఓ భావోద్వేగ పోస్ట్ చేశాడు. 'ఈ సీజన్‌లో మెరుగ్గా ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ మనం లక్ష్యానికి కొద్ది దూరంలో నిలిచిపోయాం. నిరాశ చెందినప్పటికీ.. మనం ఎప్పుడూ తలెత్తుకునే ఉండాలి. ఈ ప్రయాణంలో మాకు అడుగడుగునా అండగా నిలిచిన అభిమానులకు రుణపడి ఉంటాం. మా కోచ్‌లు, మేనేజ్‌మెంట్, మా జట్టు సభ్యులకు కృతజ్ఞతలు. మరింత బలంగా తిరిగొస్తాం" అని కోహ్లీ రాసుకొచ్చాడు. థాంక్యూ బెంగళూరు అంటూ ఫొటోలు షేర్ చేశాడు.

ఫైనల్‌కు చెన్నై

- క్వాలిఫయర్ 1 మ్యాచ్‌లో గుజరాత్‌పై గెలుపు

చెన్నై : ఐపిఎల్ 16న ఫైనల్‌కు చేరిన తొలి జట్టుగా చెన్నై సూపర్ కింగ్స్ నిలిచింది. మంగళవారం ఇక్కడ జరిగిన మొదటి క్వాలిఫయిర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై చెన్నై 15 పరుగులతో విజయం సాధించింది. చెన్నై విధించిన 173 పరుగుల లక్ష్య చేధనలో గుజరాత్ 20 ఓవర్లలో 157 పరుగులకే ఆలౌటయింది. గుజరాత్ జట్టులో శుభమన్ గిల్ 42 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. జట్టులో రుతురాజ్ గైక్వాడ్ అర్ధ సెంచరీ (63 పరుగులు)లతో రాణించాడు. కాగా, ఐపిఎల్ చెన్నై జట్టు ఫైనల్‌కు చేరుకోవడం ఇది పదోసారి. మంగళవారం మ్యాచ్‌లో ఓడినా గుజరాత్‌కు ఇంకొక ఛాన్స్ ఉంది. బుధవారం లక్నో, ముంబయి జట్ల మధ్య జరిగే ఎలిమినేటర్ మాచ్చ్‌లో గెలిచిన జట్టుతో ఈ నెల 26న జరిగే రెండో క్వాలిఫయిర్ మ్యాచ్‌లో గుజరాత్ తలపడుతుంది.

ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌లో టాప్ స్కోరర్ రైనా...

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)..! దేశంలో 2008లో ఈ లీగ్ మొదలైంది..! అప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 15 సీజన్లు పూర్తయ్యాయి..! ప్రస్తుతం కొనసాగుతున్నది 16వ సీజన్.! మరో ఐదు రోజుల్లో ఈ సీజన్ కూడా ముగియనున్నది. ఈ సీజన్‌లో ఎన్నో రికార్డులు బద్దలయ్యాయి..! టీమ్ టోటల్స్ పరంగా, సెంచరీల సంఖ్యపరంగా, సిక్సర్‌లు, బౌండరీల సంఖ్యపరంగా ఇలా లెక్కలేనన్ని రికార్డులు ఈ ఐపిఎల్ సీజన్‌లో నమోదయ్యాయి.ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌లో మొత్తం 24 ఇన్నింగ్స్ ఆడిన సురేశ్ రైనా 714 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. ఆ తర్వాత 21 ఇన్నింగ్స్ ఆడి 522 పరుగులతో కెప్టెన్ ఎంఎస్ ధోని రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ సీజన్ ప్లే ఆఫ్స్‌లో భారీ స్కోర్‌లు సాధిస్తే ధోని టాప్ ప్లేస్‌లోకి వెళ్లే అవకాశం ఉంది. ఇక వీరి తర్వాత షేన్ వాట్సన్ 12 ఇన్నింగ్స్‌లో 389 పరుగులు, మైఖేల్ హస్సీ 11 ఇన్నింగ్స్‌లో 388 పరుగులు, ఫాఫ్ డూప్లెసిస్ 14 ఇన్నింగ్స్‌లో 373 పరుగులతో వరుసగా 3, 4, 5వ స్థానాల్లో ఉన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68